

# నేడు మంత్రి శ్రీధర్‌బాబు పర్యటన

-పలు అభివృద్ధి పనులు ప్రారంభం, శంకుస్థాపనలు

16వ పేజీలో...

వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

సోమవారం 11, ఆగష్టు 2025 16 పేజీలు



## ప్రభుత్వానికి ప్రతిష్టాత్మకమైన ప్రాజెక్టు..

# దేవాదుల

**ములుగు జిల్లా బ్యూరో ప్రభాతవార్త :** ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలం దేవాదుల ప్రాజెక్ట్ ప్రాంగణంలో జె. చొక్కారావు దేవాదుల ఎత్తిపోతల ప్రాజెక్ట్ పనుల పురోగతిపై దేవాదుల ప్రాజెక్ట్ అధికారులతో మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, దనసరి అనసూయ సీతక్క, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, వాకిటి శ్రీహరి, ఎంపి, ఎమ్మెల్యేలతో కలిసి డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క, సాగునీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు.దేవాదుల ప్రాజెక్ట్ ప్రభుత్వానికి అత్యంత ప్రాముఖ్యమైన ప్రాజెక్ట్ అని, ప్రాజెక్ట్ పరిధిలోని 17 అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలోని ఆయకట్టుకు సాగునీరును అందిస్తామని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు.భట్టివిక్రమార్క అన్నారు.

- దేవాదుల ప్రాజెక్ట్ అన్ని దశలను పూర్తి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉంది.
- దేవాదుల ప్రాజెక్ట్ ద్వారా పంటలకు సాగు నీరు..
- సాగునీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి
- పక్కనే గోదావరి ఉన్నా కన్నాయిగూడెం ప్రాంతంలో సాగునీరు అందడం లేదు : మంత్రి సీతక్క
- దేవాదుల ప్రాజెక్ట్ తో రాష్ట్రంలోని 17 నియోజకవర్గాలకు సాగునీరు..
- ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క

2 లో..



# అడవిబిడ్డలకు అక్షర వెలుగులు

- మొండ్యాలతోగు గొత్తెకోయపిల్లలు విద్యావంతులుగా ఎదగాలి
- పాఠశాలను ప్రారంభించిన మంత్రి, కలెక్టర్
- గొత్తెకోయలు విజ్ఞానం పొందాలి : ఎస్పి శబరీష్
- మొండ్యాలతోగుకు ఇక మంచి రోజులు, శిశు, పంచాయతీరాజ్ శాఖల మంత్రి సీతక్క



2 లో..



వివరాలు లోపలి పేజీల్లో..

# ఘనంగా బోనాలు



## ఒక్క క్లిక్‌తో ఇందిరమ్మ ఇళ్ల స్టేటస్ చెక్..!

- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా

# ప్రభుత్వానికి ప్రతిష్టాత్మకమైన ప్రాజెక్టు దేవాదుల..

(మొదటి పేజీ తరువాయి..)





**67 కోట్లతో భూ సేకరణ..**

ఈ సందర్భంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క మాట్లాడుతూ దేవాదుల ప్రాజెక్ట్ అత్యంత ముఖ్యమైన ప్రాజెక్ట్17 నియోజకవర్గాల పరిధిలో ఆయకట్టుకు త్వరితగతిన పూర్తి చేయాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం ఉందని పేర్కొన్నారు.67 కోట్లతో భూసేకరణ చేపట్టనున్నామని తెలిపారు.దశల వారిగా నిధులను విడుదల చేస్తామన్నారు. 71 మీటర్ల తో 17 నియోజకవర్గాలకు సాగునీరందిస్తామని అన్నారు. ప్రాజెక్టు భూసేకరణకు సంబంధించి, పెండింగ్ బిల్లులు కలిపి మొత్తం వంద కోట్ల రూపాయలు ఉన్నాయని,విడతాలవారీగా విడుదల చేస్తామని, ఇందుకు సంభందించిన వివరాలను అధికారులు వెంటనే పంపాలని అధికారులను సూచించారు.రైతులకు ఇబ్బందులు రాకుండా ఏడాదిలో రెండు సీజన్లకు సాగు నీటిని ఈ ప్రాజెక్టు ద్వారా అందించేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.ప్రాజెక్టు మొదలు పెట్టినప్పుడు 5 లక్షల ఎకరాలకు సాగునీరు అందించేలా నిర్మాణం చేపట్టినా.. మరింత పెరిగి ప్రస్తుతం ఆరు లక్షల ఎకరాలకు సాగునీరు అందిస్తోందని,సాగు నీటి ఆయకట్టు ఇంకా పెరిగే అవకాశం ఉందనీ అన్నారు.ఈ ప్రాజెక్టుపై ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించి.. అత్యంత ప్రాధాన్యతగా తీసుకుని.. వేగంగా పూర్తి చేయాలని ఆదేశించినట్లు తెలిపారు.ప్రాజెక్టు కింద పెరిగిన ఆయకట్టుకు కూడా నీరు అందించేలా ప్రణాళికలు రూపొందించాలని డిప్యూటీ సీఎం అన్నారు.గతంలో ఇక్కడ 38 టీఎంసీల స్సామర్థం ఉండగా.ఇప్పుడు 78 నుంచి 80 టీఎంసీల అవసరం అవుతుందని, నీటిపారుదల శాఖ మంత్రి ఆలోచన చేసి నిర్ణయం తీసుకోవాలని అన్నారు.దేవాదుల ప్రాజెక్ట్ అన్ని దశలను పూర్తి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందిసాగునీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డిరాష్ట్ర సాగునీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ దేవాదుల ప్రాజెక్ట్ అన్ని దశలను పూర్తి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని,చత్తీస్ ఘడ్ ప్రభుత్వ సాగునీటి పారుదల శాఖ మంత్రి కశ్యప్ తో చర్చలు జరుపుతున్నామని, ఛత్తీస్ ఘడ్ పరిధిలోని ముంపు ప్రాంతాలకు పరిహారం చెల్లించేందుకు మాట్లాడినట్లు పేర్కొన్నారు.దేవాదుల ప్రాజెక్ట్ పరిధిలో ఇంకా భూసేకరణ పూర్తికాని చోట్లా ఆయా జిల్లాల కలెక్టర్లతో మాట్లాడాలని సాగునీటి పారుదల శాఖ సీఈ వెంకటేశ్వర్లును ఆదేశించారు.భూసేకరణ పూర్తయిన చోట్లా పరిహారం చెల్లింపులు చేసేందుకు, భూసేకరణ పనులు మొదలు పెట్టేందుకు నిధులు విడుదల చేస్తానని మంత్రి హామీ ఇచ్చారు. పక్కనే గోదావరి ఉన్నా కన్నాయిగూడెం ప్రాంతంలో సాగునీరు అందడం లేదు. మంత్రి సీతక్క.మంత్రి సీతక్క మాట్లాడుతూ దేవాదుల ప్రాజెక్ట్ పై ఇక్కడ సమీక్ష నిర్వహించడం రెండోసారి అని అన్నారు. పక్కనే గోదావరి ఉన్నా కన్నాయిగూడెం ప్రాంతానికి సాగునీరు అందడం లేదని,దేవాదుల ద్వారా రామప్ప చెరువు నిండితే ములుగు లోని పలు ప్రాంతాలు ముంపునకు గురవుతాయాన్నారు. తుపాకులగూడెం బ్యారేజ్ దేవాదుల బ్యారేజ్ నిర్మాణం కొరకు భూమి కోల్పోయిన రైతులకు మానవీయ కోణంలో ఆలోచించి తగినంత నష్టపరిహారం అందించాలన్నారు. మంగపేట, కన్నాయిగూడెం, ఏటూరునాగారంలలో కెనాల్స్ పై ఏర్పాటు చేసిన లిస్టులో సరిగా పనిచేయక తాగునీరు అందడం లేదన్నారు. పాకాల సరస్సు ద్వారా నర్సంపేటకు నీరందిస్తూ కొత్తగూడెం కూడా సాగునీరు అందించేలా ప్రణాళిక చేయాలని కోరారు. ములుగు జిల్లాకు సంపూర్ణంగా సాగునీరు అందించాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ని కోరారు.దీనిపై మంత్రి స్పందిస్తూ త్వరలోనే సీతక్క చెప్పిన సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా దేవాదుల ప్రాజెక్టు వివరాలు.దేవాదుల ప్రాజెక్ట్ కు సంబంధించిన వివిధ దశలు, ఇప్పటి వరకూ పూర్తయిన వివిధ దశల పనులు, భూసేకరణ, తదితర అంశాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సాగునీటిపారుదల శాఖ సీఈ వెంకటేశ్వర్లు వివరించారు.దేవాదుల పంపు హౌజ్ వద్ద మల్లంపల్లి మండల కొడిశల కుంటలో రూ. 2.7కోట్లతో చేపట్టిన 33/11 కెవి విద్యుత్తు ఉప కేంద్రంను శిలా ఫలకాన్ని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క,మంత్రి సీతక్క ఇతర మంత్రులతో కలిసి ప్రారంభించారు.

అదేవిధంగా ములుగు మండలంలోని గట్టమ్మ, బండారుపల్లి, జగ్గన్నపేట, లింగాల, నార్లపూర్, రొయ్యూరు, బుచ్చంపేట లలో రూ. 20.73 కోట్ల వ్యయంతో నిర్మించనున్న 33/11 కెవి విద్యుత్ ఉప కేంద్రాలకు శంకుస్థాపన చేశారు.ఈ సమావేశంలో ములుగు కలెక్టర్ దివాకర టీ.ఎస్., ములుగు ఇంచార్జీ భూపాలపల్లి ఎస్పీ కిరణ్ కారే, హనుమకొండ, వరంగల్ జిల్లాల అదనపు కలెక్టర్లు వెంకట్ రెడ్డి, సంధ్యారాణి, ఆర్డీవో లు సత్యపాల్ రెడ్డి వెంకటేష్, ఇరిగేషన్ అధికారులు, ఇతర అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# అడవిబిడ్డలకు అక్షర వెలుగులు

**మేడారం ప్రభాతవార్త ఆగస్టు 10**

అడవిలో నివశిస్తున్న ఆదివాసీ గిరిజనులు అక్షరాసులుగా ఎదగాలని శిశు,పంచాయతీ రాజ్ శాఖల మంత్రిసీతక్క అన్నారు. అడవిలో ఉంటున్న గొత్తెకోయగిరిజన ప్రజలు అన్నివిధాలుగ ఎదిగినప్పుడె అభివృద్ధన్నారు మొండ్యాలతోగులో నివశిస్తున్న గొత్తెలు అక్షరాసులుగా ఎదిగెందుకు పాఠశాలను కట్టించి ఆదివారం ప్రారంభించారు. ఎన్నొ ఏండ్లుగా ఈగూడెం సమస్యలు పరిష్కరించాలని తనయాదిలో ఉన్నట్లు సీతక్క అన్నారు ఈగూడెంలో బడి ఈడు పిల్లలు చాలమంది ఉన్నారని తల్లిదండ్రులు తనదృష్టికి తెచ్చారని తెలిపారు, బడిప్రారంభించినట్లు తెలిపారు. అనంతరం గొత్తెకోయ గిరిజనులు సమస్యలను తెలపగా అడిగి తెలుసుకున్నారు. నూతనంగా ఏర్పాటుచేసిన బడిలొనె గోత్తెకోయపిల్లలతొ కలసి కలెక్టర్ దివాకర్ టి ఎస్ ,ఎస్పి శబరీష్ చక్రవర్తి హస్పటల్ మేనెజర్ తరుణ్ రెడ్డి బోజనం చేశారు. ..గొత్తెకోయపిల్లలకు బట్టలు పుస్తకాలు పంపిణి,, మొండ్యాల తొగులోని గొత్తెకోయ పిల్లలకు మంత్రి,,కలెక్టర్,, ఎస్పి ,బట్టలు, పుస్తకాలు, పలకలు, బ్యాగులు పంపిణి చేశారు, ఈసందర్బంగా మంత్రిమాట్లాడుతు చత్తీష్ గడ్ లో బతుకుదెరువు లేక పిల్లాపాపలతో వలసవచ్చి ములుగుజిల్లాలొ పలుగ్రామాల సమీప అడవుల్లొ గుడిసెలు వేసుకుని నివశిస్తున్నారన్నారు. బడి ఈడు పిల్లలు ఎదిగారని ఈగూడెంను సందర్సించిన జిల్లాకలెక్టర్, ఎస్పి, తనదృష్టికి తెచ్చారని, బడిని నిర్మించి ఈ పిల్లలను అక్షరాస్యులుగా ఎదగాలని, అందుకోసమె పాఠశాలను అందరిసాకారంతొ నిర్మించినట్లు తెలిపారు. ఇక నుంచి ఈబడిలొ చదువుకున్న పిల్లలు విద్యావంతులుగా ఎదిగాలనికోరారు. మొండ్యాలతోగులొ ఈరోజుపండుగ వాతావరణం నెలకొందన్నారు. ..

**గొత్తెకోయలు సమాజంలొ కలసి బతకాలి,,**

అడవిలొ నివశిస్తున్న గొత్తెకోయగిరిజను సమాజంలొ కలిసిబతకాలని కలెక్టర్, దివాకర్ టి ఎస్,,,,ఎస్పి శబరీష్ ఈసందర్బంగా మాట్లాడుతు ప్రజల్లొ కాయకష్టం చోయడమె కాకుండా ప్రభుత్వం అన్నివిదాలుగా చేయుతనిస్తుందన్నారు ఏ గూడెంలొ ఉన్నవాల్లైన అభివృద్ధిచెందాలని మీరు చదువుకోక పోయినప్పటికి, మీపిల్లలను చదివించి విజ్ఞానవంతులుగ ఎదిగేందుకు దోహదపడా ల్నారు. అప్పుడె సమస్యలను పరిష్కరించు కుంటారని తెలిపారు. అడవులను నరికితె మీబతుకు దెరువుకు విఘాతం కలుగుతుం దన్నారు మీపిల్లలు విజ్ఞానవంతులైతె అడవుల పట్లు మీకు అవగాహన పెరుగుతుందన్నారు.

**..ప్రముకులరాకతొ మొండ్యాల తోగులొ పండుగ**

మొండ్యాలతోగుకు ప్రముకులురాకతొ పండుగ జరిగిట్లుంది. మంత్రిసీతక్క పాఠశాల ప్రారంభానికి ప్రముకులను ఆహ్వానించారు. జిల్లాకలెక్టర్ ,దివాకర్ టి ఎస్,,,ఎస్పి శబరీష్ ,డి ఎస్పి రవీందర్, చక్రవర్తిహస్పటల్ మేనేజర్ తరుణ్ రెడ్డి, ఎన్ జి ఓ సంతోష్, ములుగుమార్కెట్ కమిటి చైర్ పర్సన్ రేగకల్యాణి, పస్రా సి ఐ,,,తాడ్వాయి ఎస్ ఐ శ్రీకాంత్ రెడ్డి, తదితరులు హజరయ్యారు.

# బండి సంజయ్ ఆధారాలు లేని ఆరోపణలు చేస్తే చూస్తూ ఊరుకోం

**-ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి**



జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:

ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో కేంద్రమంత్రి బండి సంజయ్ బిఆర్ఎస్ అధినేత కేసిఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్ లపై చేసిన ఆరోపణలు పూర్తిగా నిరాధారమైనవి, ఇది చిల్లర రాజకీయాలకి నిదర్శనం అని, ఆధారాలు లేని ఆరోపణలు చేస్తే చూస్తూ ఊరుకోమని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఆయన పై మండిపడ్డారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదివారం మాట్లా డుతూ బండి సంజయ్ కి ఫోన్ ట్యాపింగ్‌పై కనీస అవగాహన కూడా లేదని, ఏమి మాట్లాడుతున్నారో తెలియక అడ్డగోలుగా మాట్లాడుతున్నారని దుయ్యబట్టారు. ఆధారాలు లేకుండా ఎవరి మీదైనా ఆరోపణలు చేస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మొన్న ఢిల్లీలోనే ఫోన్ ట్యాపింగ్ సర్వసాధారణ విషయం అని స్పష్టం చేసినప్పటికి, మీడియా ఫోకస్ కోసం బండి సంజయ్ అతి ఉత్సాహంతో అబద్ధపు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. కేసీఆర్, కేటీఆర్ లపై చేసిన నిరాధార వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకుని బహిరంగా క్షమాపణ చెప్పాలని, లేనిపక్షంలో ప్రజల ముందు, చట్టపరంగా తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి

**-అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలి**

**-నాణ్యత ప్రమాణాలు పాటించాలి**

**-అధికారులు ప్రతిరోజు పరిశీలించాలి**

**-ఎమ్మెల్యే సంజయ్ కుమార్**





**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**

కాంగ్రెస్ ప్రభుత్వం లో అభివృద్ధి సాధ్యమని జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పేర్కొన్నారు.జగిత్యాల పట్టణ 19 26 27 వార్డులలో 50 లక్షలతో సిసి రోడ్డు డ్రైనేజీ పనులకు ఆదివారం జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ భూమి పూజ చేశారుఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో 141 మున్సిపల్ లో జగిత్యాల కు అత్యధిక నిధులు...జగిత్యాల కు ఇప్పటి వరకు 140 కోట్ల నిధులు మంజూరు...స్టాంప్ డ్యూటీ 10 కోట్లు మొత్తం గా 150 కోట్లు జగిత్యాలకు మంజూరు చేయటం జరిగింది గతంలో 34 కోట్లు నేడు 20 కోట్లు మొత్తంగా 54 కోట్ల తో డబల్ బెడ్ రూం ఇండ్ల కు మోలిక సదుపాయాలు కల్పిస్తున్నాం..ప్రణాళికలు కూడా చేయటం జరిగింది.డబల్ బెడ్ రూమ్ జగిత్యాల పట్టణ అభివృద్ధికి 60 కోట్లు సిద్ధంగా ఉన్నాయి..తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం లో అన్ని వర్గాల సంక్షేమం అభివృద్ధి కోసం కృషి చేస్తున్నామని మజీద్ అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయటం జరిగింది అని పూర్తి అయిన పనులకు చెక్కు కూడా రెండు రోజులో అందజేస్తామని అన్నారు.చింతకుంట స్మశాన వాటికలో రహదారి కూడా నిధులు మంజూరు చేస్తామని అన్నారు.కుల మత బేదం లేకుండా అన్ని వర్గాల సంక్షేమం కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కట్టు బడి ఉంది.బీసీ రిజర్వేషన్ అమలుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉంది.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ లు మెట్టబట్టి, గిరి నాగభూషణం, అడువాల జ్యోతి లక్ష్మణ్, మాజీ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, డి ఈ వరుణ్,ఏ ఈ లు అనిల్ శరన్ ,అబ్దుల్ ఖాదర్ ముజాహిద్,బాలే శంకర్, కౌన్సిలర్లు నారాయణ రెడ్డి ,రజీ,షకీల్,రంగు మహేష్ ,రామకృష్ణారెడ్డి, ఖాజిం అలీ,రహీం , గౌస్, పుర్ఖన్, జాఫర్, అంజాద్, ఫారూఖ్,జిలానీ, మునీర్,అహమ్మద్,మాజీ కౌన్సి లర్ లు,పట్టణ నాయకులు ,మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# నేడు జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం

**- 18న మాప్ అప్ డే నిర్వహణ**

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

*జనగామ టౌన్, ఆగష్టు 10 (ప్రభాతవార్త) :* పిల్లల ఆరోగ్యరక్షణకు నులిపురుగుల నివారణ కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని ఈనెల 11న ఘనంగా నిర్వహించేందుకు ఆరోగ్యశాఖ సిద్ధమైందని, మందులు తినలేకపోయినా పిల్లల కోసం 18న మాప్ అప్‌డే ను నిర్వహించనున్నట్టు కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాష తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా సన్నాహక కార్యక్రమాన్ని డీటీఎఫ్ (డిస్ట్రిక్ టాస్క్‌ఫోర్స్ మీటింగ్)ను కలెక్టర్ రిజ్వాన్ భాష సంబంధిత జిల్లాశాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లల ఆరోగ్యవంతమైన ఎదుగుదలకు నులిపురుగుల నివారణ ఎంతో అవసరం ఇవి పోషకాహార లోపాలకు బలహీనతకు విద్యాభ్యాసంలో వెనుకబాటుకు కారణమవుతాయి. ప్రతి తల్లి, తండ్రి ఉపాధ్యాయులు, అంగన్వాడి కార్యకర్తలు చురుకుగా పాల్గొనాలని సూచించారు. ఈ కార్యక్రమంలో 1నుంచి 5ఏళ్ల పిల్లలు అంగన్వాడి కేంద్రాల ద్వారా 28,990 మందికి, 6నుంచి



19ఏళ్ల విద్యార్థులు ప్రాథమిక, ప్రాథమికోన్నత హైస్కూల్లో, జూనియర్ కాలేజీల ద్వారా మందులు 84,898 మందికి వేయనున్నారు. మొత్తం 1,13,888 మందికి నులిపురుగుల కార్యక్రమంలో అల్బెండజోల్ 400ఎంజి మాత్రను వేయమన్నారు.

– మాత్రల మోతాదు..:

1నుంచి రెండేళ్ల వయస్సు పిల్లలకు : సగం టాబ్లెట్ పొడిచేసి నీళ్లలో కలిపి తాగించాలన్నారు.

2నుంచి మూడేళ్ల వయసు పిల్లలకు : ఒక టాబ్లెట్ పొడిచేసి నీళ్లలో కలిపి తాగించాలని,

3నుంచి 19సంవత్సరాల వయసు పిల్లలకు : ఒక టాబ్లెట్ పూర్తిగా నమలి మింగాలని తెలిపారు.

– శిక్షణలతో సహ పూర్తిస్థాయి సన్నాహాలు..:

మండలస్థాయి శిక్షణలు, హెల్త్ సెంటర్ స్థాయి ప్రణాళికలు పూర్తయ్యాయని కలెక్టర్ తెలిపారు. మహిళా శిశు సంక్షేమ శాఖ, విద్యాశాఖ, ఇతర లైన్ డిపార్ట్మెంట్స్ తో సమన్వయంగా ఈ కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు.

– ప్రతి పిల్లవాడికి మందులు అందేలా చర్యలు..: డాక్టర్ కే. మల్లిఖార్జునరావు (డీఎం హెచ్ఓ)

ప్రతి బడిలో ప్రతి అంగన్వాడి కేంద్రంలో శిక్షణ పొందిన సిబ్బంది, మందులు సిద్ధంగా ఉంటాయని డీఎంహెచ్ఓ కె.మల్లికార్జునరావు తెలిపారు. నులిపురుగుల నివారణ మందులు ప్రతి ఒక్కరికి చేరేలా ఏర్పాటు చేస్తున్నాము అని వివరించారు. సమావేశంలో డీఎంహెచ్ఓ, డీపీవో, డీఐఈఓ, డీఈవో జిల్లా ప్రోగ్రామ్ అధికారులు, ప్రైవేట్ స్కూలు అసోసియేషన్ ప్రెసిడెంట్ తదితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో ఉజ్జయిని మహంకాళి మాతకు ఘనంగా బోనాలు

*జనగామ టౌన్, ఆగష్టు 10 (ప్రభాతవార్త) :* కల్లుగీత పారిశ్రామిక సహకార సంఘం జనగామ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో గౌడ కులస్తులు స్థానిక గౌడవాడ లోని శ్రీ మహంకాళి ఉజ్జయిని మాతకు డప్పు చప్పుళ్లు, మేళతాళాలు శివశక్తుల పూనకాలతో అంగరంగ వైభవంగా బోనాలు సమర్పించి ముక్కులు చెల్లించుకున్నారు. ఈసందర్భంగా జనగామ పట్టణ గౌడకుల పెద్ద పాముకుంట్ల మధుకర్ మాట్లాడుతూ గత 80సంవత్సరాలుగా మాతాతల నాటినుంచి మహంకాళి మాతకు గౌడ కులస్తులు శ్రావణమాసంలో అత్యంత భక్తిశ్రద్ధలతో ఉపవాస దీక్షల్లో ఉండి బోనాలు సమర్పించి ముక్కులు చెల్లిస్తారని, కోరుకున్న కోరికలు తీర్చే చల్లని తల్లి మహంకాళి మాత అన్నారు. మహంకాళి మాత దేవాలయానికి ఎంతో చరిత్ర ఉన్నదని తెలిపారు. ఇటీవల కాలంలో గుడిని పునః నిర్మాణం చేసి అమ్మవారి ప్రాణ ప్రతిష్ట నిర్వహించిన తర్వాత రోజువారిగా భక్తులు పెరిగారని, ఎంతోమంది భక్తులు వచ్చి



వారి యొక్క కోరికలు అమ్మవారి ముందు వెళ్లబుచ్చుకుంటారని, వారి కోరికల్ని తీర్చే కొంగు బంగారం మాంకాళిమాత అని, అమ్మవారి మహిమాణిత్యాన్ని తెలియజేశారు. అమ్మవారి చల్లని చూపుతో రాబోవు కాలంలో గౌడ కులస్తులు అలాగే పట్టణ ప్రజలు సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని కోరుకున్నామని తెలిపారు. పెద్ద ఎత్తున మహిళలు యువతి యువకులు పిల్లాపాపలు పాల్గొన్నారు. అలాగే సాయంకాలం పోచమ్మ తల్లికి కూడా గౌడ కులస్తులు భక్తిశ్రద్ధలతో బోనాలు ముక్కులు చెల్లించుకుంటారన్నారు. దూలం సత్తయ్య, రంగు వీరస్వామి, పాముకుంట్ల మధుకర్, పాముకుంట్ల కృష్ణమూర్తి, బూడిది గోపి, ఆలేటి నరేందర్, పాముకుంట్ల సుధాకర్, రంగు బిక్షపతి, బూడిది నరసయ్య, సురుగు మధు, పాముకుంట్ల సుధాకర్, పాము కుంట్ల రమణ, బూడిది చంద్రశేఖర్, కసాబు శ్రీనివాస్, బూడిది సత్యనారాయణ, పాము కుంట్ల మధు, (పడమటి)బండపల్లి సోమేశ్వర్, పాముకుంట్ల సురేష్, బూడిది రాజేశ్వర్, చీకట్ల నవీన్, రంగు లక్ష్మణ్, శ్యామ్, పాముకుంట్ల జగదీష్, రంగు శ్రీధర్, రంగు ప్రవీణ్, బత్తిని నరసింహులు, చీకట్ల శ్రీధర్, కసాబు రమేష్, బూడిది ప్రశాంత్, సురుగు సతీష్, దూలం మహేష్, పాముకుంట్ల సందీప్, బూడిది రాజు, బూడిది సంపత్, పాముకుంట్ల మణిదీప్, దేవాలయ కమిటీ మెంబర్ మెతుకు తిరుమల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రైతు భీమాను రైతులు సద్వినియోగంచేసుకోవాలి

**- వ్యవసాయశాఖ**

**అధికారి విధ్యాకర్‌రెడ్డి**

*బచ్చన్నపేట, ఆగష్టు 10 (ప్రభాతవార్త) :* ప్రభుత్వం కలిపిస్తున్న రైతు భీమాను సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయ శాఖ బచ్చన్నపేట మండలఅధికారి విధ్యాకర్‌రెడ్డి తెలిపారు. రైతు భీమా 2025-26 పాలసీ సంవత్సరం ఇంతకుముందు రైతు భీమా చేసుకోని రైతులు ఈ సంవత్సరం రైతు భీమా (రైతు మరణిస్తే వచ్చే 5లక్షల భీమా) చేసుకోవడానికి అవకాశం ఉన్నదన్నారు. కావున రైతులు ఈ యొక్క అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, నియమ నిబంధనలు ధరణి పోర్టల్ లో జూన్ 05/06/2025వ తేదీలోపు పట్టా చేసుకున్న రైతులు, కొత్తగా ఆర్వోఆర్ పట్టా అయిన రైతులు ఈ పథకానికి అర్హులు అన్నారు. రైతులు 18 నుండి 59 సంవత్సరాల వయస్సు కలిగి ఉండాలని, పట్టాదారులు జన్మించిన తేదీ ఆగస్టు 14 1966 నుండి 14 ఆగస్టు 2007మధ్య ఉండాలి. వయస్సు పక్కాగా ఆధార్ కార్డ్ ప్రకారమే తీసుకుం టారని తెలిపారు. అందులో ఎలా ఉంటే అదే ప్రామాణికం అని, ఎన్ని చోట్ల భూమి ఉన్నా ఒక ఊరిలో మాత్రమే భీమాకు అవకాశం ఉంటుందన్నారు. రైతే స్వయంగా వచ్చి నామినేషన్ ఫారం మీద సంతకం చేసి భూమి పాస్ పుస్తకం, ఆధార్‌కార్డ్, నామినీ ఆధార్ కార్డ్ జిరాక్స్ ఏఈవోకి అందజేయాలని తెలిపారు. పట్టాదారు పాసుపుస్తకం, నామినేషన్ ఫామ్ లేదా దరఖాస్తు ఫారం, పట్టాదారు ఆధార్‌కార్డు, నామిని ఆధార్ కార్డు, ఇప్పుడు మీరు భీమా చేసుకోకపోతే ఇంకో సంవత్సరం వరకు భీమా చేసుకోవడానికి అవకాశం ఉండదన్నారు. దరఖాస్తు చేసుకోవడానికి చివరి తేదీ ఈనెల 13తేదీ వరకు ఉందని తెలిపారు.







## ముసిగేసి పడుకున్న మోటార్లు..!

**- రైతుల పాలిట శాపాలు**

**- బొమ్మకూర్ రిజర్వాయర్‌లో**

**అన్నిమోటార్లు ఆన్‌చేయండి**

**- సర్పంచ్‌ల ఫోరం మండల మాజీ అధ్యక్షుడు సతీష్‌రెడ్డి**

*బచ్చన్నపేట, ఆగష్టు 10 (ప్రభాతవార్త):*



గత 15 రోజుల నుండి మోటార్లకు ముసుగేసి ఉండడంతో రైతుల పాలిట శాపంగా మారిందని బచ్చన్నపేట మండల సర్పంచుల ఫోరం మండల మాజీ అధ్యక్షుడు గంగం సతీష్ రెడ్డి అన్నారు. బొమ్మకూర్ రిజర్వాయర్ గోదావరి నీటితో నిండుకుండల మారిన తపాస్‌పల్లికి నీళ్లను తరలించే విద్యుత్ మోటర్ల పూర్తిస్థాయిలో పంపింగ్ చేయడంలో ఇరిగేషన్ అధికారులు, ప్రభుత్వం వైఫల్యం చెందిందన్నారు. ఈ సందర్భంగా వారు ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఆదేశాల మేరకు బొమ్మకూర్ రిజర్వాయర్‌ను ఆదివారం సందర్శించారు. అనంతరం వారు మాట్లాడుతూ థర్డ్ ఫేస్‌లో రెండు మోటార్లు ఉంటే ఒక మోటర్ మాత్రమే నడుస్తుందని, రెండవ ఫేస్‌లో రెండు మోటర్లు ఉన్న ఆన్ చేయడం లేదని అన్ని మోటర్లు ఆన్‌చేస్తే తపాస్‌పల్లికి పంపింగ్ ఎక్కువగా నడిచి నీళ్ల కాలువల ద్వారా పలు గ్రామాలలో చెరువులు కుంటలు నింపే అవకాశం ఉన్నా నిర్లక్ష్యం వహిస్తున్నారన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో నీళ్లను అదేవిధంగా తరలించడం జరిగిందని, నేడు అధికారులు ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. వర్షపాతం తక్కువ ఉండి ఎత్తైనా ప్రాంతంగా ఉన్న జనగామ నియోజకవర్గంలో అన్ని చెరువులు నిండాలంటే ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరారు. నారుపోసి నాట్లు వేసి నీళ్ల లేక పొలాలు ఎండుతున్నాయని, రైతుల కోసం ప్రభుత్వం పట్టించుకోవడంలేదని, ఇప్పటికైనా పూర్తిస్థాయిలో మోటర్లు ఆన్‌చేసి నీళ్ల పంపింగ్ చెయ్యాలని కోరారు.

## భవన కార్మికుడి కుటుంబానికి ఆర్థికసాయం

*బచ్చన్నపేట, ఆగష్టు 10 (ప్రభాతవార్త) :* భవన కార్మికుడు మరణించగా వారి కుటుంబానికి భవనకార్మికుల ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందించారు. మండలకేంద్రంలో భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం కార్మికుడు గంగరబోయిన భిక్షపతి శనివారం మరణించిన విషయం తెలుసుకొన్న భవన కార్మికులు భిక్షపతి భౌతికకాయం సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం రూ.10వేల ఆర్థికసాయం అందించి వారి కుటుంబానికి మనోధైర్యాన్ని చెప్పి అన్ని విధాలుగా వారి కుటుంబానికి న్యాయం చేస్తామని, ప్రభుత్వం వారి కుటుంబాని ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో, పట్టణ అధ్యక్షులు గంధమల్ల కిష్టయ్య, రాగిరి సత్యనారాయణ, అల్వాలరాజు, అల్వాలఎల్లయ్య, అల్వాల నాగరాజ్, కొల్లూరు రామచంద్రం, గంధమల్ల నరేష్, ఇరుగు మహేందర్, గంధమల్ల శ్రీనివాస్, జంపయ్య, కిష్టయ్య, కొక్కుదాల పాండురంగం, కేశయ్య, గుడ్ల మనోహర్, ఉప్పరి నరసయ్య, రాములు, రంగారెడ్డి, కొల్లూరు నరేష్, కుక్కుడాల పుల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.






# రాజకీయ ఉనికి కోసమే నారాయణ రెడ్డి ఆరోపణలు

**-స్వార్థ రాజకీయలను ప్రజలంతా గమనిస్తున్నారు**

**-శ్రీధర్‌బాబు, శ్రీనుబాబులపై అసత్య ఆరోపణలు సరికాదు**

**-కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వేమునూరి ప్రభాకర్ రెడ్డి**

*కాటారం, ఆగష్టు 10, ప్రభాతవార్త*

ప్రజల్లో తన ఉనికి కోల్పోతుందనే నెపంతో చల్ల నారాయణ రెడ్డి గాండ్ల(రెడ్డిగాండ్ల) కులస్థుల అంశాన్ని అడ్డం పెట్టుకున్నారని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వేమునూరి ప్రభాకర్ రెడ్డి అన్నారు. ఆదివారం కాటారం మండలకేంద్రంలో



వారు మాట్లాడుతూ..రాజకీయ భిక్ష పెట్టిన దుద్దిళ్ల కుటుంబంను విమర్శించడం నారాయణ రెడ్డి తగదని అన్నారు. రెడ్డి కులస్థుల సమావేశాన్ని పక్క జిల్లాలో ఏర్పాటు చేసింది నారాయణ రెడ్డి కాదా అని ప్రశ్నించారు. గాండ్ల(రెడ్డిగాండ్ల) కులస్థులకు గతంలో బీసీ సర్టిఫికెట్‌లు ఉన్నమాట వాస్తవమేనని, అట్టి విషయం పట్ల మేమంతా స్వాగతిస్తున్నామని అన్నారు. కానీ చల్ల నారాయణ రెడ్డి తన రాజకీయ ఉనికిని కాపాడుకునేందుకే కాటారంలో సమావేశం ఏర్పాటు చేసుకొని మంత్రి శ్రీధర్‌బాబును, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి శ్రీనుబాబును విమర్శించడం సరైంది కాదని అన్నారు. ఇప్పటికైనా వారిని విమర్శించే ముందు ఆత్మవిమర్శ చేసుకోవాలని హితవు పలికారు. గాండ్ల(రెడ్డిగాండ్ల) కులస్థులకు బీసీ సర్టిఫికెట్ల విషయంలో తమ మద్దతు ఎప్పటికీ ఉంటుందన్నారు. సమావేశంలో వారితో పాటు చీర్ల తిరుపతి రెడ్డి, గద్దె సమ్మిరెడ్డి, కుంభం రమేష్ రెడ్డి, బాపురెడ్డి, కామిడి వెంకట్ రెడ్డి, గంగిరెడ్డి లచ్చిరెడ్డి, గణపతి రెడ్డి, రమేష్ రెడ్డిలతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## పాలిటెక్నిక్‌లో నేడు తక్షణ ప్రవేశాలు

**-విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి**

**-కళశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రాజ్‌కుమార్**

*కాటారం, ఆగష్టు 10, ప్రభాతవార్త*




కాటారం మండలంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళశాలలో నేడు తక్షణ ప్రవేశాల ద్వారా ఖాళీగా సీట్లను భర్తీ చేయడం జరుగుతుందని కళశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రాజ్‌కుమార్ ఆదివారం ప్రకటనలో పేర్కొన్నారు. శని, ఆదివారాలు సెలవు దినం కారణంగా సోమవారం(నేడు)కి పొడగించినట్లు తెలిపారు. 10వ తరగతి పాసైన విద్యార్థులు పాలిసెట్-2025లో ఉత్తీర్ణులైన, అనుత్తీర్ణులైన ప్రవేశ పరీక్ష రాసి సీటు పొందని విద్యార్థులు నేరుగా నేడు కళశాలలో అన్ని ధృవపత్రాలతో సంప్రదించి తక్షణమే సీటు పొందవచ్చని తెలిపారు. కావున సంబంధిత విద్యార్థులు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## రేపు విద్యుత్ సరఫరాలో అంతరాయం

*కాటారం, ఆగష్టు 10, ప్రభాతవార్త*

33కేవీ వల్లెంకుంట ఫీడర్‌లో మరమ్మతుల దృష్ట్యా రేపు మంగళవారం ఉదయం 9గంటల నుండి మధ్యాహ్నం 2గంటల వరకు విద్యుత్ సరఫరాలు అంతరాయం వాటిల్లుతుందని విద్యుత్ శాఖ ఏడీఈ డి.నాగరాజు ఆదివారం ప్రకటనలో పేర్కొన్నారు. ధన్వాడ, గంగారం, దామెరకుంట, మల్హర్‌రావు మండలంలోని కొయ్యూర్, రుద్రారం సబ్‌స్టేషన్‌ల పరిధిలో విద్యుత్ అంతరాయం నెలకొంటుందని తెలిపారు. కావున విద్యుత్ వినియోగదారులు విద్యుత్ సిబ్బందికి సహకరించాలని కోరారు.

## రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

**-కాటారం తహశీల్దార్ ఏ.నాగరాజు**

*కాటారం, ఆగష్టు 10, ప్రభాతవార్త*

కాటారం సబ్ డివిజన్ పరిధిలోని కాటారం, మహముత్తారం, మహదేవపూర్, పలిమెల, మల్హర్‌రావు మండలాలకు సంబంధించిన రేషన్ కార్డు లబ్ధిదారులకు కాటారం మండలకేంద్రంలోని బిఎల్‌ఎం గార్డెన్‌లో నేడు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు చేతుల మీదుగా పంపిణీ చేయనున్నట్లు కాటారం తహశీల్దార్ ఏ.నాగరాజు ఆదివారం ప్రకటనలో పేర్కొన్నారు. కావున సబంధిత లబ్ధిదారులు హాజరై రేషన్‌కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## బిఆర్ఎస్‌కు మండల లక్ష్మారెడ్డి రాజీనామా..!

*కాటారం, ఆగష్టు 10, ప్రభాతవార్త*

బిఆర్ఎస్ పార్టీకి చింతకాని గ్రామానికి చెందిన మండల లక్ష్మారెడ్డి రాజీనామా చేసినట్లు ఆదివారం ప్రకటనలో పేర్కొన్నారు. వ్యక్తిగత కారణాల వల్ల బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసినట్లు తెలిపారు. కావున రాజీనామాను ఆమోదించాలని కోరారు.

# రైతు భీమా కోసం దరఖాస్తుకోవాలి

**-ఈనెల 13వరకు చివరి తేది**

**-అర్హత కలిగిన ప్రతిరైతు సద్వినియోగం చేసుకోవాలి**

**-కాళేశ్వరం వ్యవసాయ విస్తరణాధికారిణీ పోడెం పుష్పలత**

*కాళేశ్వరం, ఆగష్టు 10, ప్రభాతవార్త*

18సంవత్సరాల నుండి 59సంవత్సరాల వయస్సు కలిగి గతంలో రైతు భీమా చేసుకోని రైతులు, కొత్తగా పట్టాపాస్ బుక్ వచ్చిన రైతులకు రైతు భీమా చేసుకోవడానికి ప్రభుత్వ అవకాశం కల్పించినట్లు కాళేశ్వరం వ్యవసాయ విస్తరణాధికారిణీ పోడెం పుష్పలత ఆదివారం ప్రకటనలో పేర్కొన్నారు. కావున అర్హత కలిగిన ప్రతి రైతు తప్పకుండా రైతు భీమా చేసుకోవాలని సూచించారు. రైతు ఏ కారణముల చేతనైన మరణించిన యెడల నామినీకి రూ.5,00,000ఎల్ఐసీ ద్వారా అందజేయడం జరుగుతుందని తెలిపారు.

-నియమ నిబంధనలు..

1). రైతుకు జూన్ 5వ తేదీ 2025నాటికి భూ భారతిలో భూమి ఉండాలని..

2). 1966ఆగస్టు 14 నుండి 2007ఆగస్టు14 మధ్య జన్మించి ఉండాలన్నారు.

3). రైతు వయస్సుకు, ఇతర వివరాలకు ఆధార్‌కార్డు మాత్రమే ప్రామాణికమన్నారు.

4). సంబంధిత రైతే స్వయంగా వచ్చి దరఖాస్తు అందజేయాలన్నారు. 5). కుటుంబ సభ్యులు ఇచ్చిన యెడల దరఖాస్తు స్వీకరించబడదని తెలిపారు.

-కావలసిన పత్రాలు :-

1). రైతు భీమా దరఖాస్తు ఫారం
2). పట్టా పాస్ బుక్ జిరాక్స్
3). ఆధార్ కార్డు జిరాక్స్
4)నిమిని ఆధార్ కార్డు జిరాక్స్

చివరి తేదీ ఈనెల 13వరకు ఉందని తెలిపారు. కావున రైతు భీమా చేయించుకోవాల్సిన అన్నారం, చంద్రుపల్లి, కాళేశ్వరం, మెట్‌పల్లి, మద్దులపల్లి, పలుగుల రైతులు సంబంధిత వ్యవసాయ విస్తరణాధికారిణీ కలిసి రైతు వేదిక కాళేశ్వరంలో రైతు భీమా చేయించుకోవాలని కోరారు. అదేవిధంగా రైతు భీమా పెండింగ్ జాబితాలను సంబంధిత గ్రామ వాట్సప్ గ్రూప్‌లలో పెట్టడం జరిగిందని అదేవిధంగా గ్రామ పంచాయతీ కార్యాలయాలలో పెట్టడం జరిగిందని తెలిపారు.

# స్వంత పనులకు పంచాయతీ ట్రాక్టర్ వినియోగం..!

**-ప్రేక్షక పాత్ర వహిస్తున్న పంచాయతీ సిబ్బంది**

**-ట్రాక్టర్‌లలో గాలి లేకుండా నడిపిన వైనం..**

**-ట్రాక్టర్‌ను డ్యామేజ్ చేస్తున్న పట్టింపే లేదు..**

*మహముత్తారం, ఆగష్టు 10, ప్రభాతవార్త*





స్వంత ఇంటి పనుల నిమిత్తం గ్రామ పంచాయతీకి చెందిన ట్రాక్టర్‌ను ఓ వ్యక్తి వినియోగించుకోవడం మహముత్తారం మండలంలో చర్చనీయంశం అయ్యింది. వివరాల్లోకి వెళితే..జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహముత్తారం మండలకేంద్రంలో మహముత్తారం గ్రామ పంచాయతీకి చెందిన ట్రాక్టర్‌ను అదే గ్రామ పంచాయతీకి చెందిన ఓ వ్యక్తి తన ఇంటి అవసరాల నిమిత్తం వినియోగించినట్లు సమాచారం. అంతేగాకుండా అట్టి ట్రాక్టర్ టైర్‌లలో ఏమాత్రం గాలి లేకుండా ఉన్నా కానీ వినియోగించడం జరిగింది. దీంతో ప్రజలకు సంబంధించిన లక్షల విలువ చేసే ట్రాక్టర్ చెడిపోయే ప్రమాదం ఉంది. ఇంత నిర్లక్ష్యంగా ఆదివారం పంచాయతీ కార్యదర్శి అందుబాటులో లేకపోవడంతో ప్రభుత్వ పరమైనటువంటి ట్రాక్టర్‌ను స్వంత పనులకు వినియోగించుకోవడం ఏంటని పలువురు చర్చించుకుంటున్నారు. ఈవిషయమై మహముత్తారం పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్ దృష్టికి తీసుకువెళ్లగా తమకు ఇట్టి విషయంలో ఎలాంటి సమాచారం లేదని జవాబు ఇచ్చారు. ఎలాంటి అనుమతులు లేకుండా గ్రామ పంచాయతీ ట్రాక్టర్‌ను స్వంత పనులకు వినియోగించిన సదరు వ్యక్తిపై చర్యలు చేపట్టాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

## రేషన్ కార్డు అంటే ఆహారభద్రతే కాదు

*ఇనుగుర్తి ఆగస్టు 10,ప్రభాతవార్త*



పేదలకు కడుపునిండా అన్నం పెట్టాలని గొప్ప సంకల్పంతో ప్రజా ప్రభుత్వం నూతన రేషన్ కార్డులు పంపిణీ చేపట్టిందని రేషన్ కార్డు అంటే ఆహార భద్రత మాత్రమే కాదని అది పేదవాడి ఆత్మగౌరవమని మండల పార్టీ అధ్యక్షులు కూరెల్లి సతీష్ అన్నారు మండలంలోని లక్ష్మీ ్మపురం గ్రామంలో మహబూబాబాద్ శాసనసభ్యులు భూక్య మురళి నాయక్ ఆదేశాల మేరకు గ్రామ పార్టీ అధ్యక్షులు ముదిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై లబ్ధిదారులకు రేషన్ కార్డులు అందజేశారు ఈ సందర్భంగా కూరెల్ళి సతీష్ మాట్లాడుతూ టీఆర్ఎస్ పదేళ్ల పాలనలో ఒక్కటి కూడా కొత్త రేషన్ కార్డు ఇవ్వలేదని ఉన్న రేషన్ కార్డులను తొలగించి పేదలను ఇబ్బందులకు గురి చేశారని ఆవేదన వ్యక్తం చేశారు అర్హత కలిగి ఉండి ఇంకా రేషన్ కార్డులు రాని వారు ఎవరైనా ఉన్నా రేషన్ కార్డులలో మార్పులు చేర్పులు చేసుకోవాలన్న తాసిల్దార్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని రేషన్ కార్డులు అనేది నిరంతర ప్రక్రియ అని సన్న బియ్యం పంపిణీ తో రాష్ట్రంలో సరికొత్త అధ్యాయానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాంది పలికారని కొనియాడా ఈ కార్యక్రమంలో డీలర్ ఉప్పలమ్మ గ్రామ కాంగ్రెస్ సీనియర్ నాయకులు మహిళలు ప్రజలు కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రవి అకాల మరణం

## కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు : ఎమ్మెల్యే

*ఇనుగుర్తి ఆగస్టు 10.ప్రభాతవార్త*



చినురి రవి అకాల మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు అని ఎమ్మెల్యే డాక్టర్ భూఖ్య మురళి నాయక్ అన్నారు మండలంలోని చెట్ల ముప్పారం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ చినురి రవి అనారోగ్యంతో మృతి చెందగా వారి నివాసానికి ఆదివారం ఎమ్మెల్యే వెళ్లి పార్థివ దేహాన్ని సందర్శించి కాంగ్రెస్ కండువా కప్పి పూలమాల వేసే నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చి చే ప్రగాఢ సానుభూతి తెలియజేశారు వారి వెంట మండల పార్టీ అధ్యక్షులు కూరెల్లి సతీష్, కాలేరు శివాజీ, సత్యపాల్ రెడ్డి, వివిధ గ్రామాల నాయకులు, మండల నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణ సంస్కృతికి ప్రతీక బోనాలు

*అనంతగిరి ఆగస్టు 10 ప్రభాత వార్త:*

తెలంగాణ జీవన విధానం,సంస్కృతి సాంప్రదాయాలకు బోనాలు ప్రతీకగా నిలుస్తాయని ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి అన్నారు.ఆదివారం మండల పరిధిలోని చనుపల్లి గ్రామంలో ఘనంగా నిర్వహించిన బోనాల ఉత్సవాలకు ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలు సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని ఖాంక్షి చారు.మండల ప్రజలందరికీ బోనాల పండుగ శుభాకాంక్షలు తెలిపారు.తెలంగాణ సంస్కృతి బోనాల ఉత్సవ వైభవాన్నీ నేటి తరానికి తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముసుకు శ్రీనివాసరెడ్డి,మాజీ సర్పంచ్ కుమ్మరి గురవయ్య,గ్రామ శాఖ అధ్యక్షుడు ముసుకు మధుసూదన్ రెడ్డి,నాయకులు ఖాశీ గౌడ్,రామకోటయ్య,తంగెళ్ళ శోభన బాబు,పరుశురాం తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మీ నగర్ లో దొంగల బీభత్సం.!

### తాళం వేసి ఉన్న పదిళ్లలో చోరీ

### 24 తులాల బంగ్నారం, రూ.3 లక్షల నగదు అపహరణ

*భూపాలపల్లి రూరల్, ఆగస్టు 10,. ప్రభాత వార్త :*





జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో దొంగలు రెచ్చిపోయారు రాఖీ పర్వదినాన్ని పురస్కరించుకొని సొంత ఊర్లకు వెళ్లిన తాళం వేసి ఉన్న ఇళ్లను టార్గెట్గా చేసుకొని ఒకేరోజు రాత్రి 10 ఇళ్లలో దొంగతనానికి పాల్పడ్డారు. పోలీసులు స్థానికులు బాధితులు జరిపిన విరాల ప్రకారం భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని లక్ష్మీ ్మ నగర్ కాలనీకి చెందిన 10 ఇళ్లలో గుర్తుతెలియని వ్యక్తులు చోరీకి పాల్పడ్డారు 24 తులాల బంగారం, రూ.3 లక్షల వరకు నగదు అపహరించుకు వెళ్ళినట్లు బాధితులు వెల్లడించారు. దీంతో బాధితులు స్థానికంగా ఉన్న పోలీసులకు సమాచారం అందించడంతో భూపాలపల్లి సిఐ నరేష్ కుమార్ నేతృత్వంలో పోలీస్ సిబ్బంది అక్కడకు వెళ్లి వివరాలు ఆరా తీశారు. క్లోస్ టీం సిబ్బంది వేలిముద్రలను సేకరించగా డాగ్స్క్ వాడిచే విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. బాధితులు వీరే.. భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని లక్ష్మీ ్మ నగర్ కాలనీకి చెందిన 10 ఇళ్లల్లో చోరీ జరిగిన తీరు ఆందోళన కలిగిస్తుంది. కాలనీకి చెందిన బడితల సంతోష్, చదువు రాకేష్ రెడ్డి,ఓదెల సుమతి, నగునూరి రాజశేఖర్ ఆకుల రాజకుమార్ జక్కుల రాములు మాచనపల్లి సురేష్ హేలమాద్రి ప్రవీణ్ తో పాటు మరో ఇద్దరిదీ ఇళ్లలో చోరీ జరిగింది దీంతో బాధితులంతా పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు చెప్పారు.... బాధితులను కలిసిన ఎమ్మెల్యే

బాధితులను కలిసిన ఎమ్మెల్యేలక్ష్మీ ్మ నగర్ లో చోరీలు జరిగినాయని తెలిసిన వెంటనే భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు వేగంగా స్పందించారు. నేరుగా ఆయన బాధితుల ఇళ్లకు వెళ్లి దొంగతనం జరిగిన తీరును బాధితులను అడిగి తెలుసుకున్నారు త్వరితగతిన దొంగలను గుర్తించి బాధితులకు న్యాయం చేయాలని పోలీసులను ఆదేశించారు. సొమ్ము రికవరీ చేసి బాధితులకు భరోసా కల్పించాలని అన్నారు.

## కుటుంబాలను ఎమ్మెల్యే పరామర్శా

*నెల్లికుదురు,ఆగష్టు 10,ప్రభాతవార్త*

మండల కేంద్రంతోపాటు మండలంలోని వివిద గ్రామాల్లో ఇటీవల మృతి చెందిన మృతుల కుటుంబాలతోపాటు అనారోగ్యానికి గురై విశ్రాంతి తీసుకుంటున్న బాదిత కుటుంబాలను స్దానిక ఎమ్మెల్యే డా.మురళీనాయక్ స్దానిక కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పరామర్శి,ప్రగాఢసానుభూతి తెలిపారు.మండల కేంద్రానికి చెందిన పార్టీ సీనియర్ కావటి యాకయ్య తల్లి కావటి లింగమ్మ మృతి చెందడంతో మృతురాలు భౌతికాయానికి పూలమాలలు వేసి,ఘన నివాళ్ళుర్పించారు.ఇటీవల మండల కేంద్రానికి చెందిన ఎమ్మార్పిఎస్ నాయకులు గుండెపాక ఉప్పలయ్య మృతి చెందగా కుటుంబానికి పరామర్శించి,చిత్రపటానికి పూలమాలలు వేసి ఘననివాళ్ళుర్పించారు.ఇనుగుర్తి మండలంలో విద్యుత్ జెఎల్ఎంగా విధులు నిర్వర్తిస్తూ,విద్యుత్ ప్రమాధానికి గురైన మండల కేంద్రానికి చెందిన బూర్గుల అంబేద్కర్ను పరామర్శించి,ఆరోగ్య విషయాలను తెలుసుకున్నారు.మండల కేంద్రానికి చెందిన గ్రామపంచాయతీ సిబ్బంది కొండ సైదులు తండ్రి కొండ సాయిలు మృతి చెందటంతో వారి కుటుంబ సభ్యులను పరామర్శించి,ప్రగాఢ సానుభూతి తెలిపి కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సత్యపాల్రెడ్డి,మండల యూత్ అద్యక్షులు మద్ది రాజేష్,మండల నాయకులు పులి వెంకన్న,ఆకుతోట సతీష్,కుమ్మరికుంట్ల మౌనేందర్,వెన్నం క్రాంతి,మల్లేష్,రవి పాల్గొన్నారు.



## తొర్రూరు వార్త

## సీజనల్ వ్యాధులపై అవగాహన

*నడిగూడెం, ఆగష్టు 10 ప్రభాతవార్త;*

వర్షాలు కురుస్తుండడంతో మండలంలోని వివిధ గ్రామాలలో త్రిపురవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది సీజనల్ వ్యాధులపై అవగాహన కలిగిస్తున్నారు. పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచిస్తున్నారు. విద్యాసంస్థల్లో, రెసిడెన్షియల్ పాఠశాలల్లో సమావేశాలు నిర్వహించి ఉపాధ్యాయులకు, విద్యార్థులకు పలు సూచనలు ఇస్తున్నారు. ఆరోగ్య విషయంలో జాగ్రత్త తీసుకోవాలని సీజనల్ వ్యాధులు ప్రబలుతున్నందున నివారణ చర్యలను వివరించారు. మురుగునీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని గుంటలో నీరు ఉంటే తొలగించి పరిసరాలను శుభ్రపరుచుకోవాలని సూచిస్తున్నారు. దోమలు వ్యాప్తి చెందకుండా చూసుకోవాలని దోమ కాటుకు జ్వరాలు వచ్చే అవకాశం ఉన్నందున జాగ్రత్త పడాలని వైద్యాధికారులు, సిబ్బంది పేర్కొన్నారు. గ్రామాల్లో వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నారు. శిబిరాల ద్వారా పలు సూచనలు సలహాలు ఇస్తున్నారు. మురుగు కాలువల్లో బ్లీచింగ్ పౌడర్ చల్లే విధంగా గ్రామపంచాయతీ సిబ్బందిని ఆదేశించారు. ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు మురుగునీరు నిల్వ ఉండకుండా చర్యలు చేపట్టారు. వర్షాలకు బావుల్లో, బోర్లలో కొత్తనీరు చేరడంతో బ్లీచింగ్ పౌడర్ చల్లుతున్నారు. అదేవిధంగా గ్రామాల్లో మంచినీటి ట్యాంకుల్లో కూడా బ్లీచింగ్ పౌడర్ చల్లి నీరు కలుషితం కాకుండా చర్యలు తీసుకుంటున్నారు. సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పిస్తూ ప్రజలను చైతన్య పరుస్తున్నారు.

## దరఖాస్తులు చేసుకోవాలి

*నడిగూడెం, ఆగష్టు 10, ప్రభాతవార్త:*

కొత్తగా పట్టాదా రు పాసుపుస్తకాలు పొంది నేటి వరకు రైతు బీమాకు దరఖాస్తు చేసుకొని రైతులు ఈనెల 13 లోపు దరఖాస్తులు అందజేయాలని మండల వ్యవసాయ శాఖ అధికారి రాయపు దేవప్రసాద్ తెలిపారు. మండలంలో కొత్తగా పట్టాదార్ పాస్ పుస్తకాలను పొందిన రైతులు దరఖాస్తులు చేసుకోవచ్చన్నారు. పాస్ పుస్తకం, ఆధార్ కార్డు, నామిని ఆధార్ కార్డు, జిరాక్సులతో గ్రామ విస్తరణ అధికారులను సంప్రదించాలన్నారు. 1966 నుంచి 2007 మధ్యలో జన్మించిన రైతులు రైతు బీమాకు అర్హులని తెలిపారు.

## నేటి నుంచి నులిపురుగుల నివారణ మాత్రలు పంపిణీ

*నడిగూడెం, ఆగష్టు 10, ప్రభాతవార్త:*

నేటి నుంచి మండలంలో నులిపురుగుల నివారణ మాత్రలను పంపిణీ చేసేందుకు త్రిపురవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది చర్యలు చేపట్టింది. ఈ మేరకు ఏర్పాట్లు సిద్ధం చేశారు. ఒకటి నుంచి 19 సంవత్సరాలు వయసు కలిగిన వారందరికీ ఈ మాత్రలను పంపిణీ చేయనున్నారు. రాష్ట్రంలోని అన్ని అంగన్వాడి కేంద్రాలలో, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు కాలేజీల్లో మాత్రలను పంపిణీ చేస్తారు. చిన్నారుల పేగుల్లో ఉండే నులిపురుగులను నివారించి రక్తహీనతను అధిగమించేందుకు రోగనిరోధక శక్తి పెంపొందించేందుకు ఈ మాత్రలు ఉపయోగపడతాయి. ఇప్పటికే మండలంలోని పలు విద్యాసంస్థల్లో త్రిపురవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది సమావేశాలు నిర్వహించి నులిపురుగుల నివారణ పై అవగాహన కల్పించారు. విద్యార్థులను చైతన్యపరిచారు. నేడు మాత్రలు పంపిణీ చేయనున్నారు.

## బీమాకు దరఖాస్తు చేసుకోవాలి

*మునగాల ఆగష్టు 10 ప్రభాతవార్త*

రైతు బీమా పథకానికి ఈ నెల 13 లోగా దరఖాస్తు చేసుకోవాలని ఏవో బి రాజు తెలిపారు. జూన్ 5 లోపు కొత్త పాస్ పుస్తకం పొందినవారు. 18 నుంచి 59 సంవత్సరాలలోపు వయసు కలిగిన వారు దరఖాస్తు చేసుకోవాలన్నారు. దరఖాస్తు ఫామ్, దరఖాస్తు దారుని ఆధార్, నామిని ఆధార్, పాస్ పుస్తకం జిరాక్స్ రైతు వేదిక కార్యాలయంలో అందించాలన్నారు. ఈ అవకాశాన్ని కొత్త పాస్ పుస్తకం పొందిన రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# విద్య ద్వారా నిరక్షరాస్యతను అంతం చేయాలి

## మంత్రి సీతక్క.





**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,** తాడ్వాయి మండలం మండలతోగులో నూతనంగా నిర్మించిన పాఠశాలను ఆదివారం రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా,మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.,అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి ,గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణిలతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ గుత్తికోయ గూడాలలో చిన్నారులకు విద్య అందించాలని ప్రభుత్వ పాఠశాలలు మౌలిక సదు పాయాల కల్పనకు ప్రభుత్వం ఆలోచిస్తుందని,ఈ ప్రాంతం అభయారణ్యంలో ఉండడం ద్వారా అనుమతులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని, ఈ క్రమంలో ఈ ప్రాంతంలోని పిల్లలకు విద్యను అందించాలనే సంకల్పంతో పీపుల్ హెల్పింగ్ సెంటర్ ఎన్జిఓ సంతోష్ 2020 కరోనా నుంచి ఈ ప్రాంతంలో మాతో కలిసి సేవలను అందిస్తున్నాడని,చక్రవర్తి హాస్పిటల్ యాజమాన్యం గతం సంవత్సరంలో తక్కలపాడులో స్కూల్ నిర్మించారని,ఈ రోజు ఇక్కడ ప్రారంభించు కోవడం సంతోషంగా ఉందని,సహకరించడం చాలా అభినందనీయమని పేర్కొన్నారు.విద్య అందరి ప్రాథమిక హక్కు అని,గిరిజన ప్రాంతాలలో స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో మౌలిక వసతులు కల్పిస్తూ, విద్యను అందించడం జరుగుతుందని అన్నారు.అనంతరం విద్యార్థులతో కలిసి మంత్రి, కలెక్టర్ భోజనం చేశారు.ఈ కార్యక్రమంలో డిఎస్పి రవిందర్,చక్రవర్తి హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డా. తరుణ్ రెడ్డి, మండల అధికారులు,ఎన్జిఓ సంతోష్, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలకే ప్రాధాన్యత

### ఘణనీయంగా పెరుగుతున్న ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు

### ప్రభుత్వ పాఠశాలల వైపు మొగ్గు చూపుతున్న తల్లిదండ్రులు



**గోవిందరావుపేట ప్రభాతవార్త** చల్వాయి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలకే విద్యార్థిని,విద్యార్థుల తల్లిదండ్రులు మొగ్గు చూపుతున్నారని, విద్యాస్థాయిని ప్రతిబింబించేలా ఈ ఏడాది ప్రభుత్వ పాఠశాలలో కొత్త గా చేరిన విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరిగిందని ప్రధానోపాధ్యాయులు హట్కర్ సమ్మయ్య అన్నారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ, ప్రాథమిక పాఠశాలలో 60 మంది విద్యార్థులు కొత్తగా అడ్మిషన్ తీసుకున్నారని, ఈ పాఠశా లలో మొత్తం విద్యార్థిని, విద్యార్థుల సంఖ్య (140) చేరిందని, ప్రాథమిక పాఠశాల చల్వాయి కృతిమ మేధాసాంకేతిక విద్య(ఏ. వన్.) అందించడం జరుగుతుంది .ప్రస్తుతం ములుగు జిల్లాలో ఐదు పాఠశాలలు మాత్రమే అందుబాటులో ఉందని, ఈ సంవత్సరం మన పాఠశాలలో కలెక్టర్ ఆధ్వర్యంలో ప్రారంభం చేయబడింది . నిష్ణాతులైన ఉపాధ్యాయులచే ప్రత్యేక శ్రద్ధతో బోధన ప్రాథమిక పాఠశాలలో జరుగుచున్నది నాణ్యత మైన బోధన వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక శ్రద్ధతో కృత్యాదార బోధన జరుగుతున్నది. దిశా ఎడ్యుకేషన్ సొసైటీ చెన్నై వారి సహకారంతో ప్రత్యేక ఇంగ్లీష్ లెర్న్ టు రీడ్ ప్రోగ్రాం జరుగుచున్నది .మా పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రుల మాపై నమ్మకాలతో విద్యార్థులు ఇంకా నూతన అడ్మిషన్ జరుగు తున్నది జరుగుతున్నాయని పాఠశాల ప్రధానోపాధ్యాయులు హట్కర్ సమ్మయ్య అన్నారు. .రేండ్ల ప్రవల్లిక ఎం. పి. పి. ఎస్. వెంగళరావుపేట వెంకటా పురం మండలం. ఎస్. జి.టి. టీచరుగా పనిచేస్తున్నారు . వారి భర్త పోలీస్ డిపార్ట్మెంట్ లో పనిచేస్తున్నారు . ఇద్దరు ప్రభుత్వ ఉద్యోగులు వారి పిల్లల్ని చల్వాయి ప్రాథమిక పాఠశాల చేర్పించారని, ప్రభుత్వ పాఠశాలలో చదివించడం అభినందనీయమని ప్రధానోపాధ్యాయులు సమ్మయ్య అన్నారు. ఈ కార్యక్రమంలోఉపాధ్యాయ బృందం వాసుదేవరెడ్డి , మాధవి లత, సంజీవరాణి , వీరబోయిన పావని ,కే .సరిత పాల్గొన్నారు .

# మేడారం పనులను గాలికొదిలిన అధికారులు,,?

### మంజూరైన ఏపనికూడ సగమే చేయడం,,

### సమీక్షలతోనె కాలయాపన కార్యరూపం లేదనే ఆరోపన,

### గందరగోలంగా గద్దెల అభివృ ద్ధి పనులు కాగితాలపైనే,,



**మేడారం ప్రభాతవార్త ఆగస్టు 10)** ఆసికా ఖండంలోనే అదిపెద్దదిగా మేడారం పేరుగాంచింది, కాని అధికారులు మాత్రం చేపట్టేపనులను కార్యరూపంలోకి తేలేక పోతున్నారనె ఆరోపనలు వస్తున్నాయి. వచ్చె ఏడాది జనవరిలో మహ జాతర నిర్వహన అని ఆరునెలల ముందే తేదీలు వెల్లడించిన విషయం తెల్సిందే. కాని ప్రభుత్యం కూడా ఈసారిజాతరకు శాశ్వతపనులు చేపట్టాలని చర్యలు చేపట్టింది. మహజాతర సమీపిస్తుంది. భక్తులరద్దీపెరుగుతుంది. ఆదివారం అయితె భక్తులు పోటెత్తిపోయారు. తాగునీరు, పారిశుద్యపనులు చేపట్టక పోవడం నిర్లక్షానికి నిదర్సనంగా ఉందంటున్నారు. ఇదిలా ఉండగా క్యూలైన్ పైరేకుల ఏర్పాటు ఒకవైపున పూర్తయినాయి పునాదుల్లో మట్టిపోయలేదు, కాంక్రీట్ కూడచేయలేదు. కళ్యాణమండపం పైపున చేపట్టే క్యూలైన్లపైన రేకులు వేసెపనులు ఇంకాప్రారంభమె కాలేదు. రూ 3,కోట్ల 8 లక్షల రూపాయలను ప్రభుత్వం మంజూరిచేశారు, మరొక కొత్తరూపంలోకి గద్దెల అభివృద్ధి పనులు తెరపైకి వచ్చింది, ఇప్పటికి రెండుదపాలుగా సమీక్షలు జరిపారు అధికారులు కార్యరూపానికి తేలేదు. గాలికివదిలేసినట్లుగా ఉందంటున్నారు. ఇంగ్లీష్ మీడియం పాఠశాలవెనుక నుంచి చేపట్టె వనంరోడ్డుకు నిదులు కూడమంజూరిచేశారు. ఎప్పడొ పూర్తికావలసి ఉంది కాని ఎవరినిర్లక్షమో రోడ్డుపనులు గాలిలో ఊగిసలాడుతున్నాయి. గద్దెల అభివృద్దికూడ గాలిలొ దీపంవలెనె అయినట్లుం దంటున్నారు, కాగితాలపైనె లేక్కలు అవుతున్నయనెది జగమెరిగిన సత్యంగా మిగిలింది. ఇప్పటికైనా పనులు కార్యరూపంలోకి వచ్చేనా? అనేది ప్రశ్నార్దకంగా మిగిలింది, ఏశాఖ అదికారులుగాని జాతర మూడురోజులు ఉందనగానె పనులు తు ,తూ మంత్రంగా చేసిచేతులు దులుపుకోవడం పరిపాటుగా మారిందనె ఆరోపనలు వెలువెత్తు తున్నాయి. ఇప్పుడుకూడ అదేవిదంగా ఉన్నారని విమర్సలు వస్తున్నాయి.

# పుస్తకావిష్కరణలో పాల్గొన్న చత్రపతి

**చొప్పదండి ప్రభాతవార్త,**

చొప్పదండి పట్టణానికి చెందిన ప్రముఖ సినిమా పాటల రచయిత పుస్తక రచయిత తెలుగు భాష పండిత సంక్షేమ సంఘం రాష్ట్ర ఉప అధ్యక్షులు తాళ్ల పెళ్లి చత్రపతి శ్రీనివాస్ హైదరాబాదులో నిర్వహించిన సింధూర్ ఆపరేషన్ పుస్తకావిష్కరణలు పాల్గొని తన భావనలను వినిపించారు. ఈ మేరకు పి వీ సాహిత్య పీఠం శరత్ సాహితి కల సాహితిఆధ్వర్యంలో సంయుక్తంగా నిర్వహించిన పుస్తకావిష్కరణలో ఆయన పాల్గొని మాట్లాడారు డాక్టర్ సబ్బాని లక్ష్మీనారాయణ సంపాదకత్వంలో వెలువడిన ఆపరేషన్ సింధూర్ కవిత సంకలనం ఆవిష్కరణ చేసి కవితల గొప్పతనాన్ని చాటి చెప్పారు




# నేడు ఆయిల్ ఫాం పరిశ్రమకు శంకుస్థాపన

**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,**

రాష్ట్ర వ్యవసాయం, మార్కెటింగ్ , సహకారం, చేనేతలు, వస్త్రాలు శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, గ్రామీణ నీటి సరఫరా మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క ఆయిల్ పామ్ పరిశ్రమ నిర్మాణ పనులకు సోమవారం శంకుస్థాపన చేయనున్నారు. ఉన్నత అధికారులతో సమీక్ష సమావేశం సందర్భంగా, జిల్లా కలెక్టరేట్లో నేడు నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లుజిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.వచ్చే సోమవారం యథావిధిగా జిల్లా కలెక్టరేట్ లో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు కలెక్టర్ ఆ ప్రకటనలో వెల్లడించారు.

# పసర లో సెంట్రల్ లైటింగ్ ఉన్న విద్యుత్ వెలుగులు సున్నా.

### బిఆర్ఎస్ జిల్లా నాయకులు భూక్య జంపన్న




**గోవిందరావుపేట ప్రభాతవార్త** పసర 163 వ జాతీయ రహదారి, గత మూడు నెలలుగా పసర చౌరస్తా నుంచి చీకటి పడితే చాలు నిరక్ష్యపు, చీకటి రాజ్యమేలుతుందని,గత కొన్ని నెలల క్రితం నూతనంగ సెంట్రల్ లైటింగ్ ను,పసర పి.ఎస్.ఆర్. గార్డెన్స్ పరిధి వరకు ఏర్పాటు చేశారని, ప్రజా ప్రభుత్వం ప్రజా పాలన రైతన్నల పార్టీ అంటేనే కాంగ్రెస్ పార్టీని చెప్పే నేతలు రాత్రివేళ గ్రామం లో పాదచార్యులు వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, బి ఆర్ ఎస్ జిల్లా నాయకులు భూక్య జంపన్న తెలిపారు. ఆదివారంమీడియాతో జంపన్న మాట్లాడుతూ మంత్రి సీతక్క నిత్యం ఇదే రహదారిలో ప్రయాణిస్తున్నప్పటికీ పట్టించు కోవడం లేదని గ్రామస్తులు తెలుపుతున్నారు. కనీసం ప్రజల ప్రాణాలు, భద్రత పణంగా ఉన్నా అధికారులు పట్టించుకోవడం లేదు. ఇది క్షమించ రాని నిరక్ష్యం" అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.రోడ్లపై చీకటి కారణంగా ప్రమాదాలు, దొంగతనాల భయం పెరిగిందని జంపన్న తెలిపారు.వెంటనే సెంటర్ లైటింగ్ పునరుద్ధరించాలి. లేకపోతే ప్రజలతో కలిసి రోడ్డెక్కుతాం.. ఉద్యమం తప్పదు" అని హెచ్చరించారు. ప్రజల సమస్యలపై ఎప్పటికప్పుడు కళ్ళు మూసుకునే అధికారులను సైతం ఆయన తీవ్రంగా ధ్వజమెత్తారు.

# చట్టసభల్లో బీసీ లకు సరైన ప్రాతినిధ్యం కల్పించాలి

### ఓబీసీ పోరుబాట పుస్తక సమీక్ష లో వక్తలు



**చొప్పదండి: ప్రభాత వార్త,** సీఎం బీసీ లకు జనాభా ప్రాతిపదికన చట్ట సభల్లో సరైన ప్రాతినిధ్యం కల్పించాలనీ పలువురు వక్తలు కోరారు. చొప్పదండి పట్టణంలోని గీర్వాణి ఉపాధ్యాయ శిక్షణ కళాశాలలో నిర్వహించిన సమావేశం లో పాల్గొని మాట్లాడారు.. బీసీ లు అందరూ ఐకమత్యం తో కలిసి మెలసి ఉండి రాజ్యాధికారం సాధించాలని కోరారు. ఓబీసీ ల ఐక్యత కోసమే సీనియర్ ఐఏఎస్ అధికారి పరికిపండ్ల నరహరి ఓబీసీ పోరుబాట అనే పుస్తకాన్ని రాశారని అన్నారు. ఓబీసీ లు అన్ని రంగాల్లో రాణించాలని ఇందుకు ప్రతి ఒక్కరూ సమాయత్తం కావాలని సూచిం చారు. అనంతరం ఓబీసీ ల పోరుబాట పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీలు చిలుక రవీందర్, వాసల రమేష్, తౌటు మురళీ, మాజీ జడ్పీటీసీ సభ్యులు సాంబయ్య, మాజీ ఎంపీటీసీ సభ్యుడు ఎలిగేటి తిరుపతి, నాయకులు మునిగల సుధాకర్, ఎన్నం మనోహర్, నాగభూషణం, రాజేశం, కృష్ణ పాల్గొన్నారు

## మూసి వాగును పరిశీలించిన ఆర్డిఓ కృష్ణారెడ్డి

బీబీనగర్, ఆగస్టు 10 (ప్రభాతవార్త):

వరుసగా కురుస్తున్న భారీ వర్షాలకు వరదల కారణంగా భువనగిరి డివిజన్ పరిధిలో అధికారులు అందుబాటులో ఉండాలని భువనగిరి రెవెన్యూ డివిజనల్ అధికారి కృష్ణారెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలోని బీబీనగర్ పోచంపల్లి వెళ్లే దారిలో రుద్రవెల్లి గ్రామ పరిధిలోగల మూసి వాగు వంతెన పై నుండి ఉధృతంగా ప్రవహించింది. ఆదివారం ఆర్డిఓ కృష్ణారెడ్డి ఉధృతంగా ప్రవహిస్తున్న వాగును పరిశీలించారు. వాగు పైపుల్లో ఇరుక్కున్న గుర్రపు డెక్క, చెత్త చెదారంను సిబ్బందితో తొలగించారు. ఈ సందర్భంగా కృష్ణారెడ్డి మాట్లాడుతూ రెండు మూడు రోజుల నుండి కురుస్తున్న భారీ వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. భారీ వర్షాలకు మట్టి గోడలతో ఉన్న ఇల్లు కూలే పరిస్థితి ఉంటుంది కాబట్టి ప్రజల అప్రమత్తంగా



ఉండాలని అన్నారు. భువనగిరి రెవెన్యూ డివిజన్ పరిధిలోని 12 తహసిల్దార్లు తమ సిబ్బందితో అందుబాటులో ఉండాలని అన్నారు. మండలాల పరిధిలో ఉన్న వాగులు, బ్రిడ్జిలపై ప్రమాద హెచ్చరిక బోర్డులు, బారికేడ్లు, సిబ్బందిని ఏర్పాటు చేయాలన్నారు.

## బోనమెత్తిన పల్లెలు

బీబీనగర్, ఆగస్టు10 (ప్రభాతవార్త):

డప్పు చప్పుళ్ళ మోతలు.. పోతరాజుల విన్యాసాలు.. శివశక్తుల పూనకాలు.. చిన్నారు కేరింతల మధ్య.. మట్టి కుండల్లో నైవేద్యాలు నెత్తిన పెట్టుకొని ఊరేగింపుగా అమ్మవారి ఆలయాలకు తరలివచ్చిన మహిళలతో బీబీనగర్ పరవశించింది. మండల కేంద్రంతో పాటు వెంకిర్యాల, భట్టు గూడెం, పాల్వాయిగూడెం, జంపల్లి, గుర్రాల దండి, గూడూరు, రహీమ్ ఖాన్ గూడా గ్రామ గ్రామాన బోనాల పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. అమ్మవార్లకు కోళ్లు, పొట్టేళ్లు బలిఇచ్చి నైవేద్యాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. వర్షాలు సమృద్ధిగా కురవాలని, పాడిపంటలు బాగా పండాలని, పిల్లా పాపలు సుఖసంతోషాలతో ఉండాలని మొక్కుకున్నారు. ఈ



క్రమంలోనే పలు ప్రధాన ఆలయాలకు నాయకులు చేరుకుని ప్రజలతో కలిసి వేడుకలు జరుపుకున్నారు. సాయంత్రం వివిధ సంఘాల ఆధ్వర్యంలో తొట్టెల ఊరేగింపు కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు

## భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి జన్మదిన వేడుకలు

వలిగొండఆగస్టు 10 (ప్రభాతవార్త):



భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి జన్మదిన వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో బీఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో స్థానిక ప్రధాన కూడలి లో పైళ్ల శేఖర్ రెడ్డి జన్మదిన వేడుకలను నిర్వహించారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తుమ్మల వెంకటరెడ్డి, పల్సం రాజు, పబ్బు వెంకటరమణ, పబ్బు స్వామి, కల్లెం మారయ్య, పోలేపాక సత్యనారాయణ, ఐటి పాముల సత్యనారాయణ, కొండూరు వెంకటేశం, కాసుల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పోచమ్మ తల్లి బోనాలు

బొమ్మలరామారం ఆగస్టు 10 (ప్రభాతవార్త :



యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం మండల కేంద్రంలో ఘనంగా పోచమ్మ తల్లి గ్రామదేవతల బోనాల పండుగను చైర్మన్ పండుగ రాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ప్రతి ఇంటి నుండి గ్రామ దేవతలకు బోనం సమర్పించారు గ్రామంలోని యువకులు అమ్మవార్లకు తొట్టెలను ఊరేగింపుగా తీసుకెళ్లి అమ్మవారికి కట్టి మొక్కులు తీర్చుకున్నారు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా స్థానిక ఎస్సై బుగ్గ శ్రీశైలం ఆధ్వర్యంలో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు......

## ఘనంగా మాజీ ఎమ్మెల్యే పైళ్ళ జన్మదిన వేడుకలు

భువనగిరి రూరల్ ఆగస్టు 10 (ప్రభాతవార్త



:ప్రజా సేవకుడు, నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా ఆదివారం పట్టణం లోని స్వయంభు గణపతి దేవాలయంలో పూజా కార్యక్రమాలు నిర్వహించి, జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో బ్రేడ్, పండ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం బాబు జగ్జీవన్ రావు చౌరస్తాలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేసి రక్తదానం చేశారు. అనంతరం కేక్ కట్ చేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ రాష్ట్ర కార్పోరేషన్ చైర్మన్ దూదిమెట్ల బాలరాజు ,మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జడల అమరేందర్ గౌడ్, మాజీ జిల్లా రైతు సమన్వయ సమితి కన్వీనర్ కొలుపుల అమరేందర్, మున్సిపల్ మాజీ చైర్మన్ ఎన్నబోయిన ఆంజనేయులు, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు ఏవి కిరణ్ కుమార్, మండల పార్టీ అధ్యక్షులు జనగాం పాండు, పట్టణ ప్రధాన కార్యదర్శి రచ్చ శ్రీనివాస్ రెడ్డి,మాజీ జడ్పిటిసి బీరు మల్లయ్య, మున్సిపల్ కౌన్సిలర్లు ఖాజా అజీముద్దీన్, నాయకులు ఇట్టబోయిన గోపాల్,ఎడ్ల సత్తి రెడ్డి, సురపల్లి రమేష్ , కంచి మల్లయ్య , కుశంగల రాజు, కడారి వినోద్, బల్లుగి మధుసూదన్ రెడ్డి, రాఘవేందర్ రెడ్డి, తుమ్మల పాండు , ఏక్బాల్ చౌదరి, తాడూరు బిక్షపతి, పుట్ట వీరేష్, డా "ర్యాకల శ్రీనివాస్, కాలేరు లక్ష్మణ్, ఖాజం, నర్సింగరావు, ఇస్మాయిల్, ముజీబ్, సుభాష్, శివ,నాగు, సూరజ్ తదితరులు పాల్గొన్నారు.

## గుర్రాలదండిలో బోనాల వేడుకల్లో పాల్గొన్న శ్యామ్ గౌడ్

బీబీనగర్, ఆగస్టు 10 (ప్రభాతవార్త):



మండలంలోని గుర్రాల దండి గ్రామంలో ఆదివారం బోనాల వేడుకలను ఘనంగా నిర్వహించారు. సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పొట్టోల్ల శ్యామ్ గౌడ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో పిఎసిఎస్ వైస్ చైర్మన్ గడ్డం బాలకృష్ణ గౌడ్, గోపి నాయక్, నరసింహ్మ, లింగ నాయక్, కుమార్, మేకల గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ కాలనీ బోనాల వేడుకలు



బీబీనగర్, ఆగస్టు 10 (ప్రభాతవార్త):

మండల పరిధిలోని ఇందిరమ్మ కాలనీలో పోచమ్మ బోనాల వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి అమ్మవారికి తలంబ్రాలు, పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు పంజాల పెంటయ్య గౌడ్,మాజీ ఉప సర్పంచ్ అక్బర్,మాజీ ఎంపీటీసీ నరేందర్ రెడ్డి,ఇందిరమ్మ కాలనీ అధ్యక్షులు పిట్టల శ్రీనివాస్,పొట్ట వెంకటేష్,మీసాల మధు,పొట్ట సత్యనారాయణ, వల్లపు నరసింహ్మ, లక్ష్మణ్,రాము యూత్ కాంగ్రెస్ నాయకులు పెంచికల శ్రీకాంత,మంగ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## సంజీవయ్య కాలనీలో బోనాల వేడుకలు

బీబీనగర్, ఆగస్టు 10 (ప్రభాతవార్త):



మండల కేంద్రంలోని సంజీవయ్య కాలనీలో బోనాల వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ గోలి నరేందర్ రెడ్డి, మండల మాజీ కోఆప్షన్ సభ్యులు ఎండి అక్బర్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పంజాల పెంటయ్య గౌడ్, ఉప్పలాంచి శ్రీకాంత్, మంగ అశోక్, సంఘం అధ్యక్షులు పొట్ట నరసింహ్మ, పొట్ట వెంకటేశ్వర్లు, పొట్ట నవీన్ కుమార్, పొట్ట పక్కీర పొట్ట మహేష్, పొట్ట వెంకటేష్, మీసాల మధు, పొట్ట ఎల్ల స్వామి, తిక్క నరేష్, పొట్ట భాస్కర్, పొట్ట రాజు తదితరులు పాల్గొన్నారు.

## పల్లెర్లలో వనభోజనాలు

ఆత్మకూరు(ఎం), ఆగస్టు 10 (ప్రభాతవార్త):



మండలంలోని పల్లెర్ల గ్రామంలో వనభోజనాలు కార్యక్రమాన్ని ఆదివారం నిర్వ హించారు. గ్రామంలో అందరు ఐకమత్యంగా ఈ వనభోజనాలకు వెళ్లారు. అందరు ఊరి బయట చెట్లకింద భోజనాలు చేసుకుని ఆటలు పాటలతో సరదాగా గడిపారు. సాయంత్రం ఇళ్లకు చేరుకున్నారు. ఏటా ఒకసారి గ్రామ దేవతలకు పూజలు చేసి ఇలా వనభోజనాలకు వెళ్తామని, ఇలా చేస్తే గ్రామంలో పాడిపంటలు బాగా పండి అందరమూ సుఖ సంతోషాలతో ఉంటామని ఆ గ్రామస్తులు తెలిపారు. వనభోజనాలకు వెళ్లిన గ్రామస్తులు ఎడ్ల సాయిబాబా, అనిత, కొమ్ము రమేష్, అనిత, కొమ్ము మచ్చ గిరి, అనిత, కొమ్ము రాజు, సుచరిత తదితరులు పాల్గొన్నారు.




# మూల మలుపుల్లో ఆటంకాలెన్నో

## ఇదీ నా అడ్డా.. తోపుడు బండ్లోళ్ల జులుం

## బస్ స్టేషన్ చౌరస్తా సెంటర్ దుస్థితి

( పరకాల ప్రభాత వార్త )




అది పరకాల బస్ స్టేషన్ చౌరస్తా సెంటర్. నాలుగు ప్రధాన రహదారులకు కేంద్ర బిందువు. ఆ ప్రాంతంలో బస్ స్టేషన్ కూడా ఉంది. ఆ నాలుగు రహదారుల్లో మూడు ప్రధాన రహదారులను 100 ఫీట్ల రోడ్లు గా విస్తరించారు. అయినా 100 ఫీట్ల రోడ్డేమో గానీ హరి సింగిల్ రోడ్డు కన్నా ఆక్రమణకు గురయ్యాయి. అడ్డగోలుగా తోపుడు బండ్లు ఆ మూడు ప్రధాన రహదారుల్లో తమ అడ్డాలంటూ లక్షలాది రూపాయల వ్యాపారం చేస్తున్న వారి ముందు పెట్టుకుని ఇటు రహదారిని, అటు వ్యాపారులను పట్టి పీడిస్తున్నారు. ఇక్కడ అధికారులు ఉన్నా లేనట్లే అన్న చందంగా వేతనాలకే పరిమితం అయినారు. రహదారుల శాఖ, పురపాలక శాఖ, పోలీస్ శాఖలు వేతనాలు తీసుకుంటున్నారంటే ప్రభుత్వం దృష్టిలో ఉన్నట్లే లెక్క. పరకాల నియోజకవర్గ కేంద్రానికి నాలుగు జంక్షన్లు మంజూరు కాగా, వాటిలో మూడు పూర్తి నిర్మాణం చేశారు. నాలుగవది బస్ స్టేషన్ చౌరస్తా సెంటర్ వద్ద జంక్షన్ నిర్మించాల్సి ఉండగా ఎన్నికల గ్రహణం వచ్చింది. ప్రభుత్వం మారింది. పరకాలకు దరిద్రంగా మారింది. దాంతో చౌరస్తా సెంటర్ వద్ద గల రహదారుల మూల మలుపులో ఆటంకాలు ఎన్నో జనాలను ఇబ్బందులకు గురి చేస్తున్న నివారణ చర్యలు శూన్యం. పడమర వైపున హుజురాబాద్ రహదారి. సెంటర్ మూలమలుపు నుంచి రహదారి వెంట, తూర్పు వైపున రహదారిలో పరకాల భూపాలపల్లి రోడ్డు ఇక్కడ కూడా ఆటంకాలెన్నో. దక్షిణం వైపున అంబాల హన్మకొండ రహదారి ఇది కూడా మూల మలుపు నుంచి రహదారి వెంట అన్ని ఆటంకాలే. అంత తోపుడు బండ్ల మయం. ఉత్తరం వైపున పట్టణ ప్రధాన సీఎస్ఐ రహదారి ఉంటుంది. ఇది ఆవారా గాళ్లకు, వైట్ కాలర్ లకు, రౌడీ షీటర్ లకు అడ్డా. ఆ మూల మలుపు వద్ద ఉన్న హోటళ్లు, షాపుల ముందు ద్విచక్ర వాహనాలు నిలిపి గంటల తరబడి వదిలేస్తారు. కొందరైతే ఇదీ నా అడ్డా అన్న తరహాలో దౌర్జన్య కరంగా నడిరోడ్డు మీదనే వాహనాలు నిలిపిబతాఖానీ కొడుతుంటారు. అక్కడ ట్రాఫిక్ జామ్ అయిన హరన్ మోతా మోగిస్తున్నా జాన్ తానై అన్న తరహాలో జులుం చెలాయిస్తారు. కాగా బస్ స్టేషన్ చౌరస్తా సెంటర్ వద్ద మూల మలుపుల చెంత ట్రాఫిక్ పోలీస్ ఉంటే తప్ప రద్దీని నివారించలేరన్నది సాక్షాత్కరిస్తుందని పలువురు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. ఎందుకంటే అంబులెన్స్ వచ్చినా, స్కూల్ పిల్లల వాహనాలు వచ్చినా అడ్డుగా ఉన్న వాహనాలను మాత్రం తొలగించరు. కొందరైతే ఇతర గ్రామాలకు వెళ్లే ఉద్యోగులు, ప్రైవేటు ఉద్యోగులు ఉదయాన్నే రోడ్డు పక్కన వాహనాలు నిలిపి, సాయంత్రం వచ్చి తీసుకుపోవడం గమనార్హం. ఖాళీ జాగా కనిపిస్తే చాలు అదే వారికి పార్కింగ్. ఈ దురాహంకార పద్ధతిని మార్చేదెవరూ? ఎవరూ రావాలి ! అని జనం ప్రశ్నిస్తున్నారు.

# మరుగున పడిన దామెర చెరువు సుందరీకరణ

## కబ్జా కోరల్లో చెరువు

( పరకాల ప్రభాత వార్త )

పరకాల పట్టణ నడిబొడ్డున ఉన్న దామెర చెరువు సుందరీకరణ మరుగున పడింది. దీంతో శిఖం భూమిలో నుంచి రహదారి వేశారు. రోడ్డు వేయడంతో ఆ ప్రాంతంలో ఉన్న సుమారు ఆరున్నర ఎకరాల దోభీ ఘాట్ ఔట్ అయిపోయింది. ఒకప్పుడు వెల్లంపల్లి రహదారి వరకు విస్తరించి ఉన్న దామెర చెరువు శిఖం క్రమేణా పట్టా భూముల పేరు మటుమాయమైపోయింది. దామెర చెరువుకు ఉన్న ఐదు తూముల నాలాలు రూపు 'ులేకుండా పోయి భవనాలు వెలిశాయి. ఇదంతా అధికార ప్రమేయం తోనే జరిగిందనేది ఆ ప్రాంత వాసులు, రైతులు తీవ్రంగా ఆరోపిస్తున్నారు. దామెర చెరువు దిగువన ఉన్న ఆయకట్టు దారులు పత్తిలాంటి వాణిజ్య పంటతో పాటు వరి పండిస్తుంటారు. దామెర చెరువు తూమునాలాల ద్వారా సాగునీరు చేరాల్సి ఉంటుంది. అయితే నాలాలు మాయం కావడంతో సాగుభూములు బీడు భూములయినాయి. ప్రస్తుతం తుమ్మ చెట్లతో కంచెలుగా మారిపోతున్నాయి. అందులో అనేక అసాంఘిక కార్యకలాపాలు కొనసాగుతుండడం గమనార్హం. దాంతో దిగువ ప్రాంత రైతులు సేద్యం చేయలేకపోతున్నారు. ఈ క్రమంలో తమ భూములను నివాస స్థలాలుగా విక్రయించడానికి సిద్ధమవుతున్నట్లు సమాచారం. ఇదిలా ఉండగా దామెర చెరువును తొలుత వాటర్ స్టోరేజీ గా మార్చారు. అందులో ఎస్సారెస్పి కాలువ ద్వారా నీటిని నింపారు. ఇది భూగర్భ జలాల వృద్ధికి అని నిర్ణయించారు. మారుతున్న ప్రభుత్వాలతో దామెర చెరువును మినీ ట్యాంక్ బండ్ గా మార్చాలని సుందరీకరణ పనులు చేపట్టారు. కట్టపై ఫార్మేషన్ రోడ్డు వేశారు. చెరువు మొదట్లో బతుకమ్మ పండుగ కోసం విగ్రహం ఏర్పాటు చేశారు. నీళ్లు ఉన్నప్పుడు చేపట్టిన సుందరీకరణ పనులు అసంపూర్తిగా మిగిలిపోవడం గమనార్హం. దామెర చెరువులో ఏర్పాటు చేసిన బోటింగ్ సిస్టం ఏర్పాటు కూడా చేశారు. అది కూడా మున్నాళ్ళ ముచ్చటేనని జనం విమర్శిస్తున్నారు. సుందరీకరణ పేరుతో దామెర చెరువు పూర్తిగా కనుమరుగయ్యే పరిస్థితులు దాపరిస్తున్నాయని జనం ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అలాగే పరకాల శివారులోని స్థలాలు గృహాలుగా వృద్ధి చెందుతున్నాయి. అటువైపు నాగారం శివారు పైడిపల్లి చెరువు సమీపం నుంచి పరకాల వైపుకు ఇండ్ల నిర్మాణాలు పెరుగుతూ వస్తున్నాయి. ఈ క్రమంలోనే దామెర చెరువు దిగువ ఆయకట్టు ప్రాంతంలోని సేద్యపు భూములు ఆవాసాలుగా మారి కాలనీగా వెలిసే అవకాశాలు మెండుగా కనిపిస్తున్నాయని అనుభవజ్ఞులు చెబుతున్నారు. కాగా మండలంలోనే పెద్ద గ్రామమైన నాగారం గ్రామం నుంచి పైడిపెల్లి విడిపోయి గ్రామ పంచాయితీగా ఆవిర్భవించింది. ఇదిలా ఉంటే త్వరలోనే రాజీపేట, సీతారాంపురం (మాదారం) గ్రామాలు పరకాల పురపాలకంలో విలీనమైనట్లుగానే నాగారం కూడా పరకాల పురపాలకంలో విలీనం అవుతుందేమోనని సందేహాలను పలువురు వ్యక్తం చేస్తున్నారు.



## మద్యం సేవించి ఆటో నడపరాదు

## ఎస్ఐ రాజ్ కుమార్

కొత్తగూడ ఆగస్టు 10 (ప్రభాత వార్త)

వాహనదారులు మద్యం సేవించి ఆటో నడపరాదని ఎస్సై రాజ్ కుమార్ సూచించారు. ఆదివారం మండల కేంద్రంలో వాహనాల తనిఖీలు చేపట్టారు. వాహనదారుల పత్రాలను తనిఖీ చేసి పత్రాలు సరిగా లేని వాహనాలక దారులకు కౌన్సెలింగ్ నిర్వహించారు. వర్షాకాలం వాహనాలు జాగ్రత్తగా నడపాలని డ్రైవర్లకు సూచించారు.



## చినుకు పడితే చిత్తడే.

## అధికారులూ పట్టించుకోండయ్యా

పరకాల ఆగస్ట్ 10 (ప్రభాత వార్త )



పరకాల పట్టణంలోని ప్రధాన రహదారుల్లోని గోతులు ఇటీవల కురిసిన వర్షాలకు ప్రమాదభరితంగా మారాయి. పరకాల హన్మకొండ రహదారుల్లోని గోతుల్లో ఇటీవల చేరిన వర్షపు నీరు చెరువులను తలపిస్తూ తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. ఇటీవల కురిసిన వర్షం కారణంగా రహదారులు అస్తవ్యస్తంగా మారాయి. సంబంధిత అధికారులు గోతుల్లోని నీళ్లు మళ్లించకపోవటం, గోతులను తాత్కాలికంగానైనా పూడ్చకపోవటంతో వాహనదారులు ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని ప్రయాణించాల్సి వస్తుంది. రోడ్లను బాగు చేసి, వర్షపు నీరు పోయేందుకు ప్రత్యేక కాల్వలు నిర్మించి పట్టణ ప్రజలకు ఇబ్బందుల్లేకుండా చూడాలని బిజెపి మహిళా మోర్చా జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి రాజా పురోహిత్ సంగీత కోరారు. వర్షం పడిన ప్రతీసారి ఇవే సమస్యలు పునరావృత్తమవుతున్నాయి. వర్షం పడ్డప్పుడు తాత్కాలికంగా సమస్యను పరిష్కరిస్తున్నారే తప్పా వాటికి శాశ్వత పరిష్కారం చూపడంలో అధికారులు విఫలమయ్యారన్నారు. మరీ ఈ సారైన మున్సిపల్ అధికారులు స్పందించి మరమ్మత్తులు చేపట్టాలని రాజా పురోహిత్ సంగీత కోరారు.

## మృతుడి కుటుంబానికి మానుకోట

## ఎంపి పరామర్శ

గూడూరు, ఆగస్టు 10, (ప్రభాతవార్త



మండలంలోని రాములుతండాకు చెందిన వ్యవసాయశాఖ ఉన్నతాధికారి, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సూనావత్ రాధ భర్త వీరునాయక్ మూడు రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందగా మహబూబాబాద్ ఎంపి పోరిక బలరాంనాయక్ ఆదివారం కుటుంబసభ్యులను పరామర్శించారు. స్థానిక నాయకులతో కలిసి రాములుతండాకు చేరుకున్న బలరాంనాయక్ తొలుత వీరునాయక్ చిత్రపటం వద్ద నివాళులర్పించారు. అనంతరం రాధను ఇతర కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట కాంగ్రెస్‌నాయకులు కత్తి స్వామి, రమేష్‌నాయక్, యాకుబ్‌పాషా, అమరేందర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

## పల్లెర్లలో వనభోజనాలు

ఆత్మకూరు(ఎం), ఆగస్టు 10 (ప్రభాతవార్త:

మండలంలోని పల్లెర్ల గ్రామంలో వనభోజనాలు కార్యక్రమాన్ని ఆదివారం నిర్వ హించారు. గ్రామంలో అందరు ఐకమత్యంగా ఈ వనభోజనాలకు వెళ్లారు. అందరు ఊరి బయట చెట్లకింద భోజనాలు చేసుకుని ఆటలు పాటలతో సరదాగా గడిపారు. సాయంత్రం ఇళ్లకు చేరుకున్నారు. ఏటా ఒకసారి గ్రామ దేవతలకు పూజలు చేసి ఇలా వనభోజనాలకు వెళ్తామని, ఇలా చేస్తే గ్రామంలో పాడిపంటలు బాగా పండి అందరమూ సుఖ సంతోషాలతో ఉంటామని ఆ గ్రామస్తులు తెలిపారు. వనభోజనాలకు వెళ్లిన గ్రామస్తులు ఎడ్ల సాయిబాబా, అనిత, కొమ్ము రమేష్, అనిత, కొమ్ము మచ్చ గిరి, అనిత, కొమ్ము రాజు, సుచరిత తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర నాలుగవ మహాసభను జయప్రదం చేయండి

## గోడ పత్రికను ఆవిష్కరించిన సిపిఐ నాయకులు

ప్రభాతవార్త ఎల్కతుర్తి



మండల కేంద్రంలో భారత కమ్యూనిస్టు పార్టీ నాలుగ వ మహాసభను విజయవంతం చేయాలని మండల కేంద్రంలో కమ్యూనిస్టు పార్టీ నాయకులు గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శి శనిగరపు రాజ్ కుమార్ మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ 100 సంవత్సరాల సుదీర్ఘ చరిత్ర కలిగిన పార్టీ అని తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో ముందు వరుసలో ఉండి పోరాడిన ఘనత సిపిఐ పార్టీ దే అన్నారు 4500 మంది ప్రాణాలను బలిదానం చేసి 3000 గ్రామాలను విముక్తి చేసి భూమిలేని నిరుపేదలకు భూములను పంచిన చరిత్ర సిపి ఐ పార్టీ ది అని అన్నారు ఈ నెల 20 21 22 తేదీల్లో మేడ్చల్ జిల్లా కుత్బుల్లాపూర్ గాజులరామారంలో 4వ మహాసభకు కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని మహాసభను విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిపిఐ హనుమకొండ జిల్లా కార్యవర్గ సభ్యులు ఊట్కూరి రాములు జిల్లా సమితి సభ్యులు కామెర వెంకటరమణ సిపిఐ ఎల్కతుర్తి మండల సహాయ కార్యదర్శి మర్రి విజయ్ సిపిఐ ఎల్కతుర్తి మండల కార్యవర్గ సభ్యులు తండముండయ్య ఆరెపల్లి చంద్రమౌళి వేముల కృష్ణకర్ ఎర్ర ప్రకాష్ తులసిరామ్ తదితరులు పాల్గొన్నారు.

# వంగ పల్లిలో దామెర నివాసికి రోడ్డు ప్రమాదం

ప్రభాత వార్త ఎల్కతుర్తి



ధామెరా గ్రామానికి చెందిన చిట్యాల కరుణాకర్ కు కమలపూర్ మండలం వంగ పల్లి హైవే రోడ్డు దగ్గర ప్రమాదవశాత్తు తలకు తీవ్రగాయాలు అయ్యాయి వివరాలకు వెళితే చిట్యాల కరుణాకర్ చుట్టాల ఇంటికి వంగ పల్లి గ్రామానికి వెళ్లి వస్తుండగా బైక్ కు టాటా ఏసి వాహనం తాకి ప్రమాదం జరిగినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు ప్రమాదంలో కరుణాకర్ కు తలకు తీవ్ర గాయాలు కాగ గ్రామస్తులు 108 సహాయముతో వర్కల్ లోని ప్రభుత్వ హస్పటల్ కు తరలించారు.

# ఇరుకు రోడ్డుతో ఇబ్బందులు

భీమదేవరపల్లి ఆగస్టు 10 ప్రభాతవార్త:

ఇరుకు రోడ్డుతో భారీ వాహనదారులు ఇబ్బందులకు గురవుతున్న వైనం ఇది... మేజర్గ్రామపంచాయతీ ముల్కనూర్ కు అనునిత్యం మండల పరిధిలోని 22 గ్రామాల ప్రజలు నిత్య అవసరాల కోసం రావడంతో నిరంతరంగా రద్దీగా ఉంటుంది. ముల్కనూర్ బస్టాండ్ నుండి తెలంగాణ రాష్ట్ర జిల్లాలైన సిద్దిపేట్ ,హనుమకొండ, కరీంనగర్ ,జనగాం, తో పాటు మండల పరిధిలోని గ్రామాలకు ఆర్టీసీ బస్సు లలో ప్రయాణికులు బస్టాండ్ నుండి ప్రయాణిస్తుంటారు. అంబేద్కర్ చౌరస్తా నుండి కొత్తకొండకు వెళ్లే ప్రధాన రహదారిపై రోడ్డుపైనే చిల్లర దుకాణాలు, ద్విచక్ర వాహనాలు నిలిపివేయడంతో రోడ్డు ఇరుకుగా మారి ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున అధికారులు స్పందించి రోడ్డు వెడల్పుకు సహకరిస్తూ ప్రమాదాలు జరగకుండా నివారించేందుకు సహకరించాలని పలువురు కోరుకుంటున్నారు.



# ఘనంగా శ్రీ పోచమ్మ తల్లి బోనాల వేడుకలు

నడికూడ, ఆగస్టు 10,(ప్రభాతవార్త):




శ్రావణ మాసం పురస్కరించుకుని.. ప్రతి సంవత్సరం గ్రామ దేవత శ్రీ పోచమ్మ తల్లి కి విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా పోచమ్మ తల్లికి బోనాలు చెల్లించి, యాటలతో తల్లికి హారం ఇవ్వడం ఆనవాయితీగా వస్తుందని విశ్వ బ్రాహ్మణ సంఘం నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా ..ఆలయాన్ని శుభ్రం చేసి, రంగులు వేయించి, భక్తుల సౌకర్యార్థమై చలువ పందిళ్ళు, లైటింగ్స్, డెకరేషన్, మంచి నీటి సౌకర్యం కల్పించడం జరి గిందని ఆ సంఘం నాయకులు తెలి పారు. కోరిన కోర్కెలు తీర్చే ఆ పోచమ్మ తల్లికి ఆదివారం రోజున మొదటి మొక్కు లు చెల్లించి, ఘనంగా వేడుకలు నిర్వ హిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ వేడు కల్లో విశ్వ బ్రాహ్మణ సంఘం మండల అధ్యక్షుడు కడివెండి నరేందర్ చారి, గౌరవ అధ్యక్షుడు బెజ్జంకి వెంకటయ్య చారి, గ్రామ కమిటీ అధ్యక్షుడు ఎలకంటి రాజు చారి, ఉపాధ్యక్షుడు బెజ్జంకి రాజేం దర్ చారి, ప్రధాన కార్యదర్శి బండ్ల రాజు చారి, కోశాధికారి కడివెండి ప్రశాంత్ చారి, సహాయ కార్యదర్శి బండ్లోజు రమేష్ చారి, కార్యవర్గ సభ్యులు.. బెజ్జంకి మహేందర్ చారి, వినుకొండ నవీన్ కుమార్ చారి, క్రిష్టాది సాంబయ్య చారి, కడివెండి కృష్ణ మూర్తి చారి, బిక్షపతి చారి, కడివెండి రాజు చారి, విశ్వబ్రాహ్మణ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ఘనంగా ముత్యాలమ్మతల్లి బోనాలు

గూడూరు, ఆగస్టు 10. ప్రభాతవార్త



గూడూరులో ఆదివారం ముత్యాలమ్మతల్లి బోనాల పండుగ ఘనంగా నిర్వహిం చారు. పట్టణంలోని గూడూరు, చంద్రుగూడెం ప్రాంతాల్లో ఈ వేడుకలు కనువిందు చేసాయి. రెండు చోట్ల ముత్యాలమ్మతల్లి ఆలయాలను బోనాల వేడుకలకు సిద్ధం చేసి ఉంచగా ఆదివారం మధ్యాహ్నం నుండి ముత్యాలమ్మతల్లికి బోనాలు సమర్పించే వేడుక ప్రారంభమైంది. తొలుత విశ్వబ్రాహ్మణ కుటుంబాలు ముత్యాలమ్మతల్లి ఆలయాలకు చేరుకొని పూజాలు నిర్వహించారు. ఆ తర్వాత సాయంత్రం వేళ అటు గూడూరు, ఇటు చంద్రుగూడెంలో మహిళలు బోనాలతో ఊరేగింపుగా ముత్యాలమ్మ ఆలయాలకు చేరుకొని తల్లికి సమర్పించారు. ఊరేగింపులో డప్పు చప్పుళ్లకు అనుగుణంగా కొనసాగిన శివసత్తుల విన్యాసాలు పట్టణవాసులను ఆకట్టుకున్నాయి. కొన్ని అనివార్య కారణాల వల్ల గొల్లగూడెం, వడ్డెరగూడెం ప్రాంతాల్లో ఆదివారం బోనాల వేడుకలు నిర్వహించలేదు. తల్లులకు బోనాలు సమర్పించే వేడుక ఆదివారం రాత్రి 8 గంటల వరకు ఆనందోత్సాహాల మధ్య కొనసాగింది. స్థానిక పలువురు రాజకీయ ప్రముఖులు కూడా ముత్యాలమ్మతల్లి దర్శనం చేసుకొని మొక్కుకున్నారు. ఇదిలా ఉండగా మండలంలోని అయోధ్యాపురం, దామరవంచ, మర్రిమిట్ట తదితర గ్రామాల్లో కూడా ఆదివారం ముత్యాలమ్మతల్లికి బోనాలు సమర్పించారు. వేడుకలు ఘనంగా నిర్వహించారు.






# ఒక్క క్లిక్‌తో ఇందిరమ్మ ఇళ్ల స్టేటస్ చెక్..!

## - జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :



తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద లబ్ధిదారులు తమ బిల్లుల స్టేటస్‌ను సులభంగా తెలుసుకోవడానికి ఒక కొత్త ఆన్‌లైన్ సదుపాయాన్ని అందుబాటులోకి తెచ్చిందని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇకపై లబ్ధిదారులు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండానే, తమ ఇంటి బిల్లు ఎక్కడి వరకు వచ్చింది, ఏ దశలోఉంది, లేదా ఏ కారణంతో ఆగిపోయింది, వంటి పూర్తి సమాచారాన్ని ఆన్‌లైన్‌లో పొందవచ్చన్నారు. జిల్లాలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులు వేగంగా కొనసాగుతున్నాయని, ఈ స్కీమ్ కింద గుర్తించిన లబ్ధిదారులు ఇంటి నిర్మాణ పనులు పూర్తిచేసే దిశగా ముందుకెళ్తున్నారన్నారు. పనులు ఆధారంగా ప్రభుత్వం కూడా నిధులను జమ చేస్తోందని, ప్రతి సోమవారం బిల్లుల చెల్లింపు కొనసాగుతోందన్నారు. అయితే చాలామంది తమ ఖాతాలో డబ్బులు పడ్డాయా లేదా అనేది తెలుసుకోవటానికి ఆఫీసుల చుట్టూ తిరుగుతున్నారని, బిల్లుల పేమెంట్ గురించి తెలుసుకునేందుకు లబ్ధిదారులు ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో రాష్ట్ర గృహ నిర్మాణశాఖ కీలక నిర్ణయం తీసుకుందన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పురోగతితో పాటు బిల్లుల పేమెంట్ వివరాలను సులభంగా తెలుసుకునేందుకు వీలుగా వెబ్‌సైట్‌లో ఆప్షన్ను తీసుకొచ్చిందని, లబ్ధిదారుల వివరాలు, ఇళ్ల పురోగతి, బిల్లుల చెల్లింపుల స్టేటస్ చెక్ చేసుకునేలా మాడిఫై చేసిందన్నారు. బిల్లుల పేమెంట్‌తో పాటు ఇంటి పురోగతి స్టేటస్ తెలుసుకునేందుకు లబ్ధిదారులు ముందుగా వెబ్‌సైట్‌లోకి వెళ్ళిహోం పేజీలో స్టేటస్ పైకి వెళ్లాలని ఇక్కడ ఆధార్ నెంబర్ లేదా మొబైల్ నెంబర్ లేదా ఫుడ్ సెక్యూరిటీ కార్డ్ నెంబర్ లేదా అప్లికేషన్ నెంబర్‌ను ఎంట్రీ చేసి సబ్మిట్ చేస్తే మీ ఇంటి నిర్మాణానికి సంబంధించిన పూర్తి వివరాలు డిస్‌ప్లే అవుతాయని, ప్రభుత్వం తాజాగా తీసుకొచ్చిన ఆప్షన్‌తో లబ్ధిదారులు తరచూ కార్యాలయాలకు వెళ్లాల్సిన అవసరం లేదన్నారు. నేరుగా వెబ్‌సైట్‌లోనే సంబంధిత సేవలను చాలా సులభంగా పొందొచ్చన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకానికి సంబంధించి సందేహాలు నివృత్తి చేయడం, ఫిర్యాదుల స్వీకరణ కోసం 040 29390057 టోల్ ఫ్రీ నెంబర్‌ను ప్రభుత్వం అందుబాటులోకి తీసుకువచ్చిందని కలెక్టర్ ప్రకటనలో తెలిపారు.

# పోచమ్మతల్లి ఆలయంలో ఘనంగా కళ్యాణం.. బోనాల సందడి

జనగామ కల్చరల్, ఆగస్టు 10 ప్రభాతవార్త :



జనగామ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ నగర్‌లోని 14వ వార్డు టీఎన్‌జీఓ కాలనీలోని పోచమ్మ తల్లి దేవాలయంలో ఆదివారం ఘనంగా కళ్యాణం, బోనాలతో పండుగ వాతావరణం నెలకొంది. ఈసందర్భంగా రాజా నరసన-విజయపాల్‌రెడ్డి దంపతులు, దూసరి ధనలక్ష్మీ-శ్రీకాంత్ దంపతులు కళ్యాణ మహోత్సవంలో పాల్గొని అమ్మవారికి బోనాలు సమర్పించారు. అనంతరం దూసరి ధనలక్ష్మీ-శ్రీకాంత్ దంపతులు మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే డా.పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఆశీర్వాదంతోనే ఆయన బాటలో నడుస్తు వారి స్ఫూర్తితో ఇలాంటి దైవ కార్యక్రమాలను చేస్తున్నామని, ఇంకా మున్ముందురోజుల్లో మరెన్నో కార్యక్రమాలు చేయనున్నట్లు వారు తెలిపారు. ప్రత్యేకరోజు సందర్భంగా జీవన్‌గ్రీన్ హోమ్ సొసైటీ తరుపున దూసరి ధనలక్ష్మీ-శ్రీకాంత్ రూ.10,116చెక్కును ఆలయానికి విరాళంగా అందించినట్లు తెలిపారు. పోచమ్మ తల్లి ఆలయంలో కళ్యాణం బోనాల సందడితో భక్తులు పెద్దసంఖ్యలో హాజరై అమ్మవారిని దర్శించుకుని ఆశీర్వాదాలు పొందారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే కోరం



కామేపల్లి,ఆగష్టు 10 ప్రభాతవార్త:

కామేపల్లి సొసైటీ వైస్ చైర్మన్ గుజ్జర్లపూడి రాంబాబు మేనకోడలు దేవికా రాణి జయంత్ పెళ్లి వేడుకలో ముఖ్య అతిథిగా ఇల్లందు శాసన సభ్యులు కోరం కనకయ్య,మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గింజల నరసింహారెడ్డి,మాజీ ఎంపి టిసి రామ్ రెడ్డి జగన్నాథరెడ్డి,జిల్లా కాంగ్రెస్ నాయకులు ఏపూరి మహేంద్ర కుమార్,తోటకూ రి శివయ్య,షేక్ ఫత్తే అహ్మద్,వర్కింగ్ ప్రెసిడెంట్ దమ్మాలపాటి సత్యనారాయణ ఆదివారం పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఖమ్మం హరిత గార్డెన్స్ లో జరిగిన ఈ వివా కార్యక్రమంలో ఖమ్మం మార్కెట్ డైరెక్టర్ చిగురు ప్రభాకర్,యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దొడ్డ వేణు,మండల కాంగ్రెస్ నాయకులు నల్ల మోతు వెంకట నరసయ్య,వంకాయలపాటి సత్య నారాయణ,వడ్డే వెంకటయ్య తదితరులు పాల్గొ ని నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## రైతు బీమా కొరకు రైతులు దరఖాస్తు చేసుకోవాలి



కామేపల్లి,ఆగష్టు 10 ప్రభాతవార్త:

కామేపల్లి మండల పరిధిలోని గోవింద్రాల, బర్లగూడెం,కొమ్మినేపల్లి, మద్దులపల్లి,కామేపల్లి, గరిడేపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయలలోరైతు బీమా పథకానికి సంబంధించి కొత్తగా పాస్ పుస్తకాలు పొందిన రైతుల వివరాలు,59 సంవ త్సరాల కంటే ఎక్కువగా ఉన్న అర్హత లేని రైతుల పేర్లు తో కూడిన జాబితాను వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఆదివారం నోటీసు బోర్డులపై ప్రదర్శించారు.రైతులు నోటీసు బోర్డుపై ఉంచిన జాబితాను పరిశీలించాలని మండల వ్యవసాయ శాఖ అధికారి భూక్యా తారా దేవి కోరారు.ఈ కార్యక్రమంలో పొన్నెకల్ క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారి జి.ఉష,కొమ్మినేనిపల్లి క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారి బి.భాస్కర్, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మాలోత్ బావుసింగ్,రైతులు భూక్యా బీమా,బోడా మంగ్యాజీ నాయక్,హట్కర్ రాంబాబు,మాలోత్ బావ్ సింగ్, బి.లక్షీ మ్మనారాయణ,కాట్రాల రాం బాబు,సుంకిరెడ్డి దామోదర్ రెడ్డి,నూకల మల్ల య్య, కొర్ర రాములు,అజ్మీర రాజు,శేషయ్య తది తరులు పాల్గొన్నారు.

తొలుత రైతు బీమా దరఖాస్తులపై ఏవో తారా దేవి పలు సూచనలు చేశారు.5 జూన్ 2025 నాటికి కొత్తగా వచ్చిన పట్టాదారు పాసు పుస్తకం కలిగి, వయసు 18 నుంచి 59 ( 14.8.1966 నుండి 14.8.2007 మధ్య జన్మించిన వారై ఉండాలి)సంవత్సరాల వయసు కలిగిన రైతులు రైతు బీమా పథకం కొరకు ఆయా వ్యవసాయ విస్తరణ అధికారిని కలిసి రైతు భీమ పథకానికి దరఖాస్తు చేసుకోవా లని కోరారు.గతంలో రైతు బీమా చేయించుకు న్న రైతులు బీమా లో మార్పులు చేర్పులు ఆధార్ లేదా నామిని చనిపోతే మార్పులు కొరకు మాత్రం చివరి తేదీ ఈనెల 12 అన్నారు.13న రైతు బీమా పథకం కొరకు దరఖాస్తు చేయుటకు ఆఖరి తేదీ అని పేర్కొన్నారు. ఈ సదవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. దరఖాస్తు పత్రానికి రైతు పట్టాదారు పాస్ బుక్ జిరాక్స్,ఆధార్ కార్డు జిరాక్స్,నామిని ఆధార్ కార్డు జిరాక్స్,ఆధార్ కార్డు లో 18 సంవత్సరాలు నుంచి 59 సంవత్సరాలు వయస్సు ఉన్న రైతు లు మాత్రమే రైతు భీమా కొరకు దరఖాస్తు చేసు కోవాలని కోరారు.

## అనారోగ్యంతో ఉపాధ్యాయుడు మృతి

కారేపల్లి: ఆగస్టు 10 ప్రభాతవార్త

పేరుపల్లి గ్రామానికి చెందిన ఉపాధ్యాయుడు పర్స సత్యసాయి(58) అనారోగ్యంతో శనివారం రాత్రి హైద్రాబాద్ లో మృతి చెందారు గతంలో మండలం లో పనిచేసే బదిలీపై ఖమ్మం వెళ్లారు.. ఖమ్మంలో ఉపాధ్యాయుడుగా విధులు నిర్వహిస్తున్న సత్యసాయి క్యాన్సర్ వ్యాధి రావడంతో 18 ఇల్లందు నెలల క్రితం క్రితం లాంగ్ లీవ్ పెట్టారని కుటుంబ సభ్యులు తెలిపారు. మృతుడికి భార్య ,ఇద్దరు కొడుకులు ఉన్నారు. ఉపాధ్యాయుల మృతి పట్ల మాజీ వైస్ ఎంపీపీ రావూరి శ్రీనివాసరావు పలువురు గ్రామస్తులు ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు

## గంగమ్మ గుడి నిర్మాణపు పనులకు శంకుస్థాపన



కారేపల్లి ఆగస్టు 10 ప్రభాతవార్త

సింగరేణిమండల పరిధిలోని లింగం బంజరలో ఆదివారం గంగమ్మ తల్లి గుడి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.ఆ గ్రామానికి చెందిన రేళ్ల సత్యనారాయణ ఆలయ నిర్మాణానికి స్థలాన్ని వితరణగా ఇచ్చారు.ప్రముఖ పురోహితుడు గోదావరి ఈశ్వర శాస్త్రి ఆధ్వర్యంలో బంజర తుమ్మలకుంట ప్రాంగణంలో నూతనంగా నిర్మించనున్న గంగమ్మ తల్లి గుడి నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అంతకుముందు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఆలయ నిర్మాణానికి శిలాఫలకాన్ని ఆవిష్కరించి భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో గంగమ్మ తల్లి గుడి చైర్మన్ పురం అంజయ్య, కమిటీ సభ్యులు బడుగుల శీను,పురం రామరాజు,బడుగుల చిన్న లింగయ్య,భాష్యం కృష్ణ,భాష్యం రామారావు,మొగిలిచర్ల రాంబాబు,యాదవ కుల సంఘం పెద్దలు,గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## కొత్త పాస్ పుస్తకాలు వచ్చిన వారు రైతు బీమాకు దరఖాస్తు చేసుకోవాలి

కారేపల్లి: ఆగస్టు 10 ప్రభాతవార్త



మండలంలో జూన్ 5 వరకు కొత్తగా పాస్ పుస్తకాలు పొందిన రైతులు , ఇంతవరకు రైతు బీమాకు దరఖాస్తు చేసుకొని రైతులు వెంటనే రైతు బీమాకు దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి బట్టు అశోక్ కుమార్ అన్నారు. కారేపల్లిలో ఆయన మాట్లాడుతూ రైతు బీమా కు సంబంధించి 18 నుండి 59 సంవత్సరాల వయసున్న రైతులు మాత్రమే పట్టాదారు పాస్ పుస్తకం, రైతు ఆధార్ కార్డు, నామిని ఆధార్ కార్డు, అప్లికేషన్ ఫామ్ నింపి సోమవారం ఉదయం 10 గంటలకు సింగరేణి మండల వ్యవసాయ అధికారి కార్యాలయం లో ఇవ్వాలని తెలిపారు. ఈ దరఖాస్తులు స్వీకరించడానికి ఈనెల 13 చివరి తేదీ అని, ఆలోగా రైతులు మండల వ్యవసాయశాఖ అధికారి కార్యాలయంలో దరఖాస్తులు ఇవ్వాలని కోరారు. కొత్తగా పాస్ పుస్తకాలు పొందిన వారు, ఇంతవరకు దరఖాస్తు చేసుకొని వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఏవో పేర్కొన్నారు.

## మండలంలో ఎమ్మెల్యే కోరం కనకయ్య పర్యటన

కామేపల్లి,ఆగష్టు 10 ప్రభాత వార్త:

ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య,కామేపల్లి మండల మాజీ జడ్పిటిసి సభ్యులు, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ ఆదివారం పలు కార్యక్రమాల్లో పాల్గొన్నా రు. వివాహ కార్యక్రమానికి హాజరై నూతన వధూ వరులకు అక్షి ంతలు వేసి ఆశీర్వదించారు.ఇటీవల మరణించిన వారి కుటుంబా లను పరామర్శించారు. కామేపల్లి మండలం పండితాపురం గ్రామానికి చెందిన బాదావత్ నాగరాజు కుమారుడుజయంత్ రుషి(2) ఆడుకుంటూ ప్రమాదవశాత్తు నీటి సంపులో పడి మరణించ డంతో ఐదవ రోజు నిర్వహిం చిన కార్యక్రమానికి ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్యతో పాటు మల్లి బాబు యాదవ్ పాల్గొని బాలుని చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పిం చారు.అతి చిన్న వయసులో బాలుడు మరణించడం తల్లిదండ్రులకు తీరని శోకాన్ని మిగిలించిందని,ఆ లోటు పూడ్చలేనిదని ఆవేదన వ్యక్తం చేశారు.అంతకుముందు కామేపల్లి మండలం గరిడేపల్లి గ్రామానికి చెందిన లేతాకుల మహబూబ్ రెడ్డి అరుణ ల కూతురు భవిత సునీల్ రెడ్డి( కామేపల్లి మండలం పొన్నెకల్లు గ్రామానికి చెందిన వడియాల వెంకటరెడ్డి లేటు పద్మ ల కుమారుడు) ల వివాహం కె ఆర్ ఆర్ ఫంక్షన్ హాల్ లో ఘనంగా జరిగింది.కారేపల్లి మండలం మాదారం గ్రామానికి చెందిన చెరుకూరి వెంకన్న అనసూర్య ల కూతురు,కామేపల్లి మాజీ పి ఎ సి ఎస్ అధ్యక్షులు గుజ్జర్లపూడి రాంబాబు మేనకోడలు దేవికా రాణి జయంత్ చౌదరి ( కారేపల్లి మండలం కారేపల్లి గ్రామానికి చెందిన గాలి వెంకట రంగారావు రమాదేవి ల కుమారుడు) ల వివాహం వైభవంగా జరిగింది. పండితాపురం గ్రామానికి చెందిన వేముల బుచ్చాలు ఎల్లమ్మల కుమారుడు నాగేంద్రబాబు సంస్మరణ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ కార్యక్రమాల లో జిల్లా కాంగ్రెస్ నాయకులు షేక్ పతే మహమ్మద్,బానోత్ నరసింహ నాయక్,మేకల మల్లిఖార్జున్ రావు,గుజ్జర్లపూ డి రాంబాబు,బానోత్ వీర నాగులు, భూక్యా వీరన్న, భూక్యా రవి,గుగులోత్ నగేష్, దారవత్, ప్రేమ్, శీలం పుల్లయ్య,పాటిబండ్ల ప్రసాద్, భూక్య నాగేంద్ర బాబు, అంబడిపూడి సత్యం,చల్ల మల్లయ్య, బానోత్ శ్రీను, గుగులోతు కిషన్, దేరంగుల తిరపయ్య,రాయల నాగ శంక ర్,జక్కంపూడి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## ఔట్ సోర్సింగ్ ఏఎన్ఎం పోస్టులకు దరఖాస్తు చేసుకోవాలి

బచ్చన్నపేట, ఆగస్టు 10 ప్రభాతవార్త :



ఔట్ సోర్సింగ్ ఏఎన్ఎం పోస్టులకు దరఖాస్తులు చేసుకోవాలని కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాల ప్రిన్సిపల్, స్పెషల్ ఆఫీసర్ గీత ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు తెలిపిన ప్రకారం కస్తూర్బా గాంధీ పాఠశాల బాలికల హాస్టల్‌తో పాటు మోడల్ పాఠశాలకు అనుసంధానమైన హాస్టల్ బాలికల సంరక్షణ వైద్యసేవల కోసం ఔట్సోర్సింగ్ ఏఎన్ఎం పోస్టులు ఉన్నాయని, వాటి విద్యార్హత ఇంటర్మీడియట్ పూర్తి చేసి ఏఎన్ఎం ట్రైనింగ్ పూర్తి చేసి ఉండాలని, అలాగే నెలకు 7800 జీతం ఉంటుందని తెలిపారు. కస్తూర్బాగాంధీ హాస్టల్‌తో పాటు మోడల్ పాఠశాల హాస్టల్లో విద్యార్థుల కోసం 24గంటలు అందుబాటులో ఉండేలా ఈ ఏఎన్ఎం పోస్టులు ఉన్నాయని తెలిపారు. ముఖ్య విషయం ఏమనగా బచ్చన్నపేట మండల కేంద్ర మండలానికి చెందిన మహిళ అభ్యర్థులు మాత్రమే ఈ ఔట్సోర్సింగ్ ఏఎన్ఎం పోస్టులకు దరఖాస్తు చేసుకోవాలని కొరారు. మరిన్ని వివరాల కోసం 9866379272 ను సంప్రదించాలన్నారు.

## విశ్వనాథ పల్లి లోముత్యాలమ్మ తల్లి కి బోనాలు



కారేపల్లి ఆగస్టు 10 ప్రభాతవార్త

మండల పరిధిలోనే విశ్వనాథపల్లి గ్రామంలో ఆదివారం గ్రామస్తులు ముత్యాలమ్మ తల్లికి బోనాలు సమర్పించుకున్నారు. గ్రామంలోని మహిళలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ముందుగా బొడ్రాయి (నా బీశిల) వద్దా పూజలు నిర్వహించారు. అనంతరం భారీ ప్రదర్శనగా ముత్యాలమ్మ తల్లి ఆలయ వద్దకు చేరుకొని ముత్యాలమ్మ తల్లి కి బోనాలు తో నైవేద్యం సమర్పించారు. అనంతరం అమ్మవారికి మొక్కిన మొక్కులను చెల్లిస్తూ మేకపోతులు, కోళ్లు కోసి తమ భక్తిని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, తోపాటు మరి కొంత మంది గ్రామస్తులు పెద్ద సంఖ్య పాల్గొన్నారు.

## సిపిఎం నాయకుడు పోతురాజు పుల్లయ్య మృతి





కారేపల్లి ఆగస్టు 10 ప్రభాతవార్త

సింగరేణి మండలం ఉ ని రి కా య ల ప ల్లి చెందిన సిపిఐ(ఎం) సీనియర్ కార్యకర్త పోతురాజు పుల్లయ్య(40) ఆదివారం మృతి చెందారు. గత మూడు సంవత్సరాలుగా క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న పోతురాజు పుల్లయ్య పరిస్థితి విషమించి మృతి చెందాడు. ఆయన మృతదేహాన్ని సిపిఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు, మండల కార్యదర్శి కే నరేంద్ర, దాసరి మల్లయ్య, మాజీ సర్పంచ్ బానోతు బన్సీలాల్ సందర్శించి మృతదేహంపై పార్టీ పతాకాన్ని ఉంచి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్ర, భూస్వామ్యులకు నిర్బంధాలకు వ్యతిరేకంగా ఉద్యమాలు కొనసాగిన ఈ ప్రాంతంలో అమరజీవుల బాటలో పోతురాజు కుటుంబం నడిచిందన్నారు. తండ్రి పోతురాజు కోటయ్య పార్టీ సభ్యుడుగా తదుపరి పుల్లయ్య పార్టీ సభ్యుడుగా, శాఖ కార్యదర్శిగా పార్టీ అభివృద్ధికి ప్రజాప్రతినిధులకు గెలుపుకు ఎనలేని కృషి చేశారని కొనియాడారు. నమ్మిన సిద్ధాంతం కోసం పోతురాజు పుల్లయ్య కడవరకు పోరాడారని ఆయన మృతి కుటుంబానికే కాక పార్టీకి కూడా తీరని లోటన్నారు. పుల్లయ్య ఆశయ సాధనకు కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. మృతునికిక భార్య దేవి ఇద్దరు కుమారులు ఉన్నారు. ఈకార్యక్రమంలో పార్టీ మండల నాయకులు వజ్జా రామారావు, శాఖ కార్యదర్శులు తేజావత్ చందర్, దాసరి సైదులు, నాయకులు పచ్చిపాల రమేష్, వెంకన్న, నరసయ్య, మాజీ ఎంపిటిసి గడ్డం వెంకటేశ్వర్లు, మూడు మోహన్. జాల సాంబ, మృతుడి సోదరులు సైదులు, నాగార్జున్ అంతిమయాత్రలో బంధుమిత్రులు గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలి

*నల్లబెల్లి ఆగస్టు 10 ప్రభాతవార్త*

ఈనెల 15 16 తేదీలలో కేసముద్రం మండల కేంద్రంలో జరుగు ఐఎఫ్టియు రాష్ట్ర రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా కోశాధికారి గొర్రె ప్రదీప్ కోరారు. మండలంలోని నారక్కపేట గ్రామంలో భవన నిర్మాణ కార్మిక సంఘం కార్యవర్గ ప్రత్యేక సమావేశం చిన్నమల్ల మొగిలి అధ్యక్షతన జరగగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రదీప్ మాట్లాడుతూ. దేశంలో సంఘటిత అసంఘటితరంగాలు కోట్లమంది కార్మిక వర్గం పనిచేస్తుందని వారికి ఉన్నటువంటి 44 కార్మిక చట్టాలు హక్కులను కాలరాస్తూ వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడలను తీసుకురావడం వలన




కార్మిక వర్గం తమ హక్కులను కోల్పోవడం కాకుండా శ్రమదోపిడికి గురవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఎనిమిది గంటలు పని చేయాల్సిన కార్మికులు 12 గంటలు పనిచేయాల్సి వస్తుందని నీ పరిణామాలకు వ్యతిరేకంగా కార్మిక వర్గం పోరాడాల్సిన అవసరం ఎంతగానో ఉందన్నారు. ఇందులో భాగంగానే కార్మిక వర్గాన్ని చైతన్యం చేయడానికి ఐఎఫ్టియు ఆధ్వర్యంలో కేసముద్రం లో జరుగు రాజకీయ శిక్షణ తరగతులను విజయవంతం చేయాలన్నారు. ఐఎఫ్టియు జాతీయ ఉపాధ్యక్షులు బూరుగుల ప్రదీప్. మరో వక్త సాధినేని వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొంటారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మెరుగు మల్లయ్య పెసరు కుమారస్వామి కోదూరి రాజు మహేష్ శంకర్ లక్ష్మయ్య మల్లయ్య కొమ్మాలు చేరాలు నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే పెద్ది

*నల్లబెల్లి ఆగస్టు 10 ప్రభాతవార్త*



మండల కేంద్రానికి చెందిన కందుగుల సరోజన సదయ్య దంపతుల కుమారుడు సందీప్ వివాహ వేడుకలతో పాటు మండలంలోని లక్ష్మి తండా గ్రామానికి చెందిన అజ్మీర సురేష్ సుప్రియ పెళ్లి రిసెప్షన్కు హాజరైన నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి నూతన వధూవరులను ఆశీర్వదించారు. వీరి వెంట నల్లబెల్లి గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు నాగవెల్లి శ్రీనివాస్ మేడిపల్లి రాజు గౌడ్. వైనాల మధు లక్ష్మణ్ రావుల రాజేష్ సట్ల మోనిష్ ముత్యాల కుమార్ మర్రి కుమారస్వామి పత్తి మల్లయ్య. మేడపల్లి మాజీ సర్పంచ్ లావుడియా తిరుపతి. బిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు నడిగోట్టు వెంకన్న చింతనూరు సూర్యనారాయణ ఆవుల సదయ్య ముఖ్య సాంబయ్య ఎండి పాషా తదితరులు పాల్గొన్నారు.

## పలు కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే పెద్ది

*నల్లబెల్లి ఆగస్టు 10 ప్రభాతవార్త*

మండల కేంద్రానికి చెందిన ఎండి సర్వర్ అనారోగ్యంతో మరణించడం తో సర్వర్ పార్థివ దేహానికి పూల మాల వేసి నివాళులర్పించిన నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డ ఘన నివాళి అర్పించారు .అనంతరం మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం చేయడం జరిగింది. ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన కొత్తగట్టు రవీందర్ తో పాటు తంగెళ్ల రామస్వామి లా కుటుంబాలను పరామర్శించి వారి కుటుంబాలకు ప్రగాఢ స్థానుభూతిని తెలియజేయడంతో పాటు ఆర్థిక సాయం చేయడం జరిగింది. అనంతరం మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పున్నం రాజన్న తల్లి పున్నం కొమరమ్మ ప్రథమ వర్ధంతి కార్యక్రమానికి హాజరైన మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేయడంతో పాటు కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు క్యాతం శ్రీనివాస్, మాజీ సర్పంచ్ నానబోయిన రాజారామ్, మాజీ ఫ్యాక్స్ చైర్మన్ మొగిలి అభివృద్ధి కమిటీ చైర్మన్ నాగవెల్లి శ్రీనివాస్ పాండవులు రాంబాబు, నాగెల్లి శ్రీనివాస్, సామల దేవేందర్, గుమ్మడి వేణు, వేల్పుల రవి, ల్టీ సద్దాం హుస్సేన్, మెడిపెల్లి రాజు గౌడ్ స్థానిక బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొనడం జరిగింది.



## వెంకటేశ్వర ఆసుపత్రిని ప్రారంభించిన ఎమ్మెల్యే దొంతి

*నర్సంపేట, ఆగస్టు 10, ప్రభాతవార్త*



పట్టణంలోని నెక్కొండ రోడ్డులో వెంకటేశ్వర ఆసుపత్రిని స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రైవేటు ఆసుపత్రుల యాజమాన్యం నిరుపేదలను గుర్తించి వైద్య సౌకర్యాలు అందించాలన్నారు. సమూజంలో కొంత మంది కడు పేదరికంలో ఉండి కార్పొరేట్ వైద్యం చేయించుకోలేని పరిస్థితిలో ఉన్నారని అలాంటి వారికి ప్రైవేటు ఆసుపత్రులు ఉదారభావంతో సేవలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో టపిసిసి సభ్యులు పెండెం రామానంద్, మార్కెట్ కమిటి చైర్మన్ పాలాయి శ్రీనివాస్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కత్తికిరణ్, బత్తిని రాజేందర్‌లతో పాటు ఇతర నాయకులు పాల్గొన్నారు. అదేవిధంగా ప్రముఖ వైద్యులు డా.రాజేంద్రప్రసాద్‌రెడ్డి, డా.గోపాల్, డా.జయుడు, డా.రాజేశ్వర్‌రావులతో పాటు ఆసుపత్రి డాక్టర్లు వజ్జ సాగర్, సంపత్‌లు పాల్గొన్నారు.

## గీతాంజలి చైర్మన్ కు రైతు సంఘం ఆధ్వర్యంలో సన్మానం

*నర్సంపేట, ఆగస్టు 10, ప్రభాతవార్త*

నర్సంపేట పట్టణంలో ని గీతాంజలి విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ వేముల పల్లి సుబ్బారావు ను రాజ రాజేశ్వర రైతు సహకార పరపతి సంఘం అధ్యక్షులు అనంత గిరి రవి రాజు ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా సన్మానించారు. గీతాంజలి పాఠశాలలో చదువుతున్న తల్లిదండ్రులు కోల్పోయిన పిల్లలకు ఉచితంగా విద్య అందిస్తు, ఖానాపురం, నర్సంపేట పట్టణం లో ప్రభుత్వ పాఠశాల లో చదువుకునే విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందించి పలు సామాజిక సేవా కార్యక్రమాలు చేపడుతున్నందుకు ఇటీవల కేంద్ర ప్రభుత్వం గౌరవ డాక్టరేట్ ను సుబ్బారావు కు అందజేశారు. ఈ సందర్భంగా నర్సంపేట మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ మాట్లాడుతూ నర్సంపేట నియోజకవర్గంలో విద్యాసంస్థలు నెలకొల్పి ఎంతో మంది విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తున్నారని అన్నారు.పేద విద్యార్థులకు అవసరమైన పుస్తకాలు,దుస్తులు పంపిణీ చేసి విద్యాభివృద్ధికి కృషి చేస్తున్న సుబ్బారావు కు ప్రభుత్వం తగిన గుర్తింపు ఇచ్చిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు రుద్రారపు పైడయ్య, కొల్లూరి లక్ష్మినారాయణ, గోనె యవరాజు, పులిగిల్ల యాదగిరి, పాలడుగుల రాజేందర్, పులి గిల్ల యాదగిరి, పాలడుగు ల రమేష్ పాల్గొన్నారు.






## శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు విజయవంతం చేయాలి

*నల్లబెల్లి ఆగస్టు 10 ప్రభాతవార్త*



ఈనెల 16 నుండి 18 వ తేదీ వరకు త్రైత సిద్ధాంతం ఆధ్వర్యంలో జరుగు శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలలో మండల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆ సంఘం ప్రబోధ సేవాసమితి హిందూ జ్ఞాన వేదిక మహబూబాబాద్ కమిటీ అధ్యక్షురాలు కృష్ణవేణి మండల ప్రజలను కోరారు. ఈ సందర్భంగా ఆదివారం స్థానిక పోలీస్ స్టేషన్లో ని ఎస్సై వి.గోవర్ధన్ చేతుల మీదుగా శ్రీకృష్ణ అష్టమి వేడుకల కరపత్రాన్ని ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ నిత్యం భగవద్గీత పఠనం మానవాళి మనుగడకు శాంతి ప్రేమ లకు సోపానంగా ఉంటుందని ఆమె పేర్కొన్నారు. మండలంలోని పద్మాపురం గ్రామంలో ఆగస్టు 16వ తేదీ నుండి 18 వరకు శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు జరుగుతాయని చివరి రోజు ఊరేగింపులో భాగంగా మహాసభ యాత్ర నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ గ్రామంలోని గూడెం సారయ్య ఇంటి వద్ద శ్రీకృష్ణకులు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈ మహా అద్భుతమైన కార్యక్రమానికి మండల ప్రజలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కృష్ణం వందే జగద్గురుం కృపకు పాత్రులు కాగలరని వారు కోరారు. ఇందులో వీరస్వామి రజిత స్వరూప రేఖ హేమలత సారమ్మ శ్రీ సాయి వంశీకృష్ణ సంతోషాలు తదితరులు పాల్గొన్నారు..

## తిమ్మంపేటలో పోచమ్మ బోనాలు

*దుగ్గొండి, ఆగస్టు 10, ప్రభాతవార్త*



మండలంలోని తిమ్మంపేట గ్రామంలో ఆదివారం పోచమ్మ బోనాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. గృహాలను శుభ్రం చేసుకొని పోచమ్మ బోనాలు చేసుకొని మహిళలు బోనమెత్తుకొని ఊరి చివరన పోచమ్మ ఆలయానికి వెళ్లి ప్రత్యేక మొక్కలు చెల్లించుకున్నారు. ఈ సంవత్సరం వనలు బాగా కురిసి పాడిపంటలు బాగా పండాలని దేవున్ని వేడుకున్నారు.

## నూతన టీ వరల్డ్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే దొంతి

*నర్సంపేట, ఆగస్టు 10, ప్రభాతవార్త*



చెన్నారావుపేట మండలానికి చెందిన కేశపాక వంశీ నర్సంపేట పట్టణంలోని నెక్కొండ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసుకున్న టీ వరల్డ్ షాపును ముఖ్య అతిథిగా నర్సంపేట నియోజకవర్గ శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి విచ్చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

# కాంగ్రెస్ మాజీ సర్పంచ్‌కి నేతల మొండిచేయి

**కూలిన ఇంటిని నిర్మించిన కుమార్తెలు**

*చిట్యాల, ఆగస్టు 10 ప్రభాతవార్త :*

చిట్యాల కాంగ్రెస్ మాజీ సర్పంచ్ బుర్ర నరసయ్య కు ఇందిరమ్మ గృహాల మంజూరిలో నేతలు మొండి చేయి చూపారు. ఎవరికి వారుగా కాంగ్రెస్ నాయకులు తమ దగ్గరి బంధువులకు, స్నేహితులకు గృహాలు ఇప్పించడంలో సఫలీకృతమయ్యారు. కాంగ్రెస్ పార్టీ మాజీ సర్పంచ్ సీనియర్ నాయకుడు బుర్ర నర్సయ్య గత ఏడాది కురిసిన వర్షాలతో ఇల్లు కూలిపోయింది. నిలువ నీడ లేక , కూలీల ఇంట్లో బిక్కుబిక్కుమంటూ మాజీ సర్పంచ్ దంపతులు కాలం ఎ ళ్లదీస్తూ వచ్చారు. ఇల్లు కూలిన విషయాన్ని తెలుసుకున్న అప్పటి నేతలు మాజీ సర్పంచ్ నరసయ్యను పరామర్శించి, రాజకీయ పబ్బం గడుపుకున్నా రు. ఆర్థిక సహాయం చేయకపోగా, ఉచిత హామీలు ఇచ్చి చేతులు దులుపుకున్నారు. ఈ నేపథ్యంలో తల్లిదండ్రుల దీనస్థితిని గమనించిన కుమార్తెలు ముందుకు వచ్చి ఇల్లు కూలిన స్థలంలో రేకుల షెడ్డు ను నిర్మించి వారి రుణాన్ని తీర్చుకున్నారు. ప్రజా ప్రతినిధిగా ఉన్న కాలంలో ప్రతి నేతలు ఆయన స్వగృహానికి చేరుకుని, కాలం గడిపారు. నిస్వార్థంగా పనిచేసిన మాజీ సర్పంచికి గూడు కరువు కావడంతో అతన్ని పట్టించుకున్న నాథుడే కరువయ్యాడనీ స్థానిక ప్రజలు ఆరోపణలు గుప్పిస్తున్నారు. మాజీ ప్రజా ప్రతినిధిగా, కాంగ్రెస్ సీనియర్ నాయకుడిగా పనిచేసిన తనకు ప్రభుత్వ ఆదరణ లేకపోవడంతో తాను మానసికంగా కుంగి పోవాల్సి న దుస్థితి నెలకొందని నరసయ్య వాపోయాడు. ప్రజా శ్రేయస్సు కోసం పనిచేసిన తనకు తమ కుమార్తెలు అండగా నిలిచారని బాధ తప్త హృదయంతో చెప్పుకొచ్చారు. నేతలు పార్టీలు మారడం సహజమైనప్పటికీ, తాను నేటి వరకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తగానే కొనసాగుతున్నట్లు చెప్పారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండగా తన పట్ల ఇంత నిరక్ష ్యంగా వ్యవహరించడం సరైనది కాదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం అధికారులు స్పందించి, తనకు పక్కా గృహం నిర్మించి ఇవ్వాలని మాజీ సర్పంచ్ నరసయ్య విజ్ఞప్తి చేశారు.

## రైతు భీమా రెన్యువల్ గడువు ఆగస్టు 14తో ముగింపు

**-జిల్లా వ్యవసాయ అధికారి జాడి బాబు**

*ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో*

రైతు బీమా రెన్యువల్ గడువు ఆగస్టు 14తో ముగిస్తుందని జయశంకర్ భూపాలపల్లి జిల్లా వ్యవసాయ అధికారి జాడి బాబుఆదివారం ప్రకటనలో పేర్కొన్నారు. రైతు కుటుంబాలకు ఆర్థిక రక్షణ కల్పించడం కోసం తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు భీమా పథకం రెన్యూవల్ ప్రక్రియ జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో కొనసాగుతుందన్నారు. 2018 ఆగస్టు 15 నుంచి అమల్లో అమల్లోకి వచ్చిందన్నారు. ఈ పథకంలో 18 నుండి 59 ఏళ్ల వయసు గల పట్టాదార్ పాస్ బుక్ కలిగిన సాగు రైతులు అర్హులన్నారు. ప్రమాదం అనారోగ్యం లేదా ఇతర కారణాల వల్ల రైతులు మరణించిన పక్షంలో నామినికి ఎల్ఐసి ద్వారా ఐదు లక్షలు ఒకేసారి అందజేస్తారని తెలిపారు. ప్రీమియం మొత్తాన్ని పూర్తిగా ప్రభుత్వం భరిస్తుందని తెలిపారు. ప్రతి సంవత్సరం ఆగస్టు 15 నుంచి తదుపరి ఆగస్టు 14 వరకు భీమా చెల్లుబాటులో ఉండగా రెన్యువల్ లేదా కొత్తగా నమోదు కావాలనుకునే రైతులు సమీపంలోని ఏఈఓ లేదా రైతు వేదికలో గడువులోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. పాస్ బుక్, ఆధార్, నామిని వివరాలు తాజాగా ఉండాలని తెలిపారు. మరణం సంభవించిన వెంటనే ఏఈఓకు సమాచారం ఇచ్చి అవసరమైన పత్రాలు సమర్పించాలని తెలిపారు. జూన్ 5 2025 వరకు పట్టా పాస్ బుక్ పొందిన రైతులు అర్హులని జిల్లా వ్యవసాయ అధికారి జాడి బాబు వెల్లడించారు.

## బాల్యం జ్ఞాపకలు మరువలేనివి

**-రామప్ప, లక్నవరంలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం**

*మహదేవపూర్, ఆగష్టు 10, ప్రభాతవార్త*

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలోని సూరారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2001-2002పదవ తరగతి బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ములుగు జిల్లా రామప్ప, లక్నవరంలో విద్యార్థులు పాల్గొని బాల్యం జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ప్రతి ఒక్కరూ ఆత్మీయంగా పలకరించుకుంటూ ఆలింగనం చేసుకున్నారు. సూరారం జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో చదువుకున్న విద్యార్థులు వివిధ రంగాల్లో అభివృద్ధి చెంది వారి స్థాయిని గుర్తుకు చేసుకుంటూ ఆనందపడిపోయారు. అందరూ ఎల్లప్పుడు మంచి ఆలోచనలు, ఆశయాలతో కార్యక్రమాలను సమాజానికి తోడ్పడే విధంగా కృషి చేయాలని కోరారు. రామప్ప దేవాలయం ఆవరణలో స్నేహపూర్వక జ్ఞాపికలను అందుకున్నారు. అనంతరం మిత్రులంతా కలిసి ఫోటోలు దిగారు. రామిలంగేశ్వర స్వామి వారిని దర్శించుకొని స్వామివారి ఆశీష్షులు ప్రతి ఒక్కరిపై ఉండాలని మొక్కులు సమర్పించుకున్నారు. కార్యక్రమంలో పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఆకుల రాములు, రాళ్లబండి రవీందర్, నాగుల రవీందర్, మహేష్, ఎర్ని రాజయ్య, నాగచారి, వసంతరావు, తాళ్లపల్లి సురేష్, రాంశెట్టి శ్రీనివాస్, ఆకుల లక్ష్మణ్, జగన్ చారి, కోరుకొప్పుల సదాశివ్, నాగుల మల్లన్న. దోమల ప్రవీణ్, సంతోషి, లక్ష్మి, అంజలి, శశికల, చంద్రకళ, కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.



## సోషల్ మీడియాలో కీలక ఉద్యోగి అవినీతి చిట్టా..!

**-పవిత్ర పుణ్యక్షేత్రాన్ని బ్రష్టు పట్టిస్తున్న పట్టింపేలేదు..?**

**-పాదయాత్రతో కమీషనర్‌ను కలవనున్న పలువురు..**

**-కాళేశ్వరం సోషల్ మీడియాలో వైరల్‌గా మారిన వైనం**

**-దేవాదాయ శాఖ అధికారుల మౌనం వెనుక ఆంతర్యం ఏంటో..!**

**-'కీలక' ఉద్యోగి అక్రమాలపై మంత్రి శ్రీధర్‌బాబు దృష్టికి తీసుకెళ్లనున్న పలువురు..!**

*కాళేశ్వరం, ఆగష్టు 10, ప్రభాతవార్త*

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలోని కాళేశ్వరంలో గల శ్రీ కాళేశ్వర-ముక్తీశ్వర స్వామి దేవాలయంలో విధులు నిర్వర్తిస్తున్న ఓ కీలక ఉద్యోగి అవినీతి అక్రమాలపై కాళేశ్వరం సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఇటీవలె అట్టి ఉద్యోగి వ్యవహారం పట్ల 'ప్రభాతవార్త' అనేక కథనాలు ప్రచురించింది. ఆలయంలో అతనే 'కీ' రోల్ పాత్ర వ్యవహరించడంతో వైరల్‌గా మారుతుంది. ఇప్పటికే టెండర్ల నిర్వహణతో పాటు ఔట్‌సోర్సి ంగ్ ఉద్యోగ నియామకాల్లో లక్షల రూపాయలు తీసుకున్నట్లు తెలుస్తోంది. శివయ్య సన్నిధిలో ఇలాంటి అక్రమాలు జరుగడం పట్ల పలువురు జుగుబ్స వ్యక్తం చేస్తున్నారు. నేడు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు దృష్టికి కాళేశ్వర ఆలయ కీలక ఉద్యోగి వ్యవహారం కొంతమంది తీసుకెళ్లనున్నట్లు సమాచారం. ఇప్పటికైనా దేవాదాయ ధర్మదాయ శాఖ అధికారులు కీలక ఉద్యోగి అవినీతి అక్రమాల పట్ల పూర్తి స్థాయిలో విచారణ జరిపి వేటుపడేలా చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

## సాధ్యం కాని హామీలతో కాంగ్రెస్ ఆగం

*ఇల్లంతకుంట,ప్రభాతవార్త*

ఎన్నికల సమయములో సాధ్యం హామీలతో కాంగ్రెస్ గద్దెనెక్కిందని జడ్పీ మాజీ ఉపాధ్యక్షుడు సిద్ధం వేణు విమర్శించారు.ఆదివారం ఆయన మండల కేంద్రములో విలేకరుల సమావేశములో మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన పిచ్చోడి చేతిలో రాయిలా మారిందన్నారు.42!!రిజర్వేషన్ ల పేర మళ్ళీ బీసీలను మోసం చేయాలనీ చూస్తుందన్నారు.రాబోయే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ కు ప్రజలు తగిన గుణపాఠం చెప్పడం ఖాయమన్నారు.ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు కూనబోయిన రఘు,ర్యాగటి రమేష్,మెరుగు రాజు గౌడ్,బెంద్రం తిరుపతిరెడ్డి,పుట్ట చంద్రశేఖర్ రెడ్డి,నేరెళ్ల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



## పేద ప్రజలకు ఏ కష్టం వచ్చినా అందుబాటులో ఉంటా

**శాసనమండలి ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనాచారి**

*రేగొండ ఆగస్టు 10 ప్రభాతవార్త :*



పేద ప్రజలకు ఏ కష్టం వచ్చినా, ఏ ఆపద వచ్చినా వారికి అండగా ఉంటానని, అందుబాటులో ఉండాలని తెలంగాణ మొట్టమొదటి స్పీకర్, ఎమ్మెల్సీ, తెలంగాణ శాసనమండలి ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనాచారి అన్నారు. ఆదివారం గోరి కొత్తపల్లి మండల కేంద్రంలో ఇటీవల అనారోగ్యంతో చెందిన పలువురు మృతుల కుటుంబ సభ్యులను సిరికొండ మధుసూదనా చారి పరామర్శించారు. గోరి కొత్తపల్లి మండల కేంద్రానికి చెందిన వీరలక్షి ్మ అనారోగ్యంతో మృతి చెందగా ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. రఘు సాల మల్లయ్య ఇటీవల రోడ్డు ప్రమాదంలో ముఖ్యంగా ఆయన కుటుంబ సభ్యులకు సిరికొండ మధుసూనా చారి ఆర్థిక సాయం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యకర్తలను కంటికి రెప్పల వ్యాపారకుండానే ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఉమ్మడి రేగొండ మండలం మాజీ ఎంపీపీ ఈర్ల సదానందం, బిఆర్ఎస్ నాయకులు మారబోయిన ధనుంజయ్, కానుగంటి శ్రీనివాస్, దండ బోయిన సంతోష్, సోమిరెడ్డి మోహన్ రావు, ఆకుల రవి, చిలుక చేరాలు, బాబురావు, మహేష్, రాజు, హరీష్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఉత్సవ కమిటీ ఎన్నిక

*భూపాలపల్లి, ఆగస్టు 10, ప్రభాతవార్త*



జిఎంఆర్ నందనం 2025 గణపతి నవరాత్రి ఉత్స వ కమిటి అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. జయశంకర్ భూపాలపల్లి మంజూర్ నగర్ జీఎంర్ నందనం అభివృద్ధి కమిటి ప్రెసిడెంట్ గీట్ల సంపత్ రెడ్డి,సెక్రటరీ రాచమడుగు లక్ష ్మణ్ రావు, మరియు అభివృద్ధి కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో 2025 సంవత్సరానికి గణపతి నవరాత్రి ఉత్స వ కమిటి అధ్యక్షునిగా బల్ల మహేందర్ న్యాయవాది, అడిషనల్ గవర్నమెంట్ ప్లీడర్ ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. కార్యదర్శిగా కుంచాల దుర్గారావు, కోశాధికారికారులుగా రమేష్, రవి, కమిటి సభ్యులు రాంచందర్, రాజయ్య, శంకరయ్య, కుమార్, శ్రీనివాస్, గురువయ్య, శ్రీనివాస్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

## ఉరి వేసుకొని వివాహిత ఆత్మహత్య

*కాటారం, ఆగష్టు 10, ప్రభాతవార్త*



ఫ్యాన్‌కు ఉరి వేసుకొని వివాహిత ఆత్మహత్య చేసుకున్నట సంఘటన కాటారం మండలంలో శనివారం రాత్రి చోటు చేసుకుంది. కాటారం ఎస్సై ఏకుల శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం..మంచిర్యాల జిల్లా చెన్నూరు మండలం అంగరాజ్‌పల్లి గ్రామానికి చెందిన దుర్గం సరళ(30) అనే వివాహిత అనుమానస్పదంగా ఫ్యాన్‌కు ఉరి వేసుకొని చనిపోయినట్లు తెలిపారు. జాడీ రాజేష్(19) అనే వ్యక్తితో గత జూన్ మాసంలో సరళను ప్రేమ వివాహం చేసుకొని కాటారంలో బ్రతకడానికి వచ్చినట్లు తెలిపారు. రాజేష్ సరళకంటే వయసులో చిన్నవాడు అవడం వల్ల అతని తల్లిదండ్రులు జాడి శంకర్-లక్ష్మి, కుటుంబ సభ్యులు జాడి తిరుపతి, జాడి గౌరులు వివాహనికి నిరాకరించారు. దీంతో రాజేష్‌ను వారు రెచ్చగొట్టి సరళను మానసికంగా, శారీరకంగా ఇబ్బంది పెడితేనే సరళ ఇవన్నీ తట్టుకోలేకనే ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకొని ఉండవచ్చనే దుర్గం లక్ష్మణ్ ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈమేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శ్రీనివాస్ తెలిపారు.

## ప్రమాదవశాత్తు ఆసుపత్రి భవనంపై నుండి పడి వ్యక్తి మృతి

మహబూబాబాద్ టౌన్,ఆగస్టు10,(ప్రభాతవార్త):



ఆసుపత్రి భవనం పై నుండి ప్రమాదవశాత్తు కిందపడి వ్యక్తి మృతిచెందిన సంఘటన ఆదివారం మహబూబాబాద్ జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో చోటుచేసుకుంది. ఎస్సై శివ తెలిపిన వివరాల ప్రకారం ఇనుగుర్తి మండలం చిన్ననాగారం గ్రామానికి చెందిన నాయిని చిన్న అయిలయ్య(60) ఈ నెల 7న జ్వరంతో మహబూబాబాద్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి తన బార్య యాదమ్మ, చెల్లెలు కోమలతతో కలసి వచ్చాడు. డాక్టర్లు చికిత్స అందిస్తున్న క్రమంలో అతడు గతంలోనే మందుకు బానిసై ఉండడంతో ఇంటికి ఎప్పుడు వెళ్దాలా అని చూస్తూఉండేవాడు. ఈ క్రమంలో ఆదివారం తెల్లవారుజామున మూడు గంటల సమయంలో తన బార్య పక్కన పడుకొని ఉండడంతో ఇదే అదునుగా బావించి ఇంటికి వెళ్లాలనే ఉద్దేశ్యంతో ఆసుపత్రి నుండి బయటకు వచ్చే క్రమంలో ప్రమాదవశాత్తు ఆసుపత్రిలోని ఆక్సిజన్ గది పక్కన ఉన్న తలుపులు తీసి అదే దారి అనుకొని ముందుకు రావడంతో కిందపడి మరణించాడు. మృతునికి ముగ్గురు పిల్లలు ఉన్నారు. మృతుని బార్య నాయిని యాదమ్మ ఇచ్చిన ధరఖాస్తు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై శివ తెలిపారు.

## కోరిన కోర్కెలు తీర్చే తల్లి ముత్యాలమ్మ

-ఘనంగా బోనాల పండుగ

-పెద్దఎత్తున బోనాలు చెల్లించిన మహిళలు

మహబూబాబాద్ ప్రతినిధి,(ప్రభాతవార్త):



మహబూబాబాద్ మున్సిపాలిటి పరిధిలో ప్రజలు బోనాల పండుగను ఘనంగా నిర్వహించుకున్నారు. పట్టణంలోని కోర్టు సెంటర్ వద్ద ఉన్న ముత్యాలమ్మ ఆలయం, శిఖార్ఖానగడ్డ వద్ద ఉన్న ముత్యాలమ్మ ఆలయాల్లో భక్తులు పోటెత్తారు. శ్రావణమాసంలో చివరి ఆదివారం కావడంతో ముత్యాలమ్మ ఆలయాల్లో భక్తులు పెద్దఎత్తున కిక్కిరిసారు. కోరిన కోర్కెలు తీర్చే తల్లి ముత్యాలమ్మ తల్లి అని భక్తుల ప్రగాఢ నమ్మకం. మహిళలు ఉదయాన్నే తలంటు స్నానాలు ఆచరించి మట్టికుండలో బోనం తయారుచేసి బోనం కుండను వేప ఆకులతో అలంకరించి చుట్టూ బొట్లు పెట్టి అందంగా తయారుచేశారు. బోనాలను ఎత్తుకొని డప్పుచప్పుళ్ల మద్య ఆటపాటలతో ఊరేగింపుగా సమీపంలోని ముత్యాలమ్మ ఆలయానికి చేరుకొని బోనం చెల్లించుకున్నారు. శివసత్తుల నృత్యాలు ఆకట్టుకున్నాయి. పెద్దఎత్తున భక్తులు తరలిరావడంతో ఆలయాల నిర్వాహకులు తగిన ఏర్పాట్లు చేశారు. కోళ్లను, యాటపోతులతో మొక్కులను చెల్లించుకున్నారు. చివరి ఆదివారం కావడంతో మున్సిపాలిటి కేంద్రంలో పండుగవాతావరణం సంతరించుకుంది.

## బయ్యారంలో ఘనంగా ముత్యాలమ్మ బోనాలు

బయ్యారం,ఆగస్టు10,(ప్రభాతవార్త):



బయ్యారంలో ముత్యాలమ్మతల్లి బోనాల పండుగను ఘనంగా జరుపుకున్నారు. మండలంలోని బయ్యారం, రంగాపురం, కొత్తపేట, వెంకట్రాంపురం గ్రామపంచాయతీలో ఆయా గ్రామాల ముత్యాలమ్మ ఆలయాల్లో బోనాలను చెల్లించుకున్నారు. ముందుగా కుమ్మరి, వడ్ల వారి బోనాలు చెల్లించగా తర్వాత మిగిలిన వారి బోనాలు చెల్లించుకున్నారు. తమ ఇష్టదైవమైన ముత్యాలమ్మతల్లి కోరిన కోర్కెలు తీర్చే కొంగుబంగారంగా కొలుచుకుంటారు. మహిళలు ఎద్దఎత్తున ముత్యాలమ్మ తల్లి ఆలయాలకు చరుకొని తమ వెంట తెచ్చిన పసుపు,కుంకుమ, చీర,సారేలతో తల్లికి మొక్కులు చెల్లించారు. గ్రామదేవత ఆలయాల చుట్టూ ఎడ్లబండ్లు, ట్రాక్టర్లతో ప్రదక్షిణలు జరిపారు. ఈ యేడాది ప్రజలందరు ఆయురారోగ్యాలతో చల్లగా ఉండి పాడిపంటలు సంవృద్ధిగా పండాలని తల్లిని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల ముత్యాలమ్మ గ్రామ కమిటీ నిర్వాహకులు వేడుకలను ఘనంగా నిర్వహించారు.

## ప్రకృతిని కొలిచే పండుగ తీజ్

-ఘనంగా తీజ్ వేడుకలు

-సేవాలాల్ సేన రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ వెంకన్ననాయక్

మహబూబాబాద్ అగ్రికల్చర్,(ప్రభాతవార్త):



మహబూబాబాద్ జిల్లా కురవి మండలం బాల్యతండాలో తీజ్ పండుగను ఆదివారం ఘనంగా నిర్వహించుకున్నారు. గత తొమ్మిది రోజుల క్రితం నాటిన గోదుమలు చల్లగా అవి ఏపుగా పెరుగడంతో వాటిని బుట్టలల్లో పేర్చి సమీప చెరువుల్లో నిమజ్జనం చేశారు. అనంతరం జగదాంబమాతకు యాటపోతును బలిచ్చి సేవాలాల్ మహారాజ్‌కు బోగ్‌బందారో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సేవాలాల్ సేన రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ వెంకన్న నాయక్ మాట్లాడుతూ ప్రకృతిని కొలిచే పవిత్ర పండుగ తీజ్ పండుగని అన్నారు. ఈ పండుగను జాతీయ పండుగగా గుర్తించాలని కోరారు. పెళ్లికాని యువతులు వారికి మంచి భర్త రావాలని ఈ వేడుకలను నిర్వహించుకుంటారు. పాడిపంటలు సమృద్ధిగా ఉండాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని కోరుకున్నారు. ఈ పండుగకు ప్రభుత్వం ప్రత్యేక నిధులను విడుదల చేయాలని, గిరిజనుల ఆరాధ్య దైవం అయిన తీజ్ పండుగరోజు ప్రభుత్వం సెలవుదినంగా ప్రకటించాలని కోరారు. డోర్నకల్ నియోజకవర్గ ఇంచార్జ్ భూక్య నరేష్‌నాయక్, రాందాస్‌నాయక్, ధర్మనాయక్, వెంకట్‌నాయక్, యువతులు, తండావాసులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రి సమస్యలపై ఎమ్మెల్యేకు వినతి

గార్ల,ఆగస్టు10,(ప్రభాతవార్త):



ప్రభుత్వ వైద్యశాలలో అదనపు వైద్యులు, సిబ్బందిని నియమించాలని సిపిఎం ఆధ్వర్యంలో ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్యకు ఆదివారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కందునూరి శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో పూర్తిస్థాయిలో వైద్యులు, సిబ్బంది లేక ప్రజలు ప్రైవేట్ ఆసుపత్రులను ఆశ్రయించి ఆర్థికంగా నష్టపోతున్నారన్నారు. మహిళా వైద్యురాలిని నియమించాలని, పోస్టుమార్టం గదిని, ఆక్సిజన్ ప్లాంట్‌ను, జనరేటర్‌ను ఏర్పాటు చేయాలన్నారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే ఆసుపత్రి సమస్యల పరిష్కారానికై కృషిచేస్తానని హామీ ఇచ్చారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో అలువాల సత్యవతి, మల్లెల నాగమణి, చింత మౌనిక, ఎస్.నాగరాజు ఉన్నారు.

## బోనమెత్తిన పల్లెలు

అశ్వాపురం (ప్రభాత వార్త)

అశ్వాపురం మండలంలోని పలు గ్రామాలలో పాడిపంటలు సమృద్ధిగా పండాలని గ్రామ ప్రజలు అష్టైశ్వర్యాలు సుఖ సంతోషాలు ఆయురారోగ్యాలతో ఉండాలని , వర్షాలు సమృద్ధిగా కురవాలని కోరుకుంటూ అశ్వాపురం మండలం లోని పలు గ్రామాలలో ముత్యాలమ్మ అమ్మవారికి రంగ రంగ వైభవంగా అత్యంత ఘనంగా బోనాలు సమర్పించారు. గ్రామంలోని మహిళా భక్తులు,రైతులు,వ్యవసాయ కూలీలు మేళతాళాలతో ముత్యాలమ్మ తల్లి ఆలయం వద్దకు వెళ్లి బోనం ప్రసాదం నైవేద్యంగా పెట్టి కోళ్లు మేకలతో మొక్కులు చెల్లించుకున్నారు. ప్రతి ఏడాది గ్రామాలలో ప్రతి ఇంటికి అన్నీ కాపాడే ఇంటి దేవత ఊరి పొలిమేరలో ఉంటూ గ్రామాన్ని కాపాడే ముత్యాలమ్మ అమ్మవారిని శ్రావణమాసంలో సొంత కూతురు ఇంటికి వచ్చినప్పుడు ప్రేమగా భోజనం పెట్టినట్లు అమ్మవారికి ప్రీతికరమైన బోన ఉండి ప్రసాదం తో పాటు చీరసారలు సమర్పిస్తారు ఒక కుటుంబం తమ కుమార్తె తమ ఇంటికి తిరిగి వస్తే ఎంత ప్రేమగా స్వాగతిస్తారో ఆ విధంగా ఆదేవిధంగా భక్తులు అమ్మవారికి ఆప్యాయత అనురాగాలతో సంప్రదాయ పద్ధతిలో బోనాలు సమర్పించారు. ఈ కార్యక్రమాలకు గ్రామ పెద్దలు ఆయా గ్రామాల్లో నేతృత్వం వహించారు.

మహబూబాబాద్ వార్త
మహబూబాబాద్, తొర్రూరు

## బోదకాలు వ్యాధి నివారణ ప్రభుత్వ లక్ష్యం

-ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య

గార్ల,ఆగస్టు10,(ప్రభాతవార్త):



బోదకాలు వ్యాది నిర్మూలనే ప్రభుత్వ లక్ష్యమని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. ఆదివారం మండలకేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగాణంలో బోదకాలు నివారణ కార్యక్రమాన్ని జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి రవిరాథోడ్‌తో కలసి ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఫైలేరియా(బోదకాలు)వ్యాధి నిర్మూలన కోసం రెండు సంవత్సరాలు పైబడిన ప్రతి ఒక్కరికి మాత్రలు పంపిణీ చేస్తున్నామన్నారు. ప్రతి ఒక్కరు తమ ఇంటి చుట్టూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. అంటువ్యాదులపై ప్రజలకు అవగాహన కల్పించాలని వైద్యసిబ్బందికి సూచించారు. దోమల ద్వారా సోకే వ్యాదుల నివారణకు స్వయంగా ఎమ్మెల్యే చేతుల మీదుగా మాత్రలు అందించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటి డియంహెచ్‌వో ప్రమీల, డిసిహెచ్ చింత రమేష్, డిపివో హరిప్రసాద్, ఎంపిడివో మంగమ్మ, సూపరింటెండెంట్ శ్రీధర్‌గౌడ్, వైద్యాధికారి రాజ్‌కుమార్ జాదవ్, సుధీర్‌రెడ్డి, రాంబాబు, దుర్గాప్రసాద్, రూప్సీలక్ష్మీబాయి, వెంకట్‌లాల్, ఆయా పార్టీల నాయకులు రామారావు, శ్రీనివాస్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## విశ్వ బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు గా గణేష్

గొల్లపల్లి, ప్రభాతవార్త :



గొల్లపల్లి పట్టణ విశ్వబ్రాహ్మణ గాయత్రి సంఘం అధ్యక్షుడిగా పొలకల రాజ గణేష్ ఎన్నికయ్యారు. హోరాహోరీగా సాగిన ఎన్నికల్లో విజేతగా పోలుకల రాజ గణేష్ విజయం సాధించారు. ప్రధాన కార్యదర్శి గా దేవరకొండ కరుణాకర్,సహాయ కార్యదర్శి తుమ్మనపెల్లి భూమేష్, ఉపాధ్యక్షులుగా ఎదులాపురం లక్ష్మణ చారి, సజ్జనపు అశోక్, మునిగంటి ఉమాశంకర్, కోశాధికారిగా ఎదులాపురం భాస్కర చారి, గౌరవ అధ్యక్షులు తాడూరి సత్యనారాయణ,శ్రీ కోటి భూమయ్య,కార్యవర్గ సభ్యులుగా మారుపాక రాజన్న ,గోపి, రాజేందర్ మల్లేశం ,నిరంజనా చారి ,సలహాదారులుగా తుమ్మనపెల్లి భూమయ్య, కట్ట సత్యనారాయణ లు నియామకయ్యారు. అధ్యక్షులు గా ఎన్నికైన పోలుకల రాజ గణేష్ తోపాటు నూతన కార్యవర్గాన్ని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ అభినందించారు. వెంట విశ్వబ్రాహ్మణ సంఘం మండల అధ్యక్షుడు బలభక్తుల కిషన్ ఉన్నారు.

## స్వర్ణకార సంఘం అధ్యక్షుడిగా సింగరాజు ప్రసాద్

ధర్మపురి,(ప్రభాతవార్త.



ధర్మపురి పట్టణ స్వర్ణకార సంఘం అధ్యక్షుడిగా సింహారాజు ప్రసాద్ గెలుపొందాడు.ధర్మపురి పట్టణ స్వర్ణకార సంఘం అధ్యక్షుడి నియామకం కోసం ఆదివారం ఎన్నికలు నిర్వహించారు.ఇట్టి ఎన్నికల్లో ప్రసాద్ తో పాటు చిన్నోజి ప్రభాకర్ పోటీల్లో పాల్గొనగా 26 ఓట్ల మెజార్టీతో ప్రసాద్ విజయం సాధించాడు. ఈ సందర్భంగా అతన్ని స్వర్ణకార సంఘం సభ్యులు అభినందిస్తూ సన్మానించారు.

## యాదగిరిగుట్టలో ట్రాఫిక్ పోలీసులు స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్... మద్యం తాగి వాహనాలు నడిపితే ఇక జైలుకే



*యాదగిరిగుట్ట, ఆగష్టు 10 ప్రభాతవార్త*

యాదగిరిగుట్ట పట్టణంలో యత్రికులు ఉంటారని మద్యం త్రాగి డ్రైవింగ్ చేసి ప్రాణాలతో చెలగాటలాడొద్దని యాదగిరిగుట్ట ట్రాఫిక్ సీఐ కృష్ణ తెలిపారు. యాదగిరిగుట్ట శివారులో డ్రంకన్ డ్రైవ్ స్పెషల్ డ్రైవ్ నిర్వహించిన సందర్భంగా మాట్లాడారు.మద్యం మత్తులో డ్రైవింగ్ చేయడం తీవ్రమైన నేరమని, డ్రైవర్ ప్రాణాలను మాత్రమే కాకుండా రహదారిపై ఇతరులకు కూడా ముప్పును కలిగిస్తుందన్నారు.రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణం మద్యం తాగి వాహనాలు నడపడమే నని, మద్యం సేవించి రోడ్డుపై వాహనం నడుపుతున్న వ్యక్తిని ఖిడ్రంక్ అండ్ డ్రైవ్ఖి కేసుగా వర్గీకరిస్తారని చెప్పారు. వ్యక్తి వాహనంపై పూర్తి నియంత్రణను కలిగి లేనందున మద్యం సేవించి డ్రైవ్ చేయడం ట్రాఫిక్ ఉల్లంఘనగా పరిగణిస్తామన్నారు . రక్తంలో ఆల్కహాల్ ఉందో లేదో నిర్ధారించడానికి బ్రీత్ అనలైజర్ చేస్తామని, మద్యం అనుమతించదగిన పరిమితిని మించి ఉంటే ఖిడ్రంక్ అండ్ డ్రైవ్ఖి కేసు నమోదు చేస్తున్నట్లు, ఈ ప్రమాదాన్ని అరికట్టడానికి ప్రభుత్వం కఠినమైన ట్రాఫిక్ నియమాలు, నిబంధనలు అమలు చేసారని తెలిపారు. డ్రంక్ ఎందుకు డ్రైవ్ లో 11 ద్విచక్ర వాహనాల దారులు డ్రంకన్ డ్రైవ్ లో ఎస్ నమోదు అయినట్లు చెప్పారు. ఈ స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్ లో సీఐ యేలాగొండ కృష్ణ, ఎస్ఐ టి.దేవేందర్, ఎస్ కె. సలీం, పీసీ నరేష్, శ్రీధర్,శ్రీనివాస్ రెడ్డి,కె నితిన్ లు పాల్గొన్నారు.

## వైభవంగా పోచమ్మ తల్లి బోనాల పండుగ



*తుర్కపల్లి, ఆగష్టు 10 ప్రభాత వార్త*

త్తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామంలో ఆదివారం పోచమ్మ తల్లి బోనాల పండుగను వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని మహిళలందరూ డప్పు చప్పులతో అంగరంగ వైభవంగా బోనాలను పోచమ్మ తల్లికి సమర్పించి మొక్కులను తీర్చుకున్నారు.



ఉదయం బొడ్రాయికి ప్రత్యేక పూజలు నిర్వహించి సాయంత్రం బోనాల పండుగను వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ పలుగుల నవీన్ కుమార్ ,పలుగుల అమరేందర్, శ్రీనివాస్, పలుగుల వెంకటేశ్వర్లు, పలుగుల పవన్, పలుగుల సత్యం, పలుగుల మల్లేశం, పలుగుల రజిని కుమార్, బిక్షపతి, పలుగుల మధు, గోనె రవి, శ్రీనివాస్, పలుగుల ప్రతాప్, పలుగుల భూపాల్, పలుగుల ప్రకాష్, పలుగుల వంశస్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## మహిళలను కోటీశ్వరులు చేసే కార్యక్రమానికి శ్రీకారం

*రాజాపేట, ఆగష్టు 10 ప్రభాతవార్త*

ప్రభుత్వం సెర్ప్ ద్వారా మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే ఉద్దేశం తో కార్యక్రమాలకు శ్రీకారం చుట్టింది.సంఘాలలో లేని మహిళలను కొత్త సంఘాల్లో చేర్చడం,ఒకవేళ తక్కువ సభ్యులు ఉన్నట్లయితే వేరే సంఘాలలో వారిని చేర్పించడం నిర్వహించారు. వృద్ధాప్య సంఘాలను (60 సంవత్సరాల పై బడిన వారిని )ఏర్పాటు చేయడం,వికలాంగుల సంఘాలను (260 సంవత్సరాల వారిని ) ఏర్పాటు చేయడం, కిశోర బాలికల సంఘాలను (1518సంవత్సరాలు )వీటికి సంబంధించిన వివరములు ఈ రోజు నుండి 11వ తేదీ సోమవారం రోజున జిల్లాస్థాయిలో ఏపి యం లకు, సీసీలకు, మండల సమాఖ్య ఓబీలకు వీటి మీద శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తారు.12వ, తేదీ రోజున మండల సమాఖ్యలో వివోఏలకు, వివో ఓబి లకు శిక్షణ కార్యక్రమం ఉంటుందని రాజపేట ఏపిఎం మురారి తెలిపారు.అలాగే 13, 14వ తేదీలలో గ్రామాలలో అన్ని వివోలలో ఎస్ఐజి లీడర్లకు, విలేజ్ లెవల్ లో ఉన్న బుక్ కీపర్లకు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేసుకోవాలని, 15వ, తేదీ నుండి 21వ తేదీ వరకు సంఘాలలో లేని వారిని సంఘాలు ఏర్పాటు చేయాలని, అందులో మహిళా సంఘాలు వృద్ధాప్య సంఘాలు వికలాంగుల సంఘాలు కిశోర బాలికల సంఘాలు అన్నింటిని కొత్తగా బ్యాంకు నందు ఏర్పాటు చేయాలని చెప్పారు.వీటన్నింటిని ఆగస్ట్ 30వ, తేదీ లోపల అన్నింటిని కూడా సెర్ప్ లో లాగిన్ లో ప్రొఫైల్ ఎంట్రీ ఆన్లైన్ అయ్యే విధంగా చూడాలన్నారు.సిద్ధం చేసిన అన్ని సంఘాలకు బ్యాంకు లింకేజు రివాల్వింగ్ ఫండ్ సిఐఎఫ్ మొదలైనవి ఎలిజిబులిటీ ఉన్నవారిగా ప్రతి ఒక్కరికి ఇప్పించే విధంగా ఇస్తామని ఏపీఎం మురారి తెలిపారు.

## రైతు బీమా పథకానికి దరఖాస్తుల స్వీకరణ

*రాజాపేట, ఆగష్టు10 ప్రభాతవార్త*

రైతు బీమా పథకానికి దరఖాస్తులను స్వీకరించనున్నట్లు యాదగిరిగుట్ట డివిజన్ ఏడిఏ శాంతినిర్మాల తెలిపారు. ఆదివారం ఆమె రాజపేట మండల వ్యవసాయ అధికారిని పద్మజ ఏఈఓ లతో కలిసి విలేకరులకు వివరాలు తెలిపారు. 5 జూన్ 2025 నాటికి పట్టా పాసుపుస్తకాలు పొందిన రైతులు రైతు బీమా పథకానికి అర్హులని దరఖాస్తు చేసుకోవాలని కోరారు. రైతులు దరఖాస్తు పట్టాదారు పాసుపుస్తకం జిరాక్స్, ఆధార్ కార్డు జిరాక్స్, నామిని ఆధార్ కార్డు జిరాక్స్ లను జతచేసి వ్యవసాయ శాఖ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని కోరారు. 18 సంవత్సరాల నుండి 59 సంవత్సరాల వయసులోపు రైతులు అర్హులని, 14 ఆగస్టు 1966 నుండి 14 ఆగస్టు 2007 లోపు పుట్టిన రైతులై ఉండాలని తెలిపారు. అర్హులైన రైతులు ఈ నెల 13వ, తేదీలోగా స్వయంగా వ్యవసాయ శాఖ కార్యాలయంలో దరఖాస్తు ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజపేట మండల వ్యవసాయాధికారిని పద్మజ ఏఈఓ లు పాల్గొన్నారు.

## పల్లె సంతోష్ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న గొంగిడి

*రాజపేట, ఆగష్టు 10 ప్రభాతవార్త*



రాజపేట మండల టిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షులు పల్లె సంతోష్ గౌడ్ జన్మదిన వేడుకల్లో మాజీ డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్రెడ్డి పాల్గొన్నారు. ఆదివారం జరిగిన ఈ కార్యక్రమంలో పల్లె సంతోష్ గౌడ్ కేక్ కట్ చేయగా మహేందర్ గౌడ్ శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు చెప్పారు. గౌడ్కు పలువురు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు శాలువాలతో సత్కరించారు.

## యాదగిరికొండ పైన భక్తుల రద్దీ

*యాదగిరిగుట్ట ఆగష్టు 10 ప్రభాతవార్త*



యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ ృ నరసింహ స్వామి వారి ఆలయానికి భక్తుల రద్దీ పెరిగింది. ఆదివారం సెలవు రోజు కావడంతో ఆలయ పరిసరాలన్ని భక్తులతో కిటకిటలాడుతున్నాయి. ఆలయ పరిసరాలు ఎటుచూసినా భక్తులే దర్శనమిచ్చారు. శ్రీ లక్ష్మీ ృనరసింహస్వామి వారి దర్శనానికి క్యూలైన్లో భక్తులు బారులు తీరారు. ఆలయంలో అభిషేక పూజలు, నిత్య కల్యాణాల్లో భక్తులు పాల్గొన్నారు. స్వామివారి ఉచిత దర్శనానికి 2 గంటల సమయం, ప్రత్యేక ప్రవేశ దర్శనానికి గంట

## విజయవాడ కనకదుర్గమ్మ తల్లిని దర్శించుకున్న ప్రభుత్వ విప్ బీర్ల

*యాదగిరిగుట్ట, ఆగష్టు 10 ప్రభాతవార్త*



ఆంధ్రప్రదేశ్ లోని విజయవాడ కనకదుర్గమ్మ తల్లిని ..తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ఆదివారం దర్శించుకున్నారు.ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు.. ఆలయ అర్చకులు బీర్ల అయిలయ్య కి ప్రత్యేక స్వాగతం పలికి, దర్శనం అనంతరం ప్రత్యేక ఆశీర్వచనం చేశారు.ఆలయ అధికారులు అమ్మవారి ప్రసాదాన్ని బీర్ల అయిలయ్య కి అందజేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మవారిని కోరుకున్నట్లు బీర్ల అయిలయ్య తెలిపారు.

## రాజపేటలో బోనమెత్తిన పద్మశాలి కులస్తులు..

*. రాజపేట, ఆగష్టు 10 ప్రభాతవార్త*



మండల కేంద్రమైన రాజాపేట లోని పద్మశాలి కులస్తులు ఆదివారం బోనాల పండుగ ఉత్సవాన్ని జరుపుకున్నారు. గ్రామంలోని మూడు వాడలలో ఉన్న పద్మశాలి కులస్తులు ఒకేసారి బోనాలు పండుగ చేసుకోవడం కన్నుల పండుగతో పాటు చూడముచ్చటగా కనిపించింది. డప్పు చప్పులతో ఊరేగింపుగా మహిళలు నెత్తిన బోనం పెట్టుకొని గడికోటలోని పోచమ్మ అమ్మవారికి బోనం నైవేద్యం సమర్పించారు. గ్రామంలోని పలు గ్రామదేవతలకు ప్రత్యేక పూజలు చేశారు. బోనాల పండుగ సందర్భంగా వివిధ ప్రాంతాలలో పట్టణాల్లో నివసిస్తున్న రాజపేట పద్మశాలి కులస్తులు, కుటుంబ సభ్యులు బంధువులు వచ్చి ఈ పండుగలో పాల్గొన్నారు. మడితో వండిన నైవేద్యాన్ని బోనములో ఏర్పాటు చేసి అమ్మవారికి సమర్పించారు. కోరిన కోరికలు తీరిన పలువురు మొక్కలు చెల్లించుకున్నారు.

## మృతురాలి కుటుంబానికి భాస్కర్ సాయం

*రాజపేట, ఆగష్టు 10 ప్రభాతవార్త*

ర్తాజపేట మండలం కుర్రారం గ్రామంలో ఇటీవల తడక సులోచన అనారోగ్యంతో మృతి చెందగా ఆదివారం కుటుంబానికి బీఆర్ఎస్ నాయకులు బొడ్డు భాస్కర్ 5000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు, ఈ కార్యక్రమంలో రేకులపల్లి మల్లారెడ్డి , జూకంటి యాదయ్య , ఎడ్ల ఉపేందర్ రెడ్డి , రాపోలు మల్లారెడ్డి , ఉట్కూరి సోములు , మేడి యాదయ్య , నంద మల్లేశం , ఎర్రగుంట యాదయ్య , గడ్డం దయాకర్ , వల్లూరి మహేందర్ , వడ్లూరి నొం చారి , మేడి తరుణ్ తదితరులు పాల్గొన్నారు.



## భోధ వ్యాధి నిర్మూలనా మన అందరి భాధ్యత

*గంగారం ఆగస్ట్ 10 (ప్రభాత వార్త )*

ప్రజారోగ్య శాఖ ఆధ్వర్యంలో ఫిలేరియా నిర్మూలన కోసం మాస్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ కార్యక్రమంను గంగారం సబ్ సెంటర్ నందు ఆదివారం జిల్లా రోగనిరోధకత మరియు శిశు ఆరోగ్య కార్యక్రమాల అధికారి డాక్టర్ లక్ష్మీ నారాయణ ప్రారంభించారు. ఈ సందర్భంగా, లక్ష్మీ నారాయణ మాట్లాడుతూ, ఫిలేరియా వంటి దోమల ద్వారా వ్యాపించే వ్యాధులను నిర్మూలించేందుకు ఆరువులైన ప్రతి ఇక్కరు తప్పక మందులు తీసుకోవాలని ప్రజలకు సూచించారు. రెండు సంవత్సరాల లోపు పిల్లలు, గర్భిణీ స్త్రీలు, తీవ్రమైన అనారోగ్యంతో ఉన్నవారు మినహా, మిగిలిన వారందరూ ఈ మందులు తప్పక తీసుకోవాలని ఈ మందులు ఉచితంగా గ్రామ, వార్డు స్థాయిలో వైద్య సిబ్బంది ద్వారా పంపిణీ చేయబడతాయని, ప్రజలందరూ మాస్ డ్రాగ్ అడ్మినిస్ట్రేషన్ కార్యక్రమంలో



పాల్గొని, ఫిలేరియా నిర్మూలనలో భాగస్వాములు కావాలని ఆయన విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో గంగారం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ప్రత్యూష వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు




## భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి జన్మదిన వేడుకలు



*వలిగొండఆగస్టు 10 ప్రభాతవార్త:*

భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి జన్మదిన వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో బీఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో స్థానిక ప్రధాన కూడలి లో పైళ్ల శేఖర్ రెడ్డి జన్మదిన వేడుకలను నిర్వహించారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తుమ్మల వెంకటరెడ్డి, పల్సం రాజు, పబ్బు వెంకటరమణ, పబ్బు స్వామి, కళ్లెం మారయ్య, పోలేపాక సత్యనారాయణ, ఐటి పాముల సత్యనారాయణ, కొండూరు వెంకటేశం, కాసుల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మూసి వాగును పరిశీలించిన ఆర్డిఓ కృష్ణారెడ్డి

*బీబీనగర్, ఆగస్టు 10 ప్రభాతవార్త:*

వరుసగా కురుస్తున్న భారీ వర్షాలకు వరదల కారణంగా భువనగిరి డివిజన్ పరిధిలో అధికారులు అందుబాటులో ఉండాలని భువనగిరి రెవెన్యూ డివిజనల్ అధికారి కృష్ణారెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలోని బీబీనగర్ పోచంపల్లి వెళ్లే దారిలో రుద్రవెల్లి గ్రామ పరిధిలోగల మూసి వాగు వంతెన పై నుండి ఉదృతంగా ప్రవహించింది. ఆదివారం ఆర్డిఓ కృష్ణారెడ్డి ఉదృతంగా ప్రవహిస్తున్న వాగును పరిశీలించారు. వాగు పైపుల్లో ఇరుక్కున్న గుర్రపు డెక్క, చెత్త చెదారంను సిబ్బందితో తొలగించారు. ఈ సందర్భంగా కృష్ణారెడ్డి మాట్లాడుతూ రెండు మూడు రోజుల నుండి కురుస్తున్న భారీ వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. భారీ వర్షాలకు మట్టి గోడలతో ఉన్న ఇల్లు కూలే పరిస్థితి ఉంటుంది కాబట్టి ప్రజల అప్రమత్తంగా



ఉండాలని అన్నారు. భువనగిరి రెవెన్యూ డివిజన్ పరిధిలోని 12 తహసిల్దార్లు తమ సిబ్బందితో అందుబాటులో ఉండాలని అన్నారు. మండలాల పరిధిలో ఉన్న వాగులు, బ్రిడ్జిలపై ప్రమాద హెచ్చరిక బోర్డులు, బారికేడ్లు, సిబ్బందిని ఏర్పాటు చేయాలన్నారు.

## బోనమెత్తిన పల్లెలు

*బీబీనగర్, ఆగస్టు10 ప్రభాతవార్త:*



డప్పు చప్పుళ్ళ మోతలు.. పోతరాజుల విన్యాసాలు.. శివశక్తుల పూనకాలు.. చిన్నారు కేరింతల మధ్య.. మట్టి కుండల్లో నైవేద్యాలు నెత్తిన పెట్టుకొని ఊరేగింపుగా అమ్మవారి ఆలయాలకు తరలివచ్చిన మహిళలతో బీబీనగర్ పరవశించింది. మండల కేంద్రంతో పాటు వెంకిర్యాల, భట్టు గూడెం, పాల్వాయిగూడెం, జంపల్లి, గుర్రాల దండి, గూడూరు, రహీమ్ ఖాన్ గూడా గ్రామ గ్రామాన బోనాల పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. అమ్మవార్లకు కోళ్లు, పొట్టేళ్లు బలిఇచ్చి నైవేద్యాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. వర్షాలు సమృద్ధిగా కురవాలని, పాడిపంటలు బాగా పండాలని, పిల్లా పాపలు సుఖసంతోషాలతో ఉండాలని మొక్కుకున్నారు. ఈ క్రమంలోనే పలు ప్రధాన ఆలయాలకు నాయకులు చేరుకుని ప్రజలతో కలిసి వేడుకలు జరుపుకున్నారు. సాయంత్రం వివిధ సంఘాల ఆధ్వర్యంలో తొట్టెల ఊరేగింపు కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు

## ముత్యాలమ్మకు బోనాలు

*మిర్యాలగూడ. ఆగస్టు 10 ప్రభాతవార్త*

మిర్యాలగూడ మండలం పరిధిలోని అవంతిపురం గ్రామం లో ఆదివారం గ్రామ దేవత ముత్యాలమ్మకు గ్రామస్తులు బోనాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. గ్రామంలోని ఆడపడుచులంతా నెత్తి పై బోనమెత్తగా సామూహిక వన భోజనాలు చేశారు. పవిత్ర శ్రావణ ఆదివారం పురస్కరించుకొని అమ్మవారికి చీరలు గాజులు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు మహిళలు పాల్గొన్నారు



## ఘనంగా పోచమ్మ తల్లి బోనాలు

*బొమ్మలరామారం ఆగస్టు 10 ప్రభాతవార్త :*



యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం మండల కేంద్రంలో ఘనంగా పోచమ్మ తల్లి గ్రామదేవతల బోనాల పండుగను చైర్మన్ పండుగ రాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ప్రతి ఇంటి నుండి గ్రామ దేవతలకు బోనం సమర్పించారు గ్రామంలోని యువకులు అమ్మవార్లకు తొట్టెలను ఊరేగింపుగా తీసుకెళ్లి అమ్మవారికి కట్టి మొక్కులు తీర్చుకున్నారు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా స్థానిక ఎస్సై బుగ్గ శ్రీశైలం ఆధ్వర్యంలో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు......

## ఘనంగా మాజీ ఎమ్మెల్యే పైళ్ళ జన్మదిన వేడుకలు

*భువనగిరి రూరల్ ఆగస్టు 10 ప్రభాతవార్త*

:ప్రజా సేవకుడు, నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా ఆదివారం పట్టణం లోని స్వయంభు గణపతి దేవాలయంలో పూజా కార్యక్రమాలు నిర్వహించి, జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో బ్రేడ్, పండ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం బాబు జగ్జీవన్ రావు చౌరస్తాలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేసి రక్తదానం చేశారు. అనంతరం కేక్ కట్ చేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ రాష్ట్ర కార్పోరేషన్ చైర్మన్ దూదిమెట్ల బాలరాజు ,మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జడల అమరేందర్ గౌడ్, మాజీ జిల్లా రైతు సమన్వయ సమితి కన్వీనర్ కొలుపుల అమరేందర్, మున్సిపల్ మాజీ చైర్మన్ ఎన్నబోయిన ఆంజనేయులు, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు ఏవి కిరణ్ కుమార్, మండల పార్టీ అధ్యక్షులు జనగాం పాండు, పట్టణ ప్రధాన కార్యదర్శి రచ్చ శ్రీనివాస్ రెడ్డి,మజీ జడ్పిటిసి బీరు మల్లయ్య, మున్సిపల్ కౌన్సిలర్లు ఖాజా అజీముద్దీన్, నాయకులు ఇట్టబోయిన గోపాల్,ఎడ్ల సత్తి రెడ్డి, సురపల్లి రమేష్ , కంచి మల్లయ్య , కుశంగల రాజు, కడారి వినోద్, బల్గురి మధుసూదన్ రెడ్డి, రాఘవేందర్ రెడ్డి, తుమ్మల పాండు , ఏక్బాల్ చౌదరి, తాడూరు బిక్షపతి, పుట్ట వీరేష్, డా "ర్యాకల శ్రీనివాస్, కాలేరు లక్ష్మణ్, ఖాజం, నర్సింగరావు, ఇస్మాయిల్, ముజీబ్, సుభాష్, శివ,నాగు, సూరజ్ తదితరులు పాల్గొన్నారు.




## రాఖి తిరుగు ప్రయాణికులకు ఆర్టీసీ భారీ ఏర్పాట్లు

### ఆర్టీసీ వరంగల్ రీజినల్ మేనేజర్ డి విజయభాను

*ఆగస్టు 10, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్*

:ఆదివారం రాఖీ పండుగ తర్వాత అన్ని రూట్ లలో తిరుగు ప్రయాణం కోసం ప్రయాణికుల సౌకర్యార్థం వరంగల్ రీజియన్ లోని 9 డిపోల పరిధిలో అన్ని ఏర్పాట్లు చేయడం జరిగింది అని ఆర్టిసి వరంగల్ రీజినల్ మేనేజర్ డి. విజయభాను తెలియజేశారు. ఈ ఏర్పాట్లలో భాగంగా అన్ని డిపోల బస్ స్టేషన్ల వద్ద మరియు ముఖ్యమైన ట్రాఫిక్ జనరేటింగ్



పాయింట్ల వద్ద అదనపు సిబ్బందిని 24 గంటలు అందుబాటులో ఉండే విధంగా విధులు కేటాయించడం జరిగింది. మరియు అన్ని డిపోల డిపో మేనేజర్లు, సూపర్వైజర్లు ప్రత్యక్షంగా ఈ రాఖీ ఆపరేషన్స్ పర్యవేక్షించడం జరిగింది. ముఖ్యంగా హైదరాబాద్ నుంచి వరంగల్ ఉమ్మడి జిల్లాలోని వివిధ ప్రాంతాలకి తరలివచ్చిన ప్రయాణికులను తరలించడానికి మొత్తం 140 అదనపు బస్సులు ఈ రూట్లో నడపడం జరిగింది అని అన్నారు. అంతేకాకుండా భూపాలపల్లి, కాలేశ్వరం, నర్సంపేట, తొర్రూరు, ఖమ్మం, సూర్యాపేట, సిద్దిపేట వంటి రద్దీ రూట్లలో కూడా అదనపు బస్సులను నడిపి ప్రయాణికులను తరలించడం జరిగింది. డిపోలో వారీగా నడిపిన అదనపు బస్సుల వివరాలు హనుమకొండ 40 వరంగల్ 1 30 వరంగల్ 23జనగామ28పరకాల 10నర్సంపేట8తొర్రూరు17మహబూబాద్5మొత్తం 140. ఈ సందర్భంగా రీజినల్ మేనేజర్ గారు మాట్లాడుతూ రాఖీ పండుగ సందర్భంగా విధులు నిర్వహించి ప్రయాణికులను సురక్షితంగా వారి గమ్యస్థానాలకు చేరవేయడంలో ప్రముఖ పాత్ర పోషించిన కండక్టర్, డ్రైవర్లను కొనియాడడం జరిగింది. ఇదే స్ఫూర్తితో ముందు ముందు జరిగే అన్ని ముఖ్య పండగలకు కూడా ప్రయాణికులను జాగ్రత్తగా గమ్యస్థానాలకి చేర్చి ఆర్టీసీకి మంచి పేరు తీసుకురావాలని కోరారు.

## ఘనంగా మార్కెట్ కమిటి చైర్మన్ పుట్టినరోజు వేడుకలు

నెక్కొండ, ఆగష్టు 10, (ప్రభాతవార్త)

మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్‌రెడ్డి జన్మదిన వేడుకల సందర్భంగా నర్సంపేట పిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్ డిసిసి ప్రధాన కార్యదర్శి పెండ్యాల హరిప్రసాద్ నెక్కొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇదునూరి సాయికృష్ణ నర్సంపేట కోర్టు ఏ జి పి అడ్వకేట్ బండి శివకుమార్ రామలయ కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి మండల ఉపాధ్యక్షులు గరికపాటి హన్మంత్ రావు పోలిశెట్టి బాను మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంటు ఆవుల శ్రీనివాస్ లావుడ్యా తిరుమల్ మాదటి శ్రీనివాస్ కోశాధికారి కొల్లి సుబ్బారెడ్డి మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు తాటిపత్రి నాగేంద్రమ్మ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సింగం ప్రశాంత్ మార్కెట్ డైరెక్టర్ లు రావుల మహిపాల్ రెడ్డి పాల్గొన్నారు



# నేడు మంత్రి శ్రీధర్‌బాబు పర్యటన

-పలు అభివృద్ధి పనులు ప్రారంభం, శంకుస్థాపనలు

-కాటారంలో నూతన రేషన్ కార్డుల పంపిణీ

-కాటారంలో చిల్డ్రన్ పార్క్ ప్రారంభం

-అయ్యప్ప ఫంక్షన్ హాల్‌లో మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకారం

కాటారం, ఆగష్టు 10, (ప్రభాతవార్త)

కాటారం సబ్ డివిజన్ పరిధిలోని మహాముత్తారం, కాటారం మండలాల్లో రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు నేడు పర్యటించనున్నట్లు కాంగ్రెస్ పార్టీ కాటారం మండల అధ్యక్షులు వేమునూరి ప్రభాకర్ రెడ్డి ఆదివారం ప్రకటనలో పేర్కొన్నారు. మహాముత్తారం మండలంలో 2కోట్ల30లక్షలతో నిర్మించిన కేజీబీవి జూనియర్ కళాశాల భవనం ప్రారంభం, పోలారం, కొర్లకుంట, మహబూబ్‌పల్లి, మాదారం, బోర్లగూడెం నూతన గ్రామ పంచాయతీ భవనాలకు, 6అంగన్‌వాడీ నూతన భవనాలకు, 70లక్షల సిఆర్ఆర్ రోడ్డుకు శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. మధ్యాహ్నం 3:30నిమిషాలకు కాటారం మండలకేంద్రంలోని బిఎల్ఎం గార్డెన్‌లో కాటారం సబ్ డివిజన్ పరిధిలోని కాటారం, మహాముత్తారం, పలిమెల, మల్హర్‌రావు, మహదేవపూర్ మండలాలకు చెందిన రేషన్‌కార్డు లబ్ధిదారులకు రేషన్‌కార్డుల పంపిణీ, సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ, మహాముత్తారం మండలంకు సంబంధించిన కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ, మేడిగడ్డలో



ప్రమాదవశాత్తు మరణించిన ఆరుగురికి లక్ష రూపాయలు, కుటుంబ సభ్యులకు నష్టపరిహారం పంపిణీ మంత్రి శ్రీధర్‌బాబు చేతుల మీదుగా చేయనున్నారు. అదేవిధంగా సాయంత్రం 4:30నిమిషాలకు కాటారం గ్రామ పంచాయతీ పక్కన సిఎస్ఆర్ 36లక్షలతో శ్రీపాద చిల్డ్రన్ పార్క్, ఓపెన్ జిమ్ ప్రారంభోత్సవంతో పాటు మద్దులపల్లి, ధర్మసాగర్, అంకుషాపూర్, రేగులగూడెం, కాటారంలో నూతన గ్రామ పంచాయతీ భవనాలకు, 7అంగన్‌వాడీ నూతన భవనాలకు శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. సాయంత్రం 5గంటలకు కాటారం వ్యవసాయ మార్కెట్ నూన చైర్‌పర్సన్, పాలకవర్గ ప్రమాణ స్వీకారం, సన్మానం(అయ్యప్ప టెంపుల్ కమ్యూనిటీ హాల్‌లో) కార్యక్రమంలో పాల్గొననున్నట్లు తెలిపారు.

# అనంతాద్రి రోడ్డులో అంగడి

-అంగడితో ఇబ్బందులు ఎదుర్కొంటున్న భక్తులు

మహబూబాబాద్ ప్రతినిధి,(ప్రభాతవార్త):

మహబూబాబాద్ మున్సిపాలిటీలో అనంతాద్రికి వెళ్లే రోడ్డు కురవి గేట్ సమీపంలో అంగడితో ప్రయాణికులు, భక్తులు, హైమాగార్డెన్ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వివరాల్లోకి వెళితే ప్రతి ఆదివారం జరిగే సంత వలన ఎవరికి ఇబ్బంది కలుగొద్దనే ఉద్దేశ్యంతో పక్కనే ఉన్న ఎక్సైజ్ కార్యాలయం సమీపంలో ఏర్పాటు చేశారు. కొన్ని సంవత్సరాల నుండి అక్కడే సంత జరుగడంతో ఎవరికి ఎటువంటి ఇబ్బందులు కలుగలేదు. ఇటీవల మళ్లీ అంగడిని కురవి గేట్ సమీపంలోని ఫ్లైఓవర్ బ్రిడ్జి కింద రోడ్డుపై ఏర్పాటు చేయడంతో





అనంతాద్రి ఆలయానికి వెళ్లే భక్తులకు, హైమాగార్డెన్‌కు వెళ్లే ప్రజలకు, రైల్వేట్రాక్ నుండి ట్రాక్ అవతల వైపుకు వెళ్లే వారికి, ఇటు జిల్లాకేంద్రానికి వచ్చే వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారు. గతంలో ఎలా జరిగిందో ఇప్పుడు కూడా అదేవిధంగా అంగడిని అక్కడకు మార్చి ఎవరికి ఇబ్బందులు కలుగకుండా చూడాలని పలువురు కోరుతున్నారు.

-నవయుగ యూత్ అధ్యక్షులు వంకాయలపాటి లెనిన్

ఫ్లైఓవర్ కింద ఏర్పాటు చేసిన అంగడితో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నామని లెనిన్ ఆరోపించారు. గతంలో ఉన్న పాత స్థలంలోకి అంగడిని మార్చాలని కోరారు. మేము నివాసం ఉంటున్న హైమాగార్డెన్‌కు వెళ్లాలంటే అంగడిని దాటుకొని వెళ్లాలని దీంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కో వల్సి వస్తుందన్నారు. చిన్నపిల్లలు, మహిళలు అంగడిని దాటుకొని రావాలంటే నరకయా తన అనుభవిస్తున్నారన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి అంగడిని మార్చేవిధంగా చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

## బంజారాల సంస్కృతికి ప్రతీక తీజ్

-మాజీ ఎంపీ సీతారాం నాయక్

నర్సంపేట, ఆగష్టు 10, (ప్రభాతవార్త)



బంజారాల సంస్కృతికి ప్రతీకగా తీజ్ పండుగ నిలుస్తుందని మాజీ ఎంపీ సీతారాం నాయక్ అన్నారు. ఆదివారం నర్సంపేటలో తీజ్ ఉత్సాహాల్లో పాల్గొని మాట్లాడుతూ తీజ్ పండుగ – విశిష్ట తతీజ్ అంటే హరియాలి, పచ్చదనం, నిండుదనం, అష్టైశ్వర్యాలకు మూలం, శుభాలకు శుభసూచకం అని అర్థం. శివపార్వతుల పౌరాణిక గాథతో ఈ పండుగకు నాంది. నేపాల్ తో పాటు ఉత్తరభారతదేశంలో కొన్ని ప్రాంతాలలో నిర్వహించ బడుతున్న ఈ తీజ్ పండుగను దక్షిణ భారతదేశంలో కేవలం ఒక ప్రత్యేక గిరిజన తెగకు చెందిన లంబాడీలుగా పిలువబడుతున్న బంజారా లు ముఖ్యంగా శ్రావణ మాసంలో భక్తిశ్రద్ధలతో తొమ్మిది రోజులు బుట్టలల్లో గోధుమను పెంచి నిమజ్జనం చేస్తారు. సాంస్కృతిక ప్రాధాన్యం తీజ్ పండుగ బంజారాల ప్రకృతి పూజా భావనకు, సాంస్కృతిక ఐక్యతకు ప్రతీక. గోధుమలు ఎంత పచ్చగా పెరిగితే, సమాజం అంత సుభిక్షం ఉంటుందని విశ్వాసం. ఈ వ్రతం చేసిన యువతులు, వ్రత ప్రభావంతో పార్వతీ దేవి శివుని భర్తగా పొందినట్టు భవిష్యత్తులో సద్గుణసంపన్నుడైన భర్త లభించాలని కోరుకుంటారు. యాంత్రిక యుగంలో తాండాలు విడిచి పట్టణాల్లో స్థిరపడుతున్నా, తీజ్ పండుగను ఎక్కడున్నా జరుపుకోవడం బంజారా జాతి గర్వకారణం. పూర్వీకులను , తమకుల దైవాలను స్మరించుకోవడం, భాషసంస్కృతిని కాపాడుకోవడం మనందరి బాధ్యత. భాష, సంస్కృతి, సంప్రదాయం నశిస్తే జాతి నశించినట్టే. తెలంగాణలోని బలమైనటువంటి లంబాడి సామాజిక వర్గం, ఈ రాష్ట్ర జనాభాలో ఏడు శాతంగా ఉన్నారు, కానీ వారి ఆధ్యాత్మిక గురువును , మీరు యోధులను, వారి ఏకైక ప్రకృతి పరమైన తీజ్ పండుగను అధికా రికంగా గుర్తించాలని అనేక సంవత్సరాలుగా లంబాడి సమాజం ప్రభుత్వా లను కోరుతున్న పట్టించుకోవడం లేదు. లంబాడీల ఓట్లతో ప్రభుత్వంలోనికి వచ్చామని ప్రకటించిన రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారు బంజారాల ఆధ్యాత్మిక గురువులు, వీర యోధులు, తీజ్ పండుగను అధికారికంగా గుర్తించాలని కోరుతున్నాము. ఈ సమావేశంలో డాక్టర్ ఉదయ్ సింగ్, లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తేజావత్ వాసు నాయక్, అంగోత్ భద్రయ్య నాయక్ శ్యామ్ సింగ్, అమూ నాయక్ వీరా సింగ్ నాయక్ సుభాష్ నాయక్ స్వామి నాయక్ ఫుల్ సింగ్ నాయక్ భద్రు నాయక్ రాములు నాయక్ వీరన్న నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్ బిల్లును ఆమోదించాలి

నర్సంపేట, ఆగష్టు 10, (ప్రభాతవార్త)

42 శాతం బీసీ రిజర్వేషన్ల బిల్లును కేంద్రం తక్షణమే రాజ్యాంగంలోని 9 షెడ్యూల్ లో చేర్చాలి సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు కోరబోయిన కుమారస్వామి, హన్మకొండ శ్రీధర్లు అన్నారు. ఆదివారం రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా సీపీఎం నర్సంపేట పట్టణ కమిటీ ఆధ్వర్యంలో బిసి ల పట్ల మోడీ కేంద్ర ప్రభుత్వ వైఖరి నిరసిస్తూ పట్టణంలోని అమరవీరుల స్థూపం వద్ద ఆందోళన చేసి నిరసన వ్యక్తం చేయడం జరిగింది ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కోరబోయిన కుమారస్వామి, హన్మకొండ శ్రీధర్ మాట్లాడుతూ అట్టడుగు వర్గాలైన బీసీలకు జనాభా ప్రతిపాదికన రిజర్వేషన్లు కల్పించకుండా అణచివేస్తూ దోచుకుంటున్నారని అందుకు బిజెపి పాలకులు అన్ని విధాల ప్రయత్నిస్తుందని మనువాద రాజ్యాంగాన్ని అమలు చేసేందుకు



కుట్ర చేస్తున్నదని ఈ క్రమంలో జనాభాలో 6 లేని అగ్రవర్ణాలకు 10 రిజర్వేషన్ కల్పించి 50 పైగా ఉన్న బీసీలకు కనీసం 62 శాతం రిజర్వేషన్ చట్టాన్ని తీసుకురావడానికి అనేక అడ్డంకులు కల్పిస్తూ బీసీలకు తిరని అన్యాయం చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు, జనాభా కనుగుణంగా రిజర్వేషన్లు లేకపోవడం వల్ల రాజకీయంగా ఆర్థికంగా వెనుకబడిపోతున్నారని రాజ్యాంగం కల్పించిన హక్కులను సైతం పొందలేకపోతున్నారని రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కనువిప్పు కలిగి 42 శాతం బీసీ రిజర్వేషన్లు అసెంబ్లీలో తీర్మానించినప్పటికీ కేంద్ర ప్రభుత్వం కుట్టి సాకుతో ఆమోదించకుండా రాజకీయ లబ్ది కోసం దొంగ దొంగ అన్న చందంగా కేంద్ర బిజెపి మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్నదని ఆరోపించారు, బీసీలకు అన్ని రంగాల్లో జనాభాకు అనుగుణంగా రిజర్వేషన్లు ప్రకటిస్తే అభివృద్ధికి బాటలు పడతాయని పేర్కొన్నారు ఇప్పటికైనా కేంద్రం మోడీ ప్రభుత్వం బీసీలపై వివక్షతను విడనాడి కుంటి సాకులు చెప్పకుండా తెలంగాణలో 42 శాతం బీసీ రిజర్వేషన్ల చట్టం అమలయ్యే విధంగా తక్షణమే పార్లమెంట్లో ఆమోదించాలని లేకపోతే బీసీలంతా రాజకీయంగా అతీతంగా బిజెపి మోడీ పాలనకు తగిన విధమైన గుణపాఠాన్ని చెప్పక తప్పదని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సీపీఎం పట్టణ కమిటీ సభ్యులు గడ్డమీది బాలకృష్ణ, కలకోట అనిల్, వజ్జంతి విజయ ఉదయగిరి నాగమణి , యాకలక్ష్మి ,లక్ష్మి లింగయ్య , వీరన్న, అటిపాముల వెంకన్న, రాజేశ్ తదితరులు పాల్గొన్నారు.